# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

ఆదివారము, మార్చి 24, 2002

11శా. స. VII స. వాల్యూం -- V నంబరు -- 1

శక సంవత్సరము - 1923, చైత్రం - 3

## SUNDAY, THE 24th MARCH , 2002

**11 L.A. VII S. VOL-- V No. - 1**

3 - CHAITRA , 1923 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ యం .పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( ఏడవ సమావేశము : ఇరవై ఐదవ రోజు )

**ఆదివారము, మార్చి 24, 2002**

సభ ఉ. గం. **8.30** ని. లకు సమావేశమైంది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

**విషయ సూచిక**


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు–వాగ్రూప సమాధానములు
2. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
3. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు–వ్రాతపూర్వక సమాధానములు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. ప్రభుత్వ బిల్లులు
    1. 2002, ఆంధ్రప్రదేశ్ పొగత్రాగుటపై నిషేధము మరియు ఆరోగ్య సంరక్షణ బిల్లు
    2. 2002, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు వైద్యసంరక్షణ సంస్థల రిజిస్ట్రీకరణ, క్రమబద్దీకరణ బిల్లు
    3. 2002, ఆంధ్రప్రదేశ్ వివాహముల నిర్బంధ రిజిస్ట్రీకరణ బిల్లు
    4. 2002, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకం పన్ను (సవరణ) బిల్లు

(ప్రవేశపెట్టబడినవి)

7. 2002-2003 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . XXI (21) – వైద్య, ఆరోగ్యము
అభ్యర్థన నెం . XXII(22) – ప్రాథమిక ఆరోగ్యము మరియు కుటుంబసంక్షేమం
అభ్యర్థన నెం . XXIII (23) – వైద్య విద్య
అభ్యర్థన నెం . XVI(16) – ఇంటర్మీడియేట్ విద్య
అభ్యర్థన నెం . XVII(17) – కళాశాల విద్య
అభ్యర్థన నెం . XVIII(18) – ఉన్నత విద్య
అభ్యర్థన నెం . XV(15) – పాఠశాల విద్య
అభ్యర్థన నెం . XIX(19) – సాంకేతిక విద్య
అభ్యర్థన నెం . XX(20) – క్రీడలు, కళ, సంస్కృతి
అభ్యర్థన నెం . V(05) – రెవిన్యూ, జిల్లా పరిపాలన
అభ్యర్థన నెం . VI(06) – స్టాంపులు, రిజిస్ట్రేషను
అభ్యర్థన నెం . XXXVI(36) – ప్రకృతి వైపరీత్యాల కారణంగా సహాయం
అభ్యర్థన నెం . LIII(53) ప్రణాళిక, సర్వేలు, గణాంకములు
అభ్యర్థన నెం . VII(07) – అబ్కారీ నిర్వహణ
అభ్యర్థన నెం . XXXVII(37) – మతసంబంధ దేవాదాయముల నిర్వహణ
అభ్యర్థన నెం . VIII(08) – వాణిజ్యపన్నుల నిర్వహణ
అభ్యర్థన నెం . XXXIII(33) – అల్ప సంఖ్యాక వరాల సంక్షేమం
అభ్యర్థన నెం . XXX(30) – సాంఘిక సంక్షేమం
అభ్యర్థన నెం . XXXI(31) – గిరిజన సంక్షేమం
అభ్యర్థన నెం . XXXIV(34) – వికలాంగుల సక్షేమం
అభ్యర్థన నెం . XXXII(32) – వెనుకబడిన తరగతుల సంక్షేమం
అభ్యర్థన నెం . XXXV(35) – మహిళా, శిశు సంక్షేమం
అభ్యర్థన నెం . XXIV(24) – ప్రజారోగ్యం
అభ్యర్థన నెం . XXVI(26) – పట్టణాభివృద్ధి
అభ్యర్థన నెం . XXVII(27) – పురపాలన
అభ్యర్థన నెం . XXV(25) – గృహనిర్మాణం
అభ్యర్థన నెం . XLIV(44) – పంచాయతీరాజ్
అభ్యర్థన నెం . XLV(45) – గ్రామీణాభివృద్ధి
అభ్యర్థన నెం . III(03) – న్యాయపరిపాలన
అభ్యర్థన నెం . XII(12) – హోం శాఖ
అభ్యర్థన నెం . XIII(13) – జైళ్ల నిర్వహణ
అభ్యర్థన నెం . X(10) – విత్త నిర్వహణ
అభ్యర్థన నెం . XLII(42) – అడవులు
అభ్యర్థన నెం . XLIII(43) – సహకారం

అభ్యర్థన నెం . LIV (54) – పౌరసరఫరాల నిర్వహణ
అభ్యర్థన నెం . XXXVIII(38) – వ్యవసాయం
అభ్యర్థన నెం . XL(40) – పశుసంవర్థన, పాడిపరిశ్రమాభివృద్ధి
అభ్యర్థన నెం . XLI(41) – మత్స్యాగారములు
అభ్యర్థన నెం . XXXIX (39) – ఉద్యానవనాలు

(ప్రతిపాదించబడినవి)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## ఏజన్సీ ప్రాంతాలలోని ఉపాధ్యాయ పదవుల ఖాళీలను భర్తీ చేయుట

ప్రశ్న నెం. 237(4106)

డా. కె. లక్ష్మణ్(ముషీరాబాద్), సర్వశ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి(మలక్‌పేట), టి.వి. వెంకట రమణారెడ్డి(మెట్‌పల్లి), డా. ఎం.ఎస్. పార్థసారథి (కదిరి)– గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలోని మారుమూ ప్రాంతాలలో ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో అనేక ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఈ పోస్టుల భర్తీకై ప్రభుత్వం తీసుకునే చర్య ఏమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి ( శ్రీ మండవ వెంకటేశ్వర రావు)**

అ)2001, డి.ఎస్.సి సెలక్షన్లకు గాను 2246 పోస్టులను నోటిఫై చేయగా 1641 పోస్టులు భర్తీ చెయ్యడం జరిగింది. మిగిలిన 605 పోస్టులకు అర్హులైన అభ్యర్థులు లభ్యంగా లేరు.
ఆ) భర్తీ చెయ్యని ఖాళీ పోస్టులకు తరువాత విడత రిక్రూట్‌మెంట్‌లో నోటిఫై చేయడం జరుగుతుంది.

డా. కె. లక్ష్మణ్ః అధ్యక్షా, ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో సరైన సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతుంటే, టీచర్స్‌పోస్టులు కూడా సకాలంలో భర్తీ చెయ్యకపోవడం వల్ల ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ద్వారా బడ్జెటులో దాదాపు 65 శాతం నిధులు విద్య కోసం ఖర్చు చేస్తున్నప్పటికీ, ఆశించిన ఫలితాలు ప్రభుత్వం రాబట్టలేకపోయింది. డ్రాప్‌అవుట్స్ ఉన్నాయి. నిరక్షరాస్యత పెరుగుతోంది. 2000 డి.ఎస్.సిలో 2246 పోస్టులు నోటిఫై చేస్తే, 1641 మాత్రమే ఫిలప్ చేశామని అన్నారు. మిగతా ఎలిజిబుల్ క్యాండిడేట్స్ లేక, పూర్తి చెయ్యలేకపోతున్నామని చెప్పారు. గత కొన్ని దశాబ్దాల నుంచి ఆనవాయితీగా వస్తోంది. ప్రతి డి.ఎస్.సిలో అర్హత గల వారు లేరని వేలాది పోస్టులు భర్తీ చెయ్యలేకపోతున్నారు.గతంలో మంత్రిగా ఉన్న కడియం శ్రీహరిగారు స్పష్టంగా హామీ ఇచ్చారు. ఎస్.టి కేటగిరీలో ఉన్నటువంటి అభ్యర్థులకు మినహాయింపు ఇచ్చి, వారికి బి.ఇడి క్వాలిఫికేషన్ లేకపోయినా గ్రాడ్యుయేట్స్‌తో భర్తీ చేస్తామని స్పష్టంగా హామీ ఇచ్చారు. ప్రత్యేకంగా డి.ఎస్.సి పెట్టి ఇన్‌సర్వీస్ వారికి ట్రెయినింగ్ ఇచ్చి, పూర్తి స్థాయిగా చేస్తామని ముఖ్యమంత్రిగారు కూడా సానుకూలంగా స్పందించారు. కనుక ఆ రకంగా ప్రత్యేకంగా డి.ఎస్.సి పెట్టి, పోస్టులు భర్తీ చెయ్యడానికి చర్యలు తీసుకుంటారా? 2001 డి.ఎస్.సి ఫలితాలు విద్యా సంవత్సరం మధ్యలో ప్రకటించి, ఖాళీలు ప్రకటించడం వల్ల ప్రత్యేకంగా గురుకుల పాఠశాలలలో ట్రైబల్స్ కోసం ఏర్పాటు చేసిన ఆశ్రమ పాఠశాలలలో కాంట్రాక్ట్ బేసిస్ మీద పని చేసిన ఉపాధ్యాయులు, డి.ఎస్.సిలో సెలెక్ట్ కావడం వల్ల ఆ పదవులను వదలి వెళ్లి పోయిన మాట వాస్తవమేనా? ఆ విధంగా ఎన్ని ఖాళీలు ఉన్నాయి? గతంలో విద్యాశాఖ మంత్రిగా ఉన్న శ్రీహరి గారు చెప్పారు. గురుకుల పాఠశాలలలో కాంట్రాక్ట్ బేసిస్ మీద పని చేసే వారికి 5 సంవత్సరాలు స్టాండింగ్ ఎక్స్‌పీరియెన్స్ ఉంటే, ఫుల్‌టైం ఉపాధ్యాయులుగా పరిగణిస్తామని ప్రభుత్వం ఆలోచించింది. గురుకుల పాఠశాలలను కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు వదిలి వెళ్లకుండా ఉండాలంటే, ప్రభుత్వం 5 సంవత్సరాలు పని చేసిన వారిని పర్మనెంట్ చెయ్యా లి. ఆ ఆలోచన ఉందా?

శ్రీ ఆర్.పి. భాంజ్‌దేవ్(సాలూరు)ః అధ్యక్షా, నా నియోజక వర్గంలోని సాలూరు, పాచికొండ గిరిజన మండలాలలో ప్రభుత్వ పాఠశాలలలో అనేక సెకండరీ గ్రేడ్, బి.ఇడి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 2001 డి.ఎస్.సిలో ఖాళీలు భర్తీ అవుతాయనే ఆశతో ఎదురు చూసినా, ఇప్పటి వరకూ కాలేదు. 30 సెకెండరీ గ్రేడ్ పోస్టులు, 12 బి.ఇడి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీని వల్ల అక్కడి విద్యార్థుల పరీక్షా ఫలితాల పర్సంటేజి పడిపోతున్నది. కొన్ని చోట్ల పిల్లలను స్కూలుకు పంపలేని పరిస్థితి ఉంది. కౌన్సిలింగ్ పద్ధతి పెట్టిన తరువాత కొన్ని స్కూల్స్‌లో ఒక పద్ధతి అంటూ లేని పరిస్థితి వచ్చింది. దీని మీద మంత్రిగారు వెంటనే తగిన చర్య తీసుకోవాలి. పోస్టులను భర్తీ చెయ్యాలి.

శ్రీమతి హైమవతీదేవి, శోభా(శృంగవరపుకోట)ః ఏజెన్సీ ప్రాంతాలలో ఎక్కువగా స్కూల్స్ పెట్టినప్పటికీ కూడా ఏ ప్రభుత్వం చెయ్యని విధంగా రాష్ట్ర ప్రభుత్వం 1,50,000 టీచర్స్ పోస్టులను, 50 వేల విద్యావాలంటీర్ల పోస్టులను నియమించినా ఏజెన్సీ ప్రాంత టీచర్స్ కౌన్సిలింగ్ ప్లెయిన్ ఏరియాలో ఉండడం వల్ల ఏజెన్సీ ఏరియాలో టీచర్స్ కొరత వస్తోంది. అక్షరాస్యతకు ప్రాధాన్యతనిస్తున్నా, గిరిజనులలో అక్షరాస్యత తక్కువగా ఉంది. స్కూల్స్ పెంచినా, టీచర్స్ లేకపోవడం వల్ల నిరక్షరాస్యత పెరుగుతోంది. మంచి టీచర్స్ ప్లెయిన్ ఏరియాలకు వస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఉండే వారికి ఇన్సెంటివ్స్ ఇచ్చి, అక్కడే ఉండేలా ఏర్పాటు చేస్తారా? నా నియోజక వర్గంలోని గంట్యాడ, డి.కె పట్నంల పంచాయతీలో లాస్ట్ ఇయర్ స్కూల్ అప్‌గ్రేడేషన్ అయింది. ముగ్గురు టీచర్స్‌ను వేశారు. సరైన వసతులు లేక తాటిపూడి నుండి బోటు మీద వెళ్ల వలసి వచ్చి, రెండు, మూడు రోజులకు, వారం రోజులకు ఒకసారి హాజరు అవుతున్నారు. భీమవరం అనే ట్రైబల్ విలేజ్ ఉంది.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం)ః రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతంలో గల పాఠశాలలలో ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల అక్షరాస్యత వెనుకబడింది. టీచర్స్ వెళ్లకపోవడం వల్ల అక్కడి పిల్లలు పశువుల కాపరులుగా, కూలీలుగా పోతున్నారు. అక్షరాస్యత పెంపొందించడంలో జాప్యం జరుగుతోంది. డి.ఎస్.సిలో 6500 పోస్టులు ఫిలప్ చేశామన్నారు. నా నియోజక వర్గం వెనుకబడిన

ఏజెన్సీ ప్రాంతము. మూరు మూల పల్లెల నుంచి మండల హెడ్‌క్వార్టర్స్ అయిన వాజేడు, వెంకటాపురం, వి.ఆర్. పురం హైస్కూల్స్‌లో ఉండవలసిన టీచర్స్, బి.ఇడి చేసిన టీచర్స్ లేరు. మూరు మూల ప్రాంతాలకు టీచర్స్‌గా పోయే పరిస్థితి లేదు. ఉపాధ్యాయులు సక్రమంగా వెడుతున్నారా, లేదా అనేది చూసే యంత్రాంగం లేక కూడా కొంత నిరక్షరాస్యత పెరుగుతోంది. వీటిని సరిచేస్తారా?

శ్రీమతి జి. కుతూహలమ్మ(వేపంజేరి): రాష్ట్రంలో నోటిఫైడ్ టీచర్స్ పోస్టులు మొత్తం ఎన్ని? వాటిలో ఫిలప్ కానివి ఎన్ని? ప్రతి జిల్లాలో 100 నుండి 150 పోస్టుల వరకూ ఖాళీలు ఉన్నాయి. నోటిఫై చేసిన పోస్టులు ఎందుకు మిగిలాయి? ఎస్.టి విద్యార్థులకు బి.ఇడి, టి.టి.ఐ లేకుండానే సెలెక్ట్ చేసి ఇస్తున్నారు.ఎస్.సి అభ్యర్థులకు ట్రైనింగ్ లేకుండా పోస్టులు ఇచ్చి, తరువాత ట్రెయినింగ్‌కు పంపే ఏర్పాటు చేస్తారా? ఈ ఏజెన్సీ ప్రాంతాలలో అర్హత కలిగిన అభ్యర్థులు లేరన్నారు. అర్హత గల అభ్యర్థులు అంటే రెండు రకాలుగా అర్థం వస్తుంది. కటాఫ్ మార్కులు పెట్టారు. ఆ పర్సంటేజి రాకుంటే అనర్హులా? ట్రెయినింగ్ లేకపోతే అనర్హులా? చెప్పాలి.

ఉ.8.40

శ్రీ జి.నగేష్(బోథ్): అధ్యక్షా మా జిల్లాలో రెండు సంవత్సరాల నుండి సమస్యగా ఉంది. రేషనలైజేషన్ ద్వారా కొన్ని స్కూల్స్‌ను తీసివేయడం, ఏజన్సీ ఏరియాలలో ఎస్‌సి, బిసిలు ఉన్న గ్రామాలున్నాయి. నోటిఫైడ్ ఏరియా అని ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ వారు స్కూల్‌ను ఎత్తి వేయడం, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ వారు బిసిలు, ఎస్‌సిలు ఉన్నారని, ట్రైబల్ పిల్లలు లేరని స్కూల్‌ను ఎత్తి వేయడం జరుగుతోంది. ఆ విధంగా అక్కడ పాఠశాలలు సరిగా లేని పరిస్థితి ఉంది. ఉన్నత పాఠశాలలో కూడా క్వాలిఫైడ్ పర్సన్స్ లేరని విద్యా వాలంటీర్లు ఉండాలని ప్రభుత్వం చెబుతుంది. ఏజన్సీ ఏరియాలలో ఉన్నత పాఠశాలలలో కూడా మొత్తం గిరిజనేతరులు ఉండడం వల్ల గిరిజన విద్యా వాలంటీర్లు నోటిఫైడ్ ఏరియాలలో ఉండాలని నిబంధనలు ఉన్నాయి. దానిని కూడా సవరించి విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వానికి ఉత్తుర్వులు ఉన్నప్పుడు క్వాలిఫైడ్ పర్సన్స్ లేరు కాబట్టి విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు: గౌరవ సభ్యులు ప్రత్యేకంగా క్వాలిఫైడ్ అనే దానికి పాస్ అయిన ట్రెయినింగ్ లేకుండా ఉన్న వారి విషయంలో అడిగారు. ఇప్పుడు రాష్ట్రంలో గత రిక్రూట్‌మెంట్‌లో 32129 నోటిఫై చేయగా 22670 మంది టీచర్లను తీసుకోవడం జరిగింది. ప్రత్యేకంగా స్కూల్ అసిస్టెంట్సులో 265 అన్‌ఫిల్డ్ ఉన్నాయి. లాంగ్వేజ్ పండిట్ 53, ఎస్‌జిటి 5913, లాంగ్వేజ్ పండిట్ గ్రేడ్-2లో 3484, పిఇటిలో 249 మొత్తం కలిపి 9459 అన్ ఫిల్డ్ ఉన్నాయి. ఇవన్నీ జనరల్‌గా అడిగారు. తెలుగు పండిట్‌లలో కొంతమంది కోర్టుకు వెళ్లడం వల్ల రిజల్ట్సు ఆపడం జరిగింది. రేపు సుమారుగా రెండువేల పోస్టులు ఫిలప్ అవుతాయి. ఫైనల్‌గా ఎస్‌సిలలో నోటిఫైడ్ అయినవి 6484, సెలెక్టెడ్ అయినవి 2393, అన్‌ఫిల్డ్ 4091 ఉన్నాయి. ఎస్‌టిలలో అదర్ దాన్ నోటిఫైడ్ ఏరియాకు 2040పోస్టులు నోటిఫై చేయగా 1273 మంది సెలెక్ట్ అవడం జరిగింది. అన్‌ఫిల్డ్767 ఉన్నాయి. ఏజన్సీ ఏరియాలలో 2246కు గాను 1641 పోస్టులను నింపడం జరిగింది. ట్రైబల్స్‌లో క్వాలిఫైడ్ అయి ఉండి ట్రెయినింగ్ లేకున్నా ఇవ్వడం జరుగుతుంది. అలాగే ఎస్‌సిలలో నాలుగు వేల ఖాళీలున్నాయి. వారి విషయంలో అవకాశం ఉంటే క్వాలిఫైడ్ అయిన వారు దొరుకుతారు. మిగిలిన క్యాటగిరీలలో ఫిలప్ చేయడానికి ఆలోచించడం జరుగుతుంది. గతంలో ముఖ్యమంత్రిగారు, కడియం శ్రీహరిగారు కూడా చెప్పారని అన్నారు. ప్రత్యేకించి ఆ క్యాటగిరీల క్రింద ఫిలప్ చేయడం జరిగింది. అలాగే ట్రైబల్ ఏరియాలలో వేకెన్సీలున్నాయని చెప్పారు. విజయనగరంలో భంజ్‌దేవ్‌గారు 44ఖాళీలున్నాయని, శోభా హైమావతిగారు విశాఖపట్టణంలో 32 ఉన్నాయని, నగేష్‌గారు 167 పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ట్రైబల్ ఏరియాలలో నాన్ లోకల్స్ అక్కడ ఉన్నా ప్యూర్‌లీ ట్రైబల్స్ ఉండాలి కాబట్టి అక్కడ ఇబ్బంది ఏర్పడుతుంది. విద్యా వాలంటీర్లతో కాని నాన్ ట్రైబల్స్‌తో కాని ఫిలప్ చేయాలని సలహా ఇస్తున్నారు. ట్రైబల్ ఏరియాలలో గైడ్‌లైన్స్ క్లియర్‌గా ఉన్నాయి. కాబట్టి ట్రైబల్ వెల్ఫేర్

వారి కాన్సెంట్ తీసుకొని రిలాక్సేషన్ ఇచ్చి ఫిలప్ చేయడం జరుగుతుంది. నగేష్‌గారు స్కూల్స్ మూత పడినట్లు చెప్పారు. లాస్ట్ ఇయర్ దాదాపు మొత్తం టీచర్సు ఫిలప్ చేయడం జరిగింది. విద్యా వాలంటీర్లతో అన్ని స్కూల్స్ మూత పడినట్లు ఎక్కడా రాలేదు. ప్రత్యేకంగా అటువంటివి జరిగి ఉంటే నెక్స్ట్ ఇయర్ నుండి స్కూల్స్ మూత పడకుండా గట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ప్రశ్న మాత్రం ఏజెన్సీ ఏరియా గురించి అడగడం జరిగింది. వారు జనరల్‌గా సమాధానం చెప్పారు. ప్లెయిన్ ఏరియాలలో ప్రయివేటు స్కూల్స్ వస్తున్నాయి. ఏజెన్సీ ఏరియాలలో ప్రయివేటు స్కూల్స్ రావడానికి అవకాశం లేదు. గవర్నమెంట్ ఆ ఉద్యోగాలను భర్తీ చేయాలి. వాటి విషయంలో అడిగితే జనరల్‌గా చెప్పారు. వారి సమాధానంలో ఏజెన్సీ ఏరియాలలో నాన్ ట్రైబల్స్ వెళ్లి పని చేయడానికి వీలు లేదు. అక్కడున్న వారు అవైలబుల్ లేరు. దానికి సంబందించి ఏమి చేస్తారంటే ఇంకా ఆలోచిస్తున్నామంటే ఎలా? దాని గురించి స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. నాన్ ట్రైబల్స్ వారు అక్కడ పని చేయడానికి ఉత్సుకత చూపించినట్లయితే వారికి స్పెషల్ క్యాటగిరీ క్రింద ఇన్సెంటివ్స్ ఇచ్చి అక్కడ అపాయింట్ చేయండి. వారిని జనరలైజ్ చేయడం వల్ల ట్రాన్స్‌ఫర్స్ కావడంతో ప్లెయిన్ ఏరియాలకు వెళుతున్నారు. ట్రైబల్ ఏరియాలో నేను పని చేస్తాను నాకు అక్కడే ఉద్యోగం ఇవ్వండని అనేవారికి స్పెషల్‌గా రిక్రూట్‌మెంట్ ఏమైనా చేస్తారా? అలా చేయాలంటే జిల్లాలలో యూనిట్ 1, యూనిట్ 2 క్రింద దానిని తీసుకోవలసి ఉంటుంది. ఆ విధమైన ఆలోచన చేస్తారా? ట్రైబల్స్ గురించి చెప్పండి.

డా.కె.లక్ష్మణ్: అధ్యక్షా, మంత్రిగారిని గురుకుల పాఠశాలల విషయంలో స్పష్టంగా అడిగాను. డిఎస్‌సి 2001 విద్యా సంవత్సరం మధ్యలో మీరు ఫలితాలు ప్రకటించడం వల్ల ఈ పాఠశాలలలో కాంట్రాక్టు బేసిస్ మీద పని చేసే వారు అందరూ కూడా అక్కడ రిక్రూట్ అవడం వల్ల ఆ ఏరియా వదలి వెళ్లడం జరిగింది. ఇప్పుడు అక్కడ కాంట్రాక్టు బేసిస్ మీద పనిచేసే వారు లేకపోవడం వల్ల దీని మీద ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది అదేవిధంగా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో 60 మందికి పైగా ఎన్ఎమ్ఆర్‌గా పని చేస్తున్నారు.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్(డోర్నకల్): అధ్యక్షా, ఏజెన్సీ ఏరియాలలో ఉన్నటువంటి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కాలేదు. కాబట్టి ప్లెయిన్ ఏరియాకు సంబంధించి ట్రైబల్ క్యాండిడేట్సును ఆ ఖాళీలలో అక్కడ భర్తీ చేస్తారా? ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ భర్తీ చేయడానికి అప్పుడు డిఎస్‌సి అయిన తరువాత విద్యా మంత్రిగారు స్పెషల్ డిఎస్‌సి బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయడానికి ఏర్పాటు చేస్తామని ఖచ్చితంగా చెప్పడం జరిగింది. పేపర్‌లో కూడా వచ్చింది. వందలాది పోస్టులు బ్యాక్‌లాగ్ ఉన్నాయి. వేలాది టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీలను ని ంపడానికి స్పెషల్ డిఎస్‌సి ఏర్పాటు చేస్తారా?

శ్రీ మండవ వెంకటేశ్వరరావు: అధ్యక్షా, ఇది ట్రైబల్ ఏరియా క్వశ్చన్. లక్ష్మణ్‌గారు జనరల్‌గా అడిగితే ఆ విధంగా చెప్పడం జరిగింది. ట్రైబల్ ఏరియాలో 605 ఉన్నాయని క్లియర్‌గా చెప్పడం జరిగింది. ట్రైబల్ ఏరియాలో ట్రెయినింగ్ లేకున్నా టిటిసి కాని డిగ్రీ కాని ఉన్న వారికి పోస్టులు ఆల్‌రెడీ ఇస్తున్నాము. ఎస్‌సిల విషయంలో దానిని ఎక్స్‌టెండ్ చేయమని అడిగారు. ఆ విధంగా చెప్పడం జరిగింది. ప్రత్యేకంగా మీరు అడిగినట్లు ట్రైబల్ ఏరియాలో భర్తీ చేయడానికి నిబంధనలు అడ్డు వస్తున్నాయి ప్రత్యేకంగా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో గతంలో చేసిన వాటిని ఆపమని ట్రైబల్ ఏరియాలో ఉన్న నాన్ ట్రైబల్ ఏరియాల క్రింద తీసుకోమని ఆర్డర్సు కూడా వచ్చాయి.

ఉ. 8.50

అయినప్పటికీ వైజాగ్ వంటి జిల్లాలకు వెళ్లినప్పుడు, నా దృష్టికి వస్తే, ఆల్టర్‌నేటివ్ క్యాండిడేట్ వచ్చే వరకూ క్రిందకు ట్రాన్స్‌ఫర్ చెయ్యరాదని క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. ట్రైబల్ ఏరియాలోనే ఉండాలి. మిగతా చోట్ల కూడా ఆల్టర్‌నేటివ్ క్యాండిడేట్ వచ్చే వరకూ అక్కడే ఉంచి, ఎటువంటి వేకెన్సీ లేకుండా తగిన చర్యలు తీసుకుంటాము. విద్యావాలంటీర్స్ ఎవరయినా దొరికితే తప్పకుండా ట్రైబల్ ఏరియాలలో తీసుకుంటాము. ప్లెయిన్ ఏరియా నుంచి ట్రైబల్ ఏరియాలో తీసుకోడానికి ఆస్కారం లేదు అనే మాట చెప్పారు. గురుకుల పాఠశాలల విషయం అడిగారు. కాంట్రాక్ట్ బేసిస్ మీద ఉండే వారి గురించి చెప్పారు. అది ట్రైబల్ వెల్‌ఫేర్ క్రిందకు వస్తుంది. ఎడ్యుకేషన్ క్రిందకు రాదు. అయినా కాంట్రాక్ట్ బేసిస్ మీద పని చేసే వారికి రిక్రూట్‌మెంట్‌లో అవకాశం దొరికితే ఆ రకంగా జాయిన్ అయితే అయి ఉండవచ్చును. ఆ రకంగా జరిగితే ఎస్.సి, ఎస్.టి సంక్షేమం కోసం వారి ఎడ్యుకేషన్ సఫర్ కాకుండా ఆ శాఖ వారితో మాట్లాడి చర్యలు తీసుకుంటాము.

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్): విద్యా సంవత్సరం మధ్యలో కౌన్సిలింగ్ అవుతోంది.

శ్రీ మండవ వెంకటేశ్వర రావు: వారికి తెలియనిది కాదు. టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్ వల్ల కోర్టుకి వెళ్లి స్టే తెచ్చారు. దాంతో ప్రాసెస్ డిలే అయింది. అటువంటివి కాకుండా చర్యలు తీసుకుంటాము. కోర్టుకు పోతే మన చేతిలో ఏమీ ఉండదు కదా?

( ఇంటరప్షన్స్ )

శ్రీ డి. నాగేందర్: సిటీ సరౌండింగ్స్‌కు బదిలీ అవుతున్నారు. కేవలం రంగారెడ్డి జిల్లాలోనే వంద స్కూల్స్‌కు తాళం పడింది.

## వ్యవసాయ శాఖ క్రింద సాగులోనున్న భూమి

ప్రశ్న నెం. 238 (4274)

శ్రీదేవినేని ఉమామహేశ్వర రావు(నందిగామ) – గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలోని వ్యవసాయ శాఖలో ఎంత మంది సహాయ సంచాలకులుగా, సహాయ ఇంజనీర్లుగా, క్షేత్ర అసిస్టెంట్లుగా పని చేస్తున్నారు.

ఆ) ఈ శాఖ క్రింద ఎంత విస్తీర్ణం గల భూమి సాగవుతోంది?

**వ్యవసాయ శాఖ మంత్రి ( శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు)**

అ) రాష్ట్రంలోని 476 మంది వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు, 17 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు, 110 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు పని చేస్తున్నారు.
ఆ) శాఖాపరమైన భూములు, క్షేత్రాలలో 2001-2002 సంవత్సరంలో 522.80 హెక్టార్ల విస్తీర్ణం భూమిని సాగు చేయడమయింది.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావుః అధ్యక్షా, మన రాష్ట్రంలో మొత్తం మీద వ్యవసాయం మీద 70 శాతం పైగా ప్రజలు ఆధారపడి ఉన్నారు. అటువంటి డిపార్ట్‌మెంట్స్‌లో గెజిటెడ్ కానీ, నాన్ గెజిటెడ్ కానీ 11,089 మంది పని చేస్తున్నారు. మండల స్థాయిలో అగ్రికల్చర్ ఆఫీసర్స్, విలేజ్ స్థాయిలోఅగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ పోస్టులు చాలా విలువైనవి. వీటిలో గ్రామ స్థాయిలో, సర్వే స్థాయిలో అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ పోస్టులు ఎన్ని ఖాళీగా ఉన్నాయి? వాటిని ఫిలప్ చెయ్యడానికి ఏం చర్యలు తీసుకుంటున్నారు? అంతే కాకుండా అగ్రికల్చర్ యూనివర్సిటీ, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ నుంచి క్వాలిఫైడ్ డిప్లొమా హోల్డర్స్ ఉన్నారు. వారందరినీ కూడా అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ పోస్టులలో తీసుకోడానికి ఆలోచిస్తున్నారా? 522 హెక్టార్స్ భూమి వ్యవసాయ శాఖ క్రింద సాగు చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన శిక్షణా కార్యక్రమాల వల్ల రైతులలో చాలా చైతన్యం వస్తోంది. ఫీల్డ్ స్థాయిలో 522 హెక్టార్స్ భూమిలో ఆదర్శ క్షేత్రంగా ఉపయోగించి, ఎరువులు, పురుగు మందులు వాడకుండా ఫీల్డ్స్‌ను, భూములను, క్షేత్రాలను డెవలప్ చేసి, రైతులకు ఉపయోగించే విధంగా చర్యలు తీసుకుంటారా? ఫైనాన్స్ మంత్రిగారికి మనవి చేస్తున్నాను. టీచర్స్ విషయంలో గ్రామ స్థాయిలో ఏ రకంగా చర్యలు తీసుకుంటున్నామో, అదే రకంగా అగ్రికల్చర్ విషయం కూడా గుండెకాయ వంటిది కనుక విస్తరణాధికారుల విషయంలో వ్యవసాయ మా శాఖకు హెల్ప్ చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి(ఆళ్లగడ్డ)ః అధ్యక్షా, 70 శాతం మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. కనుక మీ ద్వారా కోరేది ఈ రోజు గ్రామ స్థాయిలో వ్యవసాయం మీద సరైన అవగాహన కల్పించలేకపోతున్నాము. ఎ.ఇ.వొలు కానీ ఎ.వొలు కానీ దీనికి కారణం. తగినంత మంది వారు లేకపోవడం వల్ల మా ప్రాంతంలో వరంగల్ సోనా రకం ఖరీఫ్‌లో కాకుండా రబీలో వేసుకున్నారు. దీని వల్ల ఎకరానికి రెండు, మూడు బస్తాల కంటే మించి రాలేదు. సీజన్ తప్పించి వేసుకున్నారు కనుక, ఎ.ఇ.వొలు వారిని చైతన్యం చెయ్యలేకపోతున్నారు కనుక రైతులు చాలా నష్టపోయారు. కనుక ఎ.ఇ.వొ పోస్టులను వెంటనే ఫిలప్ చెయ్యాలని కోరుతున్నాను. నంద్యాలలోని వ్యవసాయ క్షేత్రంలో ఎన్ని హెక్టార్ల భూమి వ్యవసాయ శాఖ ఉపయోగిస్తోంది? నాకు తెలిసి, సరిగ్గా రైతులకు ఉపయోగించడం లేదు. సరైన సిబ్బంది లేక భూమి కూడా నిరుపయోగ ంగా ఉంది. దానిని దృ ష్టిలోపెట్టుకుని, ఖాళీలను వెంటనే ఫిలప్ చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం)ః అధ్యక్షా, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో ఒక కామెంట్ ఉంది. క్రింది స్థాయిలో సిబ్బంది తక్కువగా ఉన్నారని, పైన స్థాయిలో ఎక్కువగా ఉన్నారని ఉంది. ఈ ఆన్సర్ చూసినా 476 అసిస్టెంట్ డైరెక్టర్స్ ఆఫ్ అగ్రికల్చర్ ఉంటే 110 మంది ఫీల్డ్ అసిస్టెంట్స్ ఉన్నారు. దీని వెనుక లాజిక్ ఏమిటి? ఫీల్డ్ లెవెల్‌లో ఇంకా స్టాఫ్ పెంచడానికి ఆలోచన ఉందా? అసిస్టెంట్ డైరెక్టర్ క్యాడర్ వారు క్రింది స్థాయిలో కూడా పని చెయ్యాలనే పాలసీ ఏమయినా ఉందా? డి.డి లు ఎ.డిలు చాలా ఎక్కువగా ఉన్నారు. ఈ లాజిక్ ఏమిటో స్పష్టం చెయ్యాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి(మడకశిర)ః అధ్యక్షా, రాష్ట్రంలో జాయింట్ డైరెక్టర్స్ పోస్టులు 12, డెప్యూటీ డైరెక్టర్స్ పోస్టులు 27, అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులు 32, వ్యవసాయాధికారులు 913, విస్తరణాధికారుల పోస్టులు 1500 ఖాళీగా ఉన్న మాట వాస్తవమేనా? 5 వేల మంది బి.ఎస్‌సి (అగ్రికల్చర్) చదువుకున్న వారు ఉన్నారు. 3 వేలమంది (బి.ఎస్‌సి )డిప్లొమా చదువుకున్న వారు అంతా కూడా ఎంప్లాయిమెంట్ ఆఫీసులో రిజిస్టర్ చేసుకుని, ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్న మాట వాస్తవమేనా? ఇవన్నీ ఖాళీగా ఉండడం వల్ల డెమాన్‌స్ట్రేషన్ ఆన్ ఫార్మ్స్ కునుమరుగవుతున్న మాట వాస్తవమేనా? కాంట్రాక్ట్ బేసిస్‌లో రిటైర్ అయిన వారిని మీరు నియామకం చేసుకుంటున్నారు. టీచర్స్‌ను ఏ విధంగా అర్హులైన వారిని కాంట్రాక్ట్ బేసిస్ మీద నియామకం చేసుకుంటున్నారో, అదేవిధంగా నిరుద్యోగ యువకులను కాంట్రాక్ట్ పద్ధతి మీద తీసుకునే ఆలోచన ఉందా? రిటైర్ అయిన వారిని తీసుకోరాదు. అధిక, అల్ప వర్షాల వల్ల సకాలంలో ఏ పంట వేసుకోవాలని చెప్పే దిక్కు లేకుండా పోయింది. రైతులకు సూచనలు ఇచ్చే వారు కరువయినారు. ఓవరాల్‌గా ఈ శాఖ గురించి బయట అనుకుంటున్నారు, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ఆల్‌మోస్ట్ డెడ్ అని. 70 శాతం ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడిన వారున్నారు. వారికి వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. పుల్లారావు(చిలకలూరిపేట)ః అధ్యక్షా, గుంటూరు జిల్లాలో ఎ.డిలు, ఎ.ఇ.వొలు సరిపడ సంఖ్యలో లేరని అంటున్నారు. అధికారులకు సకాలంలోసూచనలు ఇవ్వలేకపోవడం వల్ల, ఈ ఎ.వొలు మండల పరిధిలో వ్యవసాయ క్షేత్రాలలో ఏ గ్రామానికి ఆ గ్రామం సీడ్ తయారుచేసుకునేలా సూచనలు ఇవ్వలేకపోతున్నారు. ఆ విధంగా ఎ.వొలకు మండల పరిధిలోని గ్రామాలకు సరిపడా సీడ్ ప్లాంటేషన్‌కు సలహాలు ఇచ్చే బాధ్యత ఇవ్వకపోవడం వల్ల ఆ గ్రామాలలో సీడ్ డెవలప్ చేసే అవకాశం లేదు. ఈ రోజున ఎ.వొలకు టార్గెట్ ఫిక్స్ చేసి, సేంద్రీయ ఎరువులు వాడే విధానంలో, సీడ్ ప్లాంటేషన్ డెవలప్‌మెంట్‌లో సూచనలు ఇవ్వాలని కోరుతున్నాను.

ఉ.9.00

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం) :- అధ్యక్షా వ్యవసాయ శాఖ గ్రామీణ స్థాయిలో రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వడంలో విఫలం అయింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎందుకంటే ఈ రోజు ఆంధ్ర రాష్ట్రంలో నూటికి 70 శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అయినప్పటికీ, గ్రామీణ స్థాయిలో అధికారులు చాల తక్కువుగా ఉన్నారు. ఈ రోజున మన జిల్లానే తీసుకొంటే ఒక్కొక్క అగ్రికల్చర్ ఆఫీసర్ అయిదేసి, ఆరేసి మండలాలకు ఇన్‌ఛార్జ్‌లుగా పనిచేస్తున్నారు. మిగతా శాఖల కంటే ఈ శాఖ ఫీల్డ్ స్థాయిలో ఉండవలసిన శాఖ. కాబట్టి ఫీల్డ్ స్థాయిలో తగినంత మంంది అధికారులు ఉండవలసిన అవసరం ఉంది. మీ ద్వారా గౌ.మంత్రిగారిని అడుగుతున్నాను చాల మంది అగ్రికల్చర్ సైన్స్ చదివిన వాళ్లు అనేక మంది ఖాళీగా ఉన్నారు. కాబట్టి వారిని కాంట్రాక్టు పద్ధతలో అయినా రిక్రూట్ చేసుకొని రైతులకు మీరు సహాయపడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి(నగరం) :-మూడేసి మండలాలకు ఒక వ్యవసాయ విస్తరణాధికారి ఉండటం వల్ల రైతులకు చాల ఇబ్బందిగా ఉంటున్నది. డివిజన్ స్థాయిలో ఉండవలసిన అధికారుల సంఖ్యను తగ్గించి వేస్తున్నారు.

శ్రీమతి ఆర్.శోభ (మదనపల్లి):- అధ్యక్షా, ఇప్పుడు ఇంచుమించు డబ్ల్యూటిఓ వచ్చింది. కాబట్టి ఇక మీదట ఇనార్గానిక్ ఫెర్టిలైజర్స్ వాడకం తగ్గిపోతుంది. ఆర్గానిక్ ఫెర్టిలైజర్స్, బయో ఫెర్టిలైజర్స్ వాడకంలోకి వస్తాయి కాబట్టి అగ్రికల్చర్ డిపార్టుమెంట్ చేపట్టే ఫార్మ్‌ల్లో బయో ఫెర్టిలైజర్స్ ఫార్మ్స్ ఏమైన ఉన్నాయా? లేనిచో ఇక మీదట కల్టివేట్ చేయడాకి ఏమైన ప్రతిపాదనలు చేస్తారా? అట్లా చేసి రైతులకు అవగాహన కల్పించి, వాళ్లు కూడ బయో ఫెర్టిలైజర్ ఫార్మ్స్ టేకప్ చేయడానికి ఏమైన రాయితీలు కల్పిస్తారా?

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు :- మేడమ్ స్పీకర్ గౌ.సభ్యులు చెప్పినట్లుగా నూటికి 66 శాతం వ్యవసాయమే ప్రధాన వ్యాపకంగా ఉన్నారు. కాబట్టి ఈ వ్యవసాయ రంగం సుసంపన్నంగా ఉంటేనే రాష్ట్ర ప్రగతి బాగుంటుందనే అభిప్రాయంతో అన్ని పక్షాలకు చెందినటువంటి గౌ.సభ్యులు వారి యొక్క ఆందోళనను వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితమే తమరు ఒక ప్రశ్నను అనుమతించిన సందర్భంలో సమాచారం చెప్పడం జరిగింది. వ్యవసాయ విస్తరణాధికారులు 822, వ్యవసాయ అధికారులు 901, వ్యవసాయ అసిస్టెంట్ డైరక్టర్లు 25, వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరక్టర్లు 27, వ్యవసాయ శాఖ జాయింట్ డైరక్టర్లు 12 పోస్టులుగా ఖాళీగా ఉన్నాయని తమరి ద్వారా గౌ.సభ్యులకు తెలియపరిచాను. ఇందులో ముఖ్యంగా ఏమిటంటే, జాయింట్ డైరక్టర్ పోస్టుకు సంబంధించి ఏమో డెప్యూటీ డైరక్టరు నుండి ప్రమోషన్ ఇవ్వడం జరుగుతుంది. అలా ఇచ్చేటప్పటికి, డిప్యూటీ డైరక్టర్ క్యాడర్‌లో నియమావళి ప్రకారం తగినంత సర్వీసు లేకపోవడం వల్ల నిరుడు ఫిలప్ చేయలేకపోయాం . ఈ సంవత్సరం వాటిని ఫిలప్ చేయబోతున్నాం . అట్లాగే డిప్యూటీ డైరక్టర్ల క్యాడర్‌కు వచ్చేటప్పటికీ, దీంట్లో కూడ 1-9-01 తరువాత ఖాళీలు ఏర్పడ్డాయి. అట్లాగే అసిస్టెంట్ డైరక్టర్ క్యాడర్‌కు వచ్చేటప్పటికీ కొంత డైరక్టు రిక్రూట్‌మెంట్ ఉంది, అట్లాగే ఎ.ఓ. క్యాడర్ నుండి కూడ ప్రమోషన్ ఛానల్ ఉంది. దీనిపైన కోర్టుకు వెళ్లారు. దాని వల్ల డిలే అయింది. అయినప్పటికీ వర్క్ సఫర్ కాకూడదనే ఉద్దేశ్యంతో సంబంధిత ఉద్యోగస్తుల నుండి ఒక అండర్‌టేకింగ్ తీసుకున్నాం . కోర్టు తీర్పు వారికి వ్యతిరేకంగా వచ్చినప్పటికీ, దానిని కంటెస్టు చేయమనే అండర్‌టేకింగ్‌ను తీసుకొన్నాం . అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌కు సంబంధించి, గతంలో వ్యవసాయానికి సంబంధించిన విద్యార్హతలు కల్గిన వారు ఉండేవారు కాదు. దాని మూలన రిటైర్ అయిపోతున్న పోస్టులను మళ్లీ భర్తీ చేయకుండా అట్లాగే నిలిపివేసి ఉంచడం వల్ల క్రమేపి రిటైర్ అయినప్పుడు సంఖ్య పెరుగుతూ వచ్చింది. కాని వ్యవసాయాధికారుల పోస్టులో 400 పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకొంటున్నాం .

ముఖ్యంగా గౌరవ సభ్యులు మాట్లాడుతూ వ్యవసాయ శిక్షణా కార్యక్రమాలు పటిష్టంగా జరగడం లేదని చెప్పారు. ఇప్పుడు వ్యవసాయ విస్తరణకు సంబంధించి మార్పులు జరుగుతున్నాయి. గతంలో ఇట్లా చాల పెద్ద సంఖ్యలో ట్రెనింగ్ ప్రోగ్రామ్‌లు జరిగేవి కావు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత ఈ వ్యవసాయ రంగంలో రైతులకు మరింత అవగాహన పెంపొందించాలనే ఉద్దేశ్యంతో పెద్ద ఎత్తున ఈ శిక్షణా తరగతుల కార్యక్రమాలు జరుగుతున్నవి. అగ్రికల్చర్ మార్కెట్ యార్డుల్లో కానివ్వండి, ఫార్మర్స్ ట్రైనింగ్ సెంటర్స్‌లో కానివ్వండి ప్రతి సంవత్సరం కూడ దాదాపు రెండు లక్షల మందికి పైగా రైతులకు వివిధ సందర్భాల్లో ఖరీఫ్‌లోనూ, రబీలోనూ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నాం . ఆయా ప్రాంతాల్లో ఉన్న పంటలను దృష్టిలో పెట్టుకొని పదికి తక్కువ కాకుండా ఆన్ ఫార్మ్ డెమానిస్ట్రేషన్స్ నిర్వహిస్తున్నాం . అట్లాగే, ఫార్మర్స్ ఫీల్డ్ స్కూల్స్‌లో ఐఎమ్ఎమ్, ఐపిఎమ్‌ల ప్రాక్టీసెస్ క్రింద సమగ్ర సస్య రక్షణ చర్యల గురించి రైతుల దృష్టికి తిసుకొని వెళ్లడానికి గాను శిక్షణ ఇస్తున్నాం . అట్లాగే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనటువంటి స్థాయిలో మన రాష్ట్రంలో ఒక గంటసేపు సాయంత్రం పూట తేజ టి.వి.లో వ్యవసాయ విస్తరణ కార్యక్రమం ప్రసారం చేస్తున్నాం. . దాంట్లో శాస్త్రవేత్తలు, అధికారులు, అభ్యుదయ రైతులు గాని రైతులకు తెలియపరచవలసిన విషయాల్ని వారికి తెలియచెప్పడం, దానిపైన రైతులు అడిగిన ప్రశ్నలకు, సందేహాలకు జవాబులు చెప్పడం జరుగుతున్నది. అట్లాగే ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తున్నాం . అంతేకాకుండా, ఇప్పుడు పబ్లిక్, ప్రయివేట్ పార్టనర్‌షిప్ అంటే వ్యవసాయ విస్తరణ కార్యక్రమంలో కేవలం డిపార్టుమెంటే కాకుండా స్వచ్ఛంద సంస్థలు కాని, కొన్ని ఆర్గనైజేషన్స్ కాని మధ్యప్రదేశ్ రాష్ట్రంలో చాలచక్కగా అమలు చేస్తున్నాయి. అక్కడ చాల సక్సెస్‌ఫుల్‌గా నడుస్తున్నది. ఇక్కడ మన హైదరాబాద్‌లో కూడ 'మేనేజ్ '' సంస్థ దేశ మొత్తానికి ఒక నోడల్ ఏజెన్సీగా ఉంది. అట్లాగే ఈ రాష్ట్రంలో కూడ అనేక స్వచ్ఛంద సంస్థలను, ఇండస్ట్రియల్ హౌజెస్‌ను కూడ ఇన్‌వాల్వ్ చేసి విస్తరణను పటిష్టంగా చేసి, రైతులకు సహాయపడటం, అట్లాగే సమర్థమైన ఇన్‌పుట్స్‌ను అందించే కార్యక్రమం జరుగుతున్నది. అట్లాగే ఈవేళ నాబార్డు ఆగ్రో క్లినిక్స్ అనే ఒక కొత్త స్కీమ్‌ను అమలు చేస్తున్నది. ఎట్లా అంటే మామూలుగా మన డాక్టర్స్ పెట్టుకున్న మాదిరిగా . వ్యవసాయ పట్టభద్రులు, డిప్లమా హోల్డర్స్ యొక్క సర్వీసులను తీసుకోవడం, రైతులకు కావలసిన సాయిల్ టెస్టింగ్, పెస్టిసైడ్స్

టెస్టింగ్, కస్టమ్స్ హైరింగ్ బేసిస్ మీద పనిముట్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టాం . గౌరవ సభ్యులు చాల మంది చెప్పారు డిప్లమా హోల్డర్స్ ఖాళీగా ఉన్నారని. లోగడ వ్యవసాయ ఎక్స్‌టెన్షన్ అధికారులకు సంబంధించి క్వాలిఫికేషన్లు నిర్దేశించలేదు. అయితే గౌ.సభ్యులు చేసిన సూచనల్ని పరిశీలించి తప్పనిసరిగా డిప్లమా హోల్డర్స్‌ను అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లుగా తీసుకొనే అంశాన్ని పరిశీలిస్తాం . అట్లాగే స్టేట్ సీడ్ ఫార్మ్స్ ఈ రోజున లాభదాయకంగా నడుస్తున్నాయి. ఎక్కడా నష్టాల్లో నడవడం లేదు. అప్పుడు ఉన్న కమీషనర్ ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని రెస్పానిసిబుల్ స్టాఫ్‌ను వేసి, టార్గెట్స్ పెట్టడం వల్ల ఈ రోజున దాదాపు అని స్టేట్ సీడ్స్ ఫార్మ్స్ లాభదాయంకంగా నడుస్తున్నాయి. 2000-01 సంవత్సరాంతానికి మొత్తం 22,18,854 రూ.ల లాభం వచ్చింది. 1997-98 నుండి ప్రతి సంవత్సరం కూడ 16 నుండి 24 లక్షల రూ.ల లాభం వచ్చింది. ఇంతకుముందు చెప్పినట్లుగా స్టాఫ్ మ్యాగ్జిమమ్ కృషి చేస్తున్నారు. అట్లాగే ఫార్మర్స్ క్లబ్స్ వంటి వాటిని క్యాటలిస్ట్ ఏజెంట్స్‌గా వ్యవసాయ విస్తరణ కార్యక్రమాల్లో నిమగ్నం అయ్యేటట్లు చేస్తున్నాం . గత సంవత్సరం కరవు వచ్చినప్పటికీ, మన రాష్ట్రంలో 160 లక్షల టన్నుల ఆహారధాన్యాల్ని పండించుకున్నాం . ప్రతి సంవత్సరం అనేక పంటల్లో దిగుబడిని పెంచుకొంటూ పోతున్నాం .

వ్యవసాయ శాఖకు చాల కీలకమైన పాత్ర ఉంది అనే ఉద్దేశంతో గౌ.ముఖ్యమంత్రిగారు దీని మీద ప్రత్యేక శ్రద్ధాశక్తులు చూపించి క్యాబినెట్ సబ్ కమిటీని కూడ వేసి అనేక విషయాల్ని పరిశీలించి రిపోర్టు ఇవ్వమని చెప్పారు. ఆ రకంగా మేము కృషి చేస్తున్నాం అని తెలియచేసుకొంటున్నాను.

## 2002 జనవరిలో కురిసిన అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలు

ప్రశ్న నెం . 239(3901)

శ్రీ ఎన్.వరదరాజుల రెడ్డి (ప్రొద్దుటూరు)- గౌ. వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) 2002 జనవరిలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అకాల వర్షాలు మూలంగా పొల్లాల్లో ఉన్న పంటలు దెబ్బతిన్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఎన్ని హెక్టార్లో పంట నష్టపోయింది, అంచనా వేసిన నష్టం ఎంత?
ఇ) జిల్లాల వారీగా వారికి చెల్లించిన నష్టపరిహారం వివరాలు ఏమిటి?

**శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు :-**

అ) అవునండీ
ఆ)కృష్ణా, గుంటూరు, కరీంనగర్, నిజామాబాద్, కర్నూలు, నెల్లురు, ఖమ్మం, ప్రకాశం, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లోని 1,25,458 హెక్టార్ల విస్తీర్ణం మేర వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయి. ఈ నష్టాన్ని రూ. 115.64 కోట్ల రూ.లుగా అంచన వేయడమయింది.
ఇ) ప్రభుత్వం క్రింది ఆదేశాలను జారీ చేసింది

(1)రైతులు తదుపరి పంటను వేసేటప్పుడు నష్టపోయిన రైతులందరికీ, సబ్సిడీపైన విత్తనాలను సరఫరా చేయనగును.
(2)అర్హతగల రైతులకు బీమా చెల్లింపులకు ప్రాధాన్యత ఇవ్వనగును
(3)దెబ్బ తిన్న ప్రాంతాల్లో బ్యాంకు రుణాలు, నీటి రేట్లను రీ-షెడ్యూలు చేయనగును.

శ్రీ ఎన్.వరదరాజులురెడ్డి :- అధ్యక్షా, మొన్న జనవరిలో వచ్చిన అకాల వర్షాల వల్ల సుమారు 10 జిల్లాల్లో 1,45,237 హెక్టార్లో పంట నష్టం జరిగింది. సజ్జ, పత్తి, మినుము, కంది బాగా దెబ్బతిన్నాయి. మంత్రిగారేమో మళ్లీ పంటలు వేసుకోవడానికి విత్తనాలు ఇస్తామంటున్నారు. సంవత్సరానికి ఒకసారే రైతులు జూన్, జూలై నెలల్లో పంటలు వేసుకోవడానికి అవకాశం ఉంటుంది. రైతులు ఎప్పుడో పంట వేసుకొనేటప్పుడు విత్తనాలు ఇస్తామంటే ఏమి ఉపయోగం ఉంటుంది? ఈసంవత్సరమంతా రైతు ఎట్లా బ్రతకాలి? కాబట్టి, నేను మీ ద్వారా మంత్రిగారిని కోరేదేమిటంటే, వరదలు, తుఫాను వచ్చినపుడు ఏ మాదిరిగా అయితే నష్టపరిహారం చెల్లిస్తున్నారో, అదే విధంగా, ఈ రైతులకు కూడ చెల్లించాలి. అప్పుల్ని రీ-షెడ్యూల్ చేస్తామన్నారు . ఇంతవరకు చేయలేదు. అదే విధంగా ఇన్స్యూరెన్స్ గురించి కూడ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. కాబట్టి నేను కోరేది, ప్రభుత్వం వెంటనే రెతులకు నష్ట పరిహారం చెల్లించాలి. గతంలో ఈ వ్యవసాయ శాఖ మంత్రిగారికి వ్యవసాయం అంటే చాల ప్రేమ ఉండేది. ప్రభుత్వంలో చేరిన తరువాత అధికారుల మాటలే వింటున్నారు మంత్రిగారు.
ఉ.9.10

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు :- తమరి ద్వారా గౌ.సభ్యులకు మనవి చేసేది పంట నష్టం జరిగితే, నష్టపరిహారం ఇవ్వడం అనేది ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడ చేయడం లేదు. నష్ట పోయిన రైతులకు తిరిగి పంట వేసుకోవడానికి గాను సీడ్స్ అందించడం, కొన్ని సందర్భాల్లో ఎరువులు ఇవ్వడం చేస్తాం . రైతులకు నష్టపరిహారం చెల్లించే దాంట్లో పంటల బీమా పథకం మాత్రమే దానిని మీట్ కాగలదు. ఈ పథకం క్రింద ఎవరెవరు బీమా ప్రీమియం చెల్లించారో వారికి మాత్రమే నష్ట పరిహారం ఇవ్వడానికి కుదురుతుంది. ఆల్‌రెడీ క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంట్ చేశారు. అవన్నీ చివరి దశలో ఉన్నాయి. అనంతపురం జిల్లాలో పంట వేసిన రైతులతో సహా ఇతర జిల్లాల్లో కూడ ఇన్స్యూరెన్స్ క్లెయిమ్స్ తప్పనసరిగా వస్తాయి. గణనీయమైన మొత్తాల్లోనే వస్తాయని మాకు తెలిసిన ప్రాథమిక సమాచారం . రెండవది , ఇంతకు మీ ద్వారా తెలియపరిచినట్లుగా సీడ్ సబ్సిడీ ద్వారా మళ్లీ పంట వేసుకొనేందుకు రెతులకు సీడ్స్ అందించడం జరుగుతుంది.

## పారిశ్రామికరంగ అభివృద్ధికి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం

ప్రశ్న నెం. 240 (4091)

సర్వశ్రీ కె.కోటేశ్వరరావు(మధిర), ఎ.ప్రభాకరరెడ్డి(అల్లూరు), ఎన్.స్వామిదాస్(తిరువూరు) - ఉపాధికల్పన, ఐ.టి. ఆధారిత సర్వీసులు శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ)రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి పరచడానికి పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహాన్ని ఇవ్వడానికి ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన ఉందా?
ఆ)పారిశ్రామికవేత్తలకు ప్రత్యేకంగా మహిళలకు పూర్తి సహకారాన్ని కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్న విషయం వాస్తవమేనా?
ఇ) అయితే, పైన పేర్కొన్న ప్రతిపాదనను ఎప్పటి నుండి అమలు చేస్తారు ?

**ఉపాధికల్పన, ఐ.టి. ఆధారిత సర్వీసులు శాఖ మంత్రి (శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి ):-**

అ)అవునండీ

ఆ)అవునండీ

ఇ) ప్రభుత్వం అందించిన సహాయంతో ఆంధ్రప్రదేశ్ మహిళా పారిశ్రామికవేత్తల సంఘం (ఎఎల్ఇపి) హైదరాబాదు సమీపాన గాజులరామారం వద్ద పారిశ్రామిక పార్కును ఏర్పాటు చెసింది. ఈ తరహా పార్కు దేశంలో మొట్టమొదటిది. దీనిని ప్రత్యేకంగా మహిళలే అభివృద్ధిపరచి నిర్వహిస్తున్నారు.

శ్రీ కొండబాల కోటేశ్వరరావు : అధ్యక్షా, పారిశ్రామిక రంగాన్ని విస్తృతంగా అభివృద్ధి చేయడానికి విధానాలన్నింటిని సరళీకృతం చేయవలసిన అవసరం ఉంది. అందుకొరకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొంటున్నది. దాని వల్లే గతంలో అనేక ప్రెస్టేజియస్ ఇండస్ట్రీయల్ ఇనిస్టిట్యూషన్సను మన రాష్ట్రానికి రాబట్టుకోవడం జరిగింది. అట్లాగే ఇంకా ఎక్కువ తీసుకొనిరావడానికి ప్రభుత్వ పరంగా ఇంకా ఎటువంటి చర్యలు తీసుకొంటున్నారో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా పారిశ్రామిక రంగంలో మహిళల్ని ప్రోత్సహించడానికి ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తలకు తగినటువంటి ప్రోత్సాహాన్ని ఏ విధంగా ఇస్తున్నాం? విజయవాడలో వ్యవసాయోత్పత్తులకు సంబంధించినటువంటి ఒక ఇనిస్టిట్యూట్‌ను మహిళా పారిశ్రామిక వేత్తలు పెట్టడానికి సంసిద్ధంగా ఉన్నారని తెలిసింది. దాని కొరకు ప్రభుత్వ పరంగా మనం ఏ రకంగా ప్రోత్సాహం కల్పిస్తున్నామో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. అట్లాగే అకౌంట్స్ అండ్ ఆడిటింగ్ సమీక్ష చేసే విధానం కూడ అందులో ఉందా? ఉంటే ఏ మేర కు చేస్తున్నారో వివరాలు తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి :- అధ్యక్షా, 1995-96 సంవత్సరంలో 18 వేల కోట్ల రూపాయల వరకు పారిశ్రామిక రంగం నుండి రాష్ట్ర జిఎస్‌డిపికి అందించడం జరిగింది. Thirteen fold increase in industrial GSDP from around 13,000 crores from 1995 to 1996 . అదే విధంగా, 2000-01 సంవత్సరానికి గాను 1 లక్షా 70 వేల కోట్ల రూపాయల వరకు ఇండస్ట్రీయల్ జిఎస్‌డిపిని పెంచడం జరిగింది. జిఎస్‌డిపిని ఒక కాంట్రిబ్యూట్ ఫ్యాక్టర్‌గా పెట్టుకొని ముందుకు పోతున్నాం . 2001-02 సంవత్సరంలో ఇండస్ట్రీయల్ ఇన్‌వెస్ట్‌మెంట్ అట్రాక్షన్‌లో దేశంలోనే మన రాష్ట్రం మొట్టమొదటి స్థానంలో ఉంది. అదే విధంగా గౌ.సభ్యులు చెప్పినట్లుగా, విజయవాడలో ఒక పార్కు పెట్టే దానికి ముఖ్యంగా ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్, ఫుడ్ ప్రాసెసింగ్ పెట్టే దానికి 'అలిప్ '' అనే సంస్థ ముందుకు వచ్చింది. ఆ సంస్థ వారే స్వంతంగా 30 ఎకరాలు కొనుక్కొన్నారు. దాని ప్రక్కనే 10 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది. దానిని కూడ ఇవ్వమని కోరారు. దానిని కూడ ఇవ్వడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉంది. మొత్తం 40 ఎకరాల్లో వాళ్లు మ్యాంగో పల్ప్ కాని, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ కాని మహిళలు నిర్వహించుకొనే విధంగా కేంద్రప్రభుత్వానికి కూడ రికమెండ్ చేశాం . ఇప్పుడు ఇక్కడ గాజులరామారాం వద్ద కూడ 'అలిప్ ' సంస్థ వారు ఒక సంస్థను స్వంతంగా నిర్వహించుకుంటున్నారు. దాదాపు 31 ఎకరాల్లో 4 కోట్ల రూ.ల వ్యయం గల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను వాళ్లు కేంద్రం నుండి తెచ్చుకున్నారు. అట్లాగే 1 కోటి 25 లక్షల రూ. వ్యయంతో వాళ్లు కొంత డెవలప్ చేసుకున్నారు. ఆ విధంగా 2500 మంది మహిళా ఎంటర్‌ప్రీన్యుయర్స్‌కు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతున్నది.

శ్రీ ఎన్.స్వామిదాస్ :- మేడమ్ స్పీకర్, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ పెట్టుకొనేందుకు గాను ఎస్.సి., ఎస్.టి. ఎంటర్‌ప్రిన్యుయర్స్‌కు ప్రభుత్వం అనేక ఇన్సెంటివ్స్ ఇస్తున్నది. అయితే అందులో చాల యూనిట్స్ కాలక్రమేణా సిక్ అయిపోతున్నాయి. దానికి కారణం వారు ఉత్పత్తి చేసిన స్టాక్‌కు సరైన మార్కెటింగ్ లేకపోవడమే. కాబట్టి మార్క్‌ఫెడ్ వంటి ప్రభుత్వ సంస్థలు తమకు కావలసిన స్టాక్‌ను కొనుగోలు చేసే సందర్భంలో ఎస్.సి., ఎస్.టి వాళ్లు నిర్వహిస్తున్న స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ఉత్పత్తి చేసిన స్టాక్‌ను కొనుగోలు చేసేందుకు ఫస్ట్ ప్రయార్టి ఇచ్చే విధంగా ప్రభుత్వం రికమెండ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. గోపాల కృష్ణారెడ్డి :- స్వామిదాస్‌గారి సలహాను తప్పకుండా పాటిస్తాం . సిక్ అయిన యూనిట్స్ విషయానికి వస్తే, ఎస్.సి. ఎస్.టి. ఎంటర్‌ప్రెన్యూర్స్‌కు స్పెషల్ ఇన్సెంటివ్స్ ఇచ్చి రివైవల్ చేసే స్కీమ్ ఉంది. తప్పకుండా దాని ప్రకారం చేస్తాం .

## కల్లుగీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా

ప్రశ్న నెం . 241(4234)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్) , సున్నం రాజయ్య – మద్యనిషేధం, ఆబ్కారీ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) మరణించిన లేదా శారీరకంగా అంగవైకల్యం కలిగినట్టి కల్లు గీత కార్మికుల విషయంలో గత 4 సంవత్సరాల కాలంలో ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసినట్టి కేసులు ఎన్ని?
ఆ) ఇప్పటివరకు పెండింగులో ఉన్న కేసులెన్ని? వాటిని ఎప్పటిలోగా పరిష్కరిస్తారు?
ఇ) ప్రమాదం జరిగిన రోజునే 50 శాతం ఎక్స్‌గ్రే షియా చెల్లించడం జరుగుతుందని గతంలో ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీని అమలుపరచకపోవడానికి గల కారణమేమిటి ?
ఈ ) కల్లు గీత కారులు మరణించినపుడు 'ఆపద్బంధు '' పథకాన్ని వర్తింపచేయడంతోపాటు ఆబ్కారీ నిధుల నుండి ప్రభుత్వం అవసరమైన మొత్తాన్ని విడుదల చేస్తుందా?

**మద్యనిషేధం, ఆబ్కారీ శాఖ మంత్రి( శ్రీ టి. సీతారాం ):-**

అ) గత నాలుగు సంవత్సరాల్లో 1710 కేసులలో ఎక్స్‌గ్రేషియా నిమిత్తం రూ. 329.27 లక్షల మొత్తాన్ని పంపిణీ చేయడమయింది
ఆ) 1170 కేసులు పెండింగులో ఉన్నాయి. వాటిని సత్వరమే పరిష్కరించడం జరుగుతుంది.
ఇ) ప్రాధాన్యత ప్రాతిపదికన అన్ని పెండింగు కేసులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. కేసులన్నింటిని సత్వరమే పరిష్కరించడం జరుగుతుంది.
ఈ ) ప్రాధాన్యతా ప్రాతిపదికన ఎక్స్‌గ్రేషియాను చెల్లించడం కోసం సత్వరమే అవసరమైన నిధులను విడుదల చేయడం జరుగుతుంది.
ఉ.9.20

శ్రీ నోముల నర్సింహయ్య: మంత్రిగారు సమాధానం చెప్పినటువంటి 'ఎ, బి' ప్రశ్నలు కొంత రిలవెంట్‌గా ఉన్నప్పటికీ 'సి' ప్రశ్నకు సంబంధించి ప్రమాదం జరిగిన రోజునే 50% ఎక్స్‌గ్రేషియా చెల్లించటం జరుగుతోందని గతంలో ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీని అమలుపరచకపోటానికిగల కారణమేమిటని అడిగితే ప్రాధాన్యత ప్రాతిపదికన అన్ని పెండింగ్ కేసులను

పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవటం జరుగుతున్నదని, కేసులన్నింటినీ సత్వరమే పరిష్కరించటం జరుగుతున్నదని చెప్పారు. అలాగే 'డి' ప్రశ్నకు సంబంధించి కల్లుగీత కార్మికులు మరణించినప్పుడు 'ఆపద్బంధు' పథకాన్ని వర్తింపచేయటంతోపాటు ఆబ్కారీ నిధులనుండి ప్రభుత్వం అవసరమైన మొత్తాన్ని విడుదల చేస్తుందా అని అడిగితే దానికి సమాధానం ఏమని ఉన్నదంటే ప్రాధాన్యతా ప్రాతిపదికన ఎక్స్‌గ్రేషియాను చెల్లించటం కోసం సత్వరమే అవసరమైన నిధులను విడుదలచేయటం జరుగుతుందని లాజిక్‌గా చెప్పారు. ఈ రిలవెన్స్ ఎలా ఉందంటే ఆకలి అవుతోంది అన్నం పెట్టమంటే మీ ముఖాన బొట్టు మంచిగా లేదు, బొట్టు పెట్టుకోమన్నట్లు ఉన్నది. నాలుగు సంవత్సరాలనుండి 1710 కేసులు పెండింగ్‌లో ఉంటే 540 కేసులకు మాత్రమే డబ్బులు ఇచ్చారు. మిగిలిన కేసులకు ఎప్పటిలోగా ఇస్తారు? ఇంకొక సంవత్సరం పడుతుందా లేక నాలుగైదు సంవత్సరాలు పడుతుందా అనేది చెప్పండి. గీత కార్మికులు ప్రమాదవశాత్తు చెట్టుమీదనుండి పడి చనిపోవటంకాని, అంగవైకల్యం చెందటంకాని జరిగితే వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. గీత కార్మికులవల్ల ప్రతి సంవత్సరం ప్రభుత్వానికి రూ.98 కోట్ల ఆదాయం వస్తున్నది. కేటగారికల్‌గా ఎప్పటిలోగా ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తారో చెప్పమని అడుగుతున్నాను. పశ్చిమగోదావరి జిల్లాలో 120 మందికి ఎక్స్‌గ్రేషియా మంజూరుచేసినా డబ్బులు ఇవ్వలేదు. రాష్ట్రవ్యాప్తం గా చాలామంది ఆ రకంగా ఇబ్బందులుపడుతున్నారు. ఎప్పటిలోగా చెల్లిస్తారో దయచేసి సూటిగా సమాధానం చెప్పాలి.

శ్రీ టి. సీతారాం: అధ్యక్షా 'సి' ప్రశ్నకు సంబంధించి వారు క్లియర్‌గా అడిగారు. కొన్ని కారణాలవల్ల ఈ ఎక్స్‌గ్రేషియా చెల్లించటంలో ఆలస్యం జరిగిన మాట వాస్తవమే. అయితే ఇప్పుడు దానికి ఒక ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని చేస్తున్నాము. ఈ సెషన్‌లోనే ముఖ్యమంత్రిగారితో కూడా చర్చించటం జరిగింది. కల్లు గీతకు సంబంధించి సమగ్ర చట్టాన్ని తేవాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉన్నది. చెట్టు ఎక్కి చనిపోయినవారికిగాని, పాక్షికంగా అంగవైకల్యం ప్రాప్తించినవారికిగాని, పూర్తిగా అంగవైకల్యం ప్రాప్తించినవారికిగాని ఒక వెల్ఫేర్ ఫండ్‌నుండి డబ్బు ఇవ్వాలనే ఆలోచన ఉన్నది. పెండింగ్ కేసులు ఎన్ని ఉన్నాయన్నారు. పెండింగ్ కేసులకు సబంధించి సుమారు రూ.362.12 లక్షలు అవసరం ఉన్నది. మే నెలాఖరుకు ఈ కేసులన్నింటికీ ప్రభుత్వం డబ్బు రిలీజ్ చేయటానికి సిద్ధంగా ఉన్నది. ఆల్‌రెడీ డెత్ కేసుల విషయం పరిష్కారం చేయటం కోసం పాక్షికంగా డబ్బులు విడుదలచేయటం జరిగింది. సుమారు రూ.52 లక్షలు డబ్బు విడుదలచేస్తున్నాము. అలాగే రెండవ ఫేజ్‌లో మిగిలినది మే నెలాఖరునాటి కి అందరికీ ఎక్స్‌గ్రేషియా చెల్లించటం జరుగుతుందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. మరికొన్ని జిల్లాల్లో విచారణలో కొన్ని వున్నాయి. అందులో కూడా చనిపోయినవారు, పాక్షికంగా మరియు పూర్తిగా అంగవైకల్యం చెందినవారు కూడా ఉన్నారు. దానికి సంబంధించి రూ.261.26 లక్షల మొత్తం ఇవ్వవలసిన అవసరం ఉన్నది. 'ఆపద్బంధు ' పథకం క్రింద ఎన్ని కేసులకు ఇచ్చారని అడిగారు. ఆ పథం క్రింద కరీంనగర్ జిల్లాలో 15 కేసులకు లక్ష రూపాయల చొప్పున మొత్తం డబ్బులు ఇవ్వటం జరిగింది. ఈ ఎక్స్‌గ్రేషియాకు సంబంధించి ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌వారి జి.ఒ. ఒకటి స్పష్టంగా ఉన్నది. ఈ జి.ఒ.ను బేస్ చేసుకుని ఇవ్వమని వివిధ రాజకీయపార్టీలు మొన్న సమావేశంలో మాట్లాడినప్పుడు చెప్పారు. 'ఆపద్బంధు'ను జనరలైజ్ చేసి ఇస్తున్నారని, ఎమ్.ఆర్.ఒ.ద్వారాగాని, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ద్వారాగాని అలాగే పోలీస్ డిపార్ట్‌మెంట్‌నుండి డిఫరెంట్ ఎంక్వయిరీస్ వస్తున్నాయి, దానివల్ల టైమ్ పడుతుందని, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ ద్వారా దర్యాప్తు జరిపి ఆ కేసులు పరిష్కరిస్తే సరిపోతుంది. ఆ జి.ఒ.ను బేస్ చేసుకుని ఇవ్వమని వారు అడుగుతున్న అంశం కూడా పరిశీలిస్తాను. ఇప్పుడు రూ.50,000 ఇస్తున్నాము. సభ్యులు లక్ష రూపాయలు రికమండ్ చేశారు. అది ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. సాధ్యా, సాధ్యాలను ఆలోచించి చేస్తామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఇంతకుముందు మీరు చెప్పిన జి.ఒ.నెం.851, 1994 సంవత్సరానికి సంబంధించినదేనా? సోషల్ సెక్యూరిటి స్కీమ్ అని ఆ జి.ఒ.లో చెప్పారు. అది, ఇప్పుడు మీరు చెప్పినది ఒకటేనా? ఎంతమంది ఇప్పటివరకు ఆ స్కీమ్‌లో లబ్దిపొందారు? వెల్ఫేర్ కంట్రిబ్యూషన్ ద్వారా ఎంత ఇచ్చారు? ఎన్.బి.ఎఫ్.డి. కార్పొరేషన్‌నుండి మన రాష్ట్రానికి రూ.5 కోట్లు ఇచ్చిన విషయం వాస్తవమేనా? దానికి స్టేట్ షేర్ 10% ఇవ్వనందున 12% పీనల్ ఇంట్రెస్ట్ కట్టాలనే విషయం

వాస్తవమేనా? కేంద్రప్రభుత్వం ఇచ్చిన డబ్బు వాడుకుంటారా, లేదా? పీనల్ ఇంట్రెస్ట్ కడతారా?

శ్రీ నోముల నర్సింహ య్య: అధ్యక్షా, 'ఆపద్బంధు ' పథకానికి సంబంధించి 40 కేసుల విషయంలో టైమ్ అయిపోయిందని వారు యాక్సెప్ట్ చేయలేదు. వాస్తవంగా ఈ 40 కేసులు చెట్టు మీదనుండి పడి చనిపోయినవారు. 'ఆపద్బంధు' పథకానికి టైమ్ లిమిట్ ఉన్నది. దానిని ఏరకంగా కాంపెన్‌సేట్ చేస్తారు? ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. చెట్టుమీదనుండి పడగానే 50% ఎక్స్‌గ్రేషియా స్పాట్‌లో చెల్లిస్తామని వారు వాగ్దానం చేశారు. శ్రీ టి. సీతారాం: ఇంద్రసేనారెడ్డిగారు ఎన్.బి.ఎఫ్.డి. కార్పొరేషన్‌గురించి అడిగారు. రూ.5 కోట్లు కాదు, రూ.12 కోట్లు పైచిలుకు గత సంవత్సరం ముందు వచ్చింది. అందులో ఖర్చుపెట్టగా ఇంకా రూ.4 కోట్లు మిగిలింది. ఈ సంవత్సరం ఒక కోటి రూపాయలు అయితే, మొత్తం రూ.5 కోట్లు అవుతుంది. కమిషన్ పేమెంట్ అనేది రెండున్నర శాతం. అందులో నుండి ఇక్కడ మనం టాడీ కార్పొరేషన్‌కు మొత్తం కడితే విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినప్పుడు , దానికి సంబంధించి ఈ విషయాన్ని మొన్ననే ముఖ్యమంత్రిగారితో చర్చించటం జరిగింది. టాడీ ఏరియాలోనే కాకుండా ఎన్.బి.ఎఫ్.డి. ఇచ్చిన దేనికి కూడా కౌంటర్ గ్యారంటీ ప్రభుత్వం ఉండదు. ఈ కమిషన్, పీనల్ ఇంట్రెస్ట్ చెల్లించకున్నప్పటికీ వారు ముందుకు వచ్చి ఇవ్వటం జరిగింది. ఆ పద్ధతిలో ఆలోచించమని ముఖ్యమంత్రిగారిని మేము రిక్వెస్ట్ చేశాము. వారు కూడా దీనికి సంబంధించి రెండు, మూడు రోజుల్లో ఆదేశాలు ఇస్తామని ఒక సమావేశం ఏర్పాటుచేసి చెప్పారు. మొత్తం రూ.5 కోట్లు కేంద్రప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి దీన్ని వినియోగంలోకి తీసుకురావటానికి ప్రయత్నాలు చేస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహ య్య: అధ్యక్షా, 'ఆపద్బంధు ' పథకానికి సంబంధించి 40 కేసుల విషయంలో టైమ్ అయిపోయిందని వారు యాక్సెప్ట్ చేయలేదు. వాస్తవంగా ఈ 40 కేసులు చెట్టు మీదనుండి పడి చనిపోయినవారు. 'ఆపద్బంధు' పథకానికి టైమ్ లిమిట్ ఉన్నది. దానిని ఏరకంగా కాంపెన్‌సేట్ చేస్తారు? ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. చెట్టుమీదనుండి పడగానే 50% ఎక్స్‌గ్రేషియా స్పాట్‌లో చెల్లిస్తామని వారు వాగ్దానం చేశారు. శ్రీ టి. సీతారాం: ఇంద్రసేనారెడ్డిగారు ఎన్.బి.ఎఫ్.డి. కార్పొరేషన్‌గురించి అడిగారు. రూ.5 కోట్లు కాదు, రూ.12 కోట్లు పైచిలుకు గత సంవత్సరం ముందు వచ్చింది. అందులో ఖర్చుపెట్టగా ఇంకా రూ.4 కోట్లు మిగిలింది. ఈ సంవత్సరం ఒక కోటి రూపాయలు అయితే, మొత్తం రూ.5 కోట్లు అవుతుంది. కమిషన్ పేమెంట్ అనేది రెండున్నర శాతం. అందులో నుండి ఇక్కడ మనం టాడీ కార్పొరేషన్‌కు మొత్తం కడితే విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినప్పుడు , దానికి సంబంధించి ఈ విషయాన్ని మొన్ననే ముఖ్యమంత్రిగారితో చర్చించటం జరిగింది. టాడీ ఏరియాలోనే కాకుండా ఎన్.బి.ఎఫ్.డి. ఇచ్చిన దేనికి కూడా కౌంటర్ గ్యారంటీ ప్రభుత్వం ఉండదు. ఈ కమిషన్, పీనల్ ఇంట్రెస్ట్ చెల్లించకున్నప్పటికీ వారు ముందుకు వచ్చి ఇవ్వటం జరిగింది. ఆ పద్ధతిలో ఆలోచించమని ముఖ్యమంత్రిగారిని మేము రిక్వెస్ట్ చేశాము. వారు కూడా దీనికి సంబంధించి రెండు, మూడు రోజుల్లో ఆదేశాలు ఇస్తామని ఒక సమావేశం ఏర్పాటుచేసి చెప్పారు. మొత్తం రూ.5 కోట్లు కేంద్రప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి దీన్ని వినియోగంలోకి తీసుకురావటానికి ప్రయత్నాలు చేస్తున్నాము.

శ్రీ టి. సీతారాం: ఇంద్రసేనారెడ్డిగారు ఎన్.బి.ఎఫ్.డి. కార్పొరేషన్‌గురించి అడిగారు. రూ.5 కోట్లు కాదు, రూ.12 కోట్లు పైచిలుకు గత సంవత్సరం ముందు వచ్చింది. అందులో ఖర్చుపెట్టగా ఇంకా రూ.4 కోట్లు మిగిలింది. ఈ సంవత్సరం ఒక కోటి రూపాయలు అయితే, మొత్తం రూ.5 కోట్లు అవుతుంది. కమిషన్ పేమెంట్ అనేది రెండున్నర శాతం. అందులో నుండి ఇక్కడ మనం టాడీ కార్పొరేషన్‌కు మొత్తం కడితే విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినప్పుడు , దానికి సంబంధించి ఈ విషయాన్ని మొన్ననే ముఖ్యమంత్రిగారితో చర్చించటం జరిగింది. టాడీ ఏరియాలోనే కాకుండా ఎన్.బి.ఎఫ్.డి. ఇచ్చిన దేనికి కూడా కౌంటర్ గ్యారంటీ ప్రభుత్వం ఉండదు. ఈ కమిషన్, పీనల్ ఇంట్రెస్ట్ చెల్లించకున్నప్పటికీ వారు ముందుకు వచ్చి ఇవ్వటం జరిగింది. ఆ పద్ధతిలో ఆలోచించమని ముఖ్యమంత్రిగారిని మేము రిక్వెస్ట్ చేశాము. వారు కూడా దీనికి సంబంధించి రెండు, మూడు రోజుల్లో ఆదేశాలు ఇస్తామని ఒక సమావేశం ఏర్పాటుచేసి చెప్పారు. మొత్తం రూ.5 కోట్లు కేంద్రప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి దీన్ని వినియోగంలోకి తీసుకురావటానికి ప్రయత్నాలు చేస్తున్నాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: రూ.5 కోట్లు కాదు, మీరు ఇవ్వవలసినది రూ.50,000 మాత్రమే.

శ్రీ టి. సీతారాం: రూ.5 కోట్లకు సంబంధించి మ్యాచింగ్ గ్రాంట్ ప్రభుత్వం ఇవ్వటానికి సుముఖత వ్యక్తంచేస్తున్నది. కౌంటర్ గ్యారంటీ గురించి అడిగారు. కమిషన్ 2% కట్టవలసి ఉన్నది. కార్పొరేషన్ ప్రభుత్వానికి కట్టాలి. మిగిలిన మొత్తం దగ్గరలేకుంటే కౌంటర్ గ్యారంటీ ఉన్నది కాబట్టి, కొన్ని పద్ధతులు ఉన్నాయి కాబట్టి, దానిని ఎగ్జంప్ట్ చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రిగారి దృష్టిలో ఉన్నది. ఈ రెండు, మూడు రోజుల్లో దీనిపై ఒక సమావేశం ఏర్పాటుచేయటానికి ముఖ్యమంత్రిగారు అంగీకరించారు. కాబట్టి తప్పనిసరిగా దీనిపై చర్యలు తీసుకుంటాము. జి.ఒ.ఎమ్.ఎస్.నెం.840 కరెక్టే. దానిప్రకారం మనం ఇప్పుడు ఎక్స్‌గ్రేషియాకు సంబంధించిన అన్ని చర్యలూ టేకప్ చేస్తున్నాము. 40 కేసుల విషయంలో టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ నరసింహయ్యగారు అడిగారు. అనుబంధ ప్రశ్నలు వేశారు. దానికి సంబంధించిన వివరాలు తెప్పించుకుంటాను. దానికి సపరేట్‌గా తెప్పించుకుంటాము. ఆ చనిపోయిన 40 మంది కేసులను కన్సిడర్ చేయటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. వెల్ఫేర్‌కు సంబంధించి ప్రత్యేకమైన నిధులు పెట్టాలని అనుకుంటున్నాము. చనిపోయిన వారం రోజుల లోపలే డబ్బు రిలీజ్ చేయటానికిగాను శాశ్వత ప్రాతిపదికన దీనిని పరిష్కరించాలనే ఆలోచనతో ఒక వెల్ఫేర్ ఫండ్ పెట్టాలని ఆలోచిస్తున్నాము. ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చినట్లు ఈ సమగ్ర చట్టాన్ని తీసుకురావటానికి ప్రభుత్వం అన్ని సన్నాహాలు చేస్తున్నది. భవిష్యత్తులో ఎలాంటి లాప్సెస్ లేకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన చర్యలతో చట్టాన్ని తేవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

ఉ.9.30

## సాగునీటికోసం చెరువుల నిర్మాణం

ప్రశ్న సంఖ్య. 242 (3930)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల)– గౌరవనీయులైన చిన్నతరహా సాగునీటిశాఖామంత్రిగారు, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలోని చెరువులద్వారా వేలాది గ్రామాలలోని వ్యవసాయ భూములకు సాగునీటి సదుపాయం కల్పిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) సాధ్యమైనచోట గ్రామాలకు ప్రయోజనం కల్పించడానికి క్రొత్త చెరువులను నిర్మించడానికి ఏదేని ప్రణాళికను రూపొందిస్తున్నారా?

ఇ) అయితే, సదరు ప్రణాళిక వివరాలు ఏమిటి? ఈ చెరువుల క్రింద సాగుచేసే భూమి విస్తీర్ణం ఎంత?

**చిన్నతరహా సాగునీటిశాఖామంత్రి (శ్రీ కె.ఇ. ప్రభాకర్):**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) వివిధ కార్యక్రమాల క్రింద 62,600 ఎకరాలకు సాగునీటి సామర్థ్యాన్ని కల్పించడానికి రూ.149 కోట్ల ఖర్చుతో భవిష్యత్తు ప్రణాళిక కోసం 244 పథకాలను గుర్తించడమయినది.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: అధ్యక్షా, వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి మనం ప్రాజెక్ట్‌లు కడుతున్నాము, మంచిదే. వాటిక్రింద ఎన్ని లక్షల ఎకరాలు సాగులోకి వచ్చినా ఒక నిర్దిష్ట ప్రాంతానికి మాత్రమే పరిమితమై ఉంటుంది. ప్రాజెక్ట్‌ల నిర్మాణం తరువాత దానికి సంబంధించిన అధికారుల జీతభత్యాలకు, మెయింటెనెన్స్‌కు ప్రతి సంవత్సరం కొన్ని కోట్ల రూపాయలు ఖర్చవుతున్నాయి. అదే చెరువులైతే చెరువులున్న ప్రతి గ్రామం ఎంతో సస్యశ్యామలంగా ఉంటుంది. చాలా తక్కువ నిర్మాణ ఖర్చుతో వందల ఎకరాలు సాగులోకి వస్తాయి. మెయింటెనెన్స్ కూడా చాలా మైనర్‌గానే ఉంటుందని చెప్పవచ్చు. కొన్ని సంవత్సరాలపాటు మెయింటెనెన్స్ ఉండదని కూడా చెప్పవచ్చు. గ్రామీణ ప్రాంతాల రైతుల ఆర్థిక స్థితిగతులు, జీవన ప్రమాణాన్ని పెంచే ఈ విషయాన్ని ప్రభుత్వం గమనించిందా? రాష్ట్రంలో మొత్తం మేజర్ ఇరిగేషన్ ట్యాంక్స్ ఎన్ని ఉన్నాయి? వీటిలో పురాతనమైనవి ఎన్ని? క్రొత్తగా నిర్మించినవి ఎన్ని? ఈ మైనర్ ఇరిగేషన్ ట్యాంక్‌ల క్రింద ఎన్ని ఎకరాల పొలం సాగులోకి వస్తుంది. బాగా ఈల్డ్ ఉన్నచోట చెరువుల సామర్థ్యాన్ని పెంచి ఇంకా ఎక్కువ ఆయకట్టు అభివృద్ధి చేయటానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు చేపడుతుందా? అలాగే అవకాశం ఉన్న ప్రతిచోట చెక్‌డ్యామ్స్, మైనర్ ఇరిగేషన్ ట్యాంక్స్, పర్క్యులేషన్ ట్యాంక్స్ నిర్మించటానికి రాష్ట్రం అంతటా సర్వేలు నిర్వహించారా? కర్నూలు జిల్లాలో ఎక్కడైనా క్రొత్తగా చెరువులు నిర్మాణం చేపట్టటానికి ప్రభుత్వం ఏమైనా యోచిస్తున్నదా?

శ్రీ కె.ఇ. ప్రభాకర్: గౌరవసభ్యులు రాష్ట్రంలో ఎన్ని చెరువులు ఉన్నాయి, వాటి క్రింద ఆయకట్టు ఎంత ఉందని అడగటం జరిగింది. ఈ రాష్ట్రంలో 11,205 చెరువులు ఉన్నాయి. వాటిలో ఎత్తిపోతలు, ఆనకట్టలు, వరద కాలువల మొత్తం కలిపి అన్ని ఉన్నాయి. వీటి క్రింద 30,22,500 ఎకరాల ఆయకట్టు సాగవుతుంది. అంతేకాకుండా వీటికి 495 టి.ఎం.సిల. నీరు వాడటం కూడా జరుగుతున్నది. ఆయకట్టు సామర్థ్యం పెంచే ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా అని అడగటం జరిగింది. 11,205 ట్యాంక్స్‌లో 4,748 ట్యాంక్‌లు ఎ.పి.ఇ.ఆర్.సి. ప్రోగ్రామ్ క్రింద తీసుకోవటం జరిగింది. వీటికి రూ.220 కోట్లు ఖర్చుపెట్టి ఇప్పటికి 3,95,000 ఎకరాల గ్యాప్ ఆయకట్టును స్థిరీకరించటం జరిగింది. క్రొత్తవి ఏమైనా ఉన్నాయా అని అడగటం జరిగింది. మా డిపార్ట్‌మెంట్ క్రింద ఇప్పటికే రూ.149 కోట్ల అంచనాలతో 244 పథకాలు ప్రతిపాదించటం జరిగింది. వీటి క్రింద 62,600 ఎకరాల క్రొత్త ఆయకట్టును తీసుకురావాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నది. ఒక ప్రణాళిక కూడా సిద్ధంచేశాము. వీటికి 3.62 టి.ఎం.సి.ల జల వినియోగం అవసరమవుతుందని మనవిచేస్తున్నాను. అంతేకాకుండా రీజియన్‌వైజ్‌గా ఆంధ్ర ప్రాంతంలో 49, రాయలసీమ ప్రాంతంలో 26, తెలంగాణా ప్రాంతంలో 169 పథకాలు ప్రభుత్వం ప్రతిపాదించటం జరిగింది. కర్నూలులో 7 క్రొత్త స్కీమ్స్ ప్రపోజ్ చేయటం జరిగింది.

## పాపాగ్ని నది కాలువను మెరుగుపరచుట

ప్రశ్న సంఖ్య.243 (4662)

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (నల్లమడ)- గౌరవనీయులైన చిన్నతరహా సాగునీటిశాఖామంత్రిగారు, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) అనంతపురం జిల్లాలో అనేకమంది రైతులు పాపాగ్ని నది కాలువల (నాలాల) ద్వారా సాగునీటి సదుపాయాన్ని పొందుతున్న విషయం వాస్తవమేనా?

ఆ) ఆ కాలువలను మెరుగుపరచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

శ్రీ కె.ఇ. ప్రభాకర్:

అ) అవునండీ.

ఆ) సాగునీటి శాఖ నదీ కాలువలను నిర్వహించటంలేదు. అయితే, ఒక పని అంటే తనకల్ మండలం, గుర్రంబైలు గ్రామంవద్ద పాపాగ్ని నదిపై ఆనకట్ట పునిర్నిర్మాణాన్ని రూ.1.80 లక్షల వ్యయంతో పనికి ఆహార పథకం క్రింద చేపట్టడమయినది. ఈ పని జరుగుతున్నది.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: ఈ ప్రశ్న మైనర్ ఇరిగేషన్‌శాఖామంత్రితోపాటు పంచాయితీరాజ్‌శాఖామంత్రిగారికి కూడా సంబంధించింది. పాపాగ్ని నదీ పరీవాహక ప్రాంతంలో జిల్లా కలెక్టర్ సోమేశ్వర్ కుమార్ స్వయంగా పర్యటించి 15 నాలాలు, 25 ట్యాంక్‌లు రిపెయిర్‌కే కాకుండా రూ.1.03 కోట్ల నాబార్డ్ ఎయిడ్ క్రింద ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిన విషయం వాస్తవమేనా? ఈ ప్రతిపాదనతో 1200 ఎకరాలకు అదనంగా సాగునీరు వస్తుంది కాబట్టి ఈ ప్రభుత్వం ఎప్పటిలోగా ఈ ప్రతిపాదన మీద చర్యలు తీసుకుంటుంది? పాపాగ్ని నదికి అడ్డంగా సి.జి. ప్రాజెక్ట్ నిర్మాణం ఉన్నది. సి.జి. ప్రాజెక్ట్ లీకేజ్‌వల్ల కొన్ని నీళ్ల దుర్వినియోగం అవుతుంది. రైతులకు తగినంతగా సాగునీరు అందటంలేదు. ఈ గేట్ల రిపెయిర్‌కు 40 ప్రతిపాదనలు పంపించారు. అవి ఏ దశలో ఉన్నాయి? ప్రభుత్వం ఎప్పటిలోగా చర్యలు తీసుకుంటుంది? పాపాగ్ని నదిపైన నడుమువద్ద ఒక లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఉన్నది. యంత్ర సామగ్రి తగినంతగా ఉన్నది. అయినా నిరుపయోగంగా ఉన్నది. దీనివల్ల ఎన్నో వేల ఎకరాల్లో పంటలు పండే అవకాశం ఉన్నది. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ తిరిగి ప్రతిపాదిస్తారా? గౌరవ ముఖ్యమంత్రిగారు అనంతపురం జిల్లాపై అభిమానంతో రూ.383 కోట్లతో ఒక ప్యాకేజ్ ప్రకటించారు. దీనిలో నీరు-మీరు కార్యక్రమానికి ప్రాధాన్యత ఇచ్చారు. ఈ నీరు-మీరు కార్యక్రమం క్రింద చెక్‌డ్యాంలు, పర్క్యులేషన్ ట్యాంక్‌లు క్రొత్తగా ఆనకట్టలు కట్టి అనంతపురం జిల్లాలో భూగర్భ జలాలు పెంచే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉన్నదా? పాపాగ్ని ఉపనదులైన సోమావతి, వందమానేరులపై నాలాలు నిర్మించి రైతులకు అదనంగా సాగునీరు ఇచ్చే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నదా? వీటికి సంబంధించి ఇద్దరు మంత్రులు సమాధానం ఇవ్వవలసినదిగా కోరుతున్నాను.

ఉ. 9.40

శ్రీ కె.ఇ. ప్రభాకర్ :- అధ్యక్షా, నా డిపార్టుమెంటుకి సంబంధించినంత వరకూ చెబుతాను. వారు చెప్పిన రిజర్వాయరు కింద గేటు కింద రూ.2 లక్షలకు ప్రపోజల్సు పంపడం జరిగిందని గౌరవ సభ్యులు చెబుతున్నారు. ఏపిఆర్‌సి ప్రోగ్రాములో దీనిని తీసుకుంటాము. రూ.40 లక్షలు సరిపోతాయా లేదా అనేది పరిశీలించి, ఆ పనిని చేపట్టడం జరుగుతుంది. పాపాగ్ని బేసిన్‌లో రూ.103 లక్షలతో ఒక ప్రపోజల్ నీరు-మీరు ప్రోగ్రాము కింద ఆర్‌ఐడిఎఫ్ 7 కింద తీసుకోవడం జరిగింది. ఇది పంచాయతీరాజ్ మంత్రి గారికి సంబంధించింది.

## విజయనగరం జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో లో-వోల్టేజ్ సమస్యలు

ప్రశ్న నెం.244 (4167)

శ్రీ గద్దె బాబూరావు(చీపురుపల్లి) - గౌరవనీయులైన ఇంధనం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. విజయనగరం జిల్లా, పార్వతీపురం డివిజనులోని గిరిజన ప్రాంతాలు 'లోవోల్టేజి' సమస్యను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా?
ఆ. అయితే, ఈ 'లోవోల్టేజి' సమస్యను ఎప్పటిలోగా పరిష్కరిస్తారు?

**ఇంధనం శాఖా మంత్రి (శ్రీ కె. సుబ్బారాయుడు) ః**

అ.ఆ. అవునండీ. 19.2.2002 తేదీ నుండి మామూలు పరిస్థితిని పునరుద్ధరించడమయింది.

శ్రీ ఆర్.పి. భాంజ్‌దేవ్ ః- అధ్యక్షా, మంత్రి గారు చెప్పిన సమాధానం వాస్తవం కాదు. ఈ రోజు ప్రభుత్వం ప్రత్యేకమైన స్కీము తీసుకుని గ్రామాలకు కరెంటు సదుపాయం కల్పించాలి మా జిల్లాలో గిరిజన ప్రాంతాలైన పాచిపెంట, మక్కువ, తామరాడ, కొమరాడ, కురుపాం మండలాలలో సబ్ స్టేషన్సు లేక, పక్కనున్న మండలాలకు కరెంటు సప్లయి కావడం వల్ల మాకు లోవోల్టేజి ప్రాబ్లెం ఎక్కువ గా ఉంది. సాలూరు మండలంలో సబ్‌స్టేషను మంజూరు అయినప్పటికీ ఒకటే ఫీడర్ ఛానల్ ఉండటం వల్ల రెండవది లేకపోవడం వల్ల అనేక గిరిజన గ్రామాలలో లోవోల్టేజి ప్రాబ్లెంతో బాధ పడుతున్నారు. ఎస్.కోట పరిధిలో గిరిజన గ్రామాలు అయిన ముసిడిపల్లి వంటి చోట్ల లోవోల్టేజి సమస్యతో బాధపడుతున్నారు. మంత్రి గారిని కోరేది, మండల్ హెడ్‌క్వార్టర్సులో 33/11 కెవి సబ్‌స్టేషన్సు గాని, 100 కెవి ట్రాన్స్‌ఫార్మర్సు గాని పెట్టి, లోవోల్టేజి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు ః- అధ్యక్షా,గౌరవ సభ్యులు కోరినట్లు కురుపాంలో ఒక సబ్ స్టేషను శాంక్షను చేశాము. త్వరలోనే దానిని పూర్తి చేస్తాము. అదే విధంగా విజయనగరం జిల్లాలో 10 శాంక్షను చేయడం జరిగింది. అక్కడ కూడా లోవోల్టేజీ లేకుండా శాశ్వత పరిష్కారం గా ఏర్పాటు చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

## కేంద్ర-రాష్ట్ర ప్రాయోజిత పథకాలకు గ్రాంట్లు

ప్రశ్న నెం .245(4256)

సర్వశ్రీ జి. చిన్నారెడ్డి(వనపర్తి), బాజిరెడ్డి గోవర్ధన్(ఆర్మూర్), యూనిస్ సుల్తాన్(ఖమ్మం), ఎన్.వరదరాజులురెడ్డి - గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. వ్యవసాయ రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రతిపాదిత పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్లను విడుదల చేయడం లేదనే విషయం వాస్తవమేనా? కేంద్ర ప్రభుత్వం ఇవ్వవలసినట్టి చాలా మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోల్పోతున్న విషయం వాస్తవమేనా?
ఆ. అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి? ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న సరిదిద్దే చర్యలు ఏమిటి?

**శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు ః**

అ. లేదండీ. కేంద్ర ప్రభుత్వం నుండి అందిన కేంద్ర వాటా విడుదలల ప్రకారం వ్యవసాయ రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రతిపాదిత పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్లను విడుదల చేస్తున్నది.
ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. జి. చిన్నారెడ్డి :- అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వ సహాయంతో ఈ రాష్ట్రంలో అమలవుతున్న వివిధ వ్యవసాయ స్కీముల వివరాలు తెలియజేయాల్సిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ఇందులో నూటికి నూరు శాతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న స్కీమ్సు ఎన్ని? 75 శాతం, 25 శాతంతో అమలవుతున్న స్కీమ్సు ఎన్ని? 90 శాతం, 10 శాతంతో స్కీమ్సు ఎన్ని? 50 : 50 శాతం అమలు కాబడుతున్న స్కీమ్సు ఎన్ని?

ఈ విధంగా ఈ సంవత్సరం, పోయిన సంవత్సరం 1999-2000, 2000-2001, 2001-2002 ఈ 3 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుంచి ఎంత డబ్బు రిలీజు అయింది? ఎంతడబ్బు రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి ఇవ్వడం జరిగింది? అదే విధంగా ఈ సంవత్సరం 2002-2003లో కేంద్రం నుంచి ఎంత డబ్బు వస్తుందని అంచనా వేయడం జరిగింది? దానికి రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ ఇవ్వబోతోందా? దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు :- అధ్యక్షా, మన రాష్ట్ర వ్యవసాయ శాఖ 10 సెంట్రల్ సెక్టార్ స్కీమ్సు, 7 సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్సును అమలు చేస్తోంది. ఇందులో 75 – 25 శాతం చొప్పున ఇంటిగ్రేటెడ్ సిరీల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఇన్ రైస్ బేస్డ్ ఏరియాస్, నేషనల్ పల్సెస్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్, ఇంటెన్సివ్ కాటన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం, నేషనల్ ఆయిల్ సీడ్స్ ప్రొడక్షన్ ప్రోగ్రాం, ఇంటిగ్రేటెడ్ సిరీల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఫర్ ఫోర్స్ సిరీస్, ఆగ్జిలరేటెడ్ మేజ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం అమలు జరుగుతున్నాయి.

అట్లాగే, సెంట్రల్ సెక్టార్ స్కీమ్సులో కమ్యూనిటీ నర్సరీస్ ఫర్ ఎక్స్‌పాండెడ్ రైస్ మిలెట్స్, స్పెషల్ మిలెట్స్, మినీ కిట్స్, ఇంటెన్సివ్ కల్టివేషన్ ఆఫ్ మేజ్ అండ్ మిలెట్స్ డెమానిస్ట్రేషన్ ఇన్ ఎస్‌సి, ఎస్‌టి ఏరియాస్, స్పెషల్ మెస్టా డెవలప్‌మెంట్ ప్రోగ్రాం, ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం, ప్రమోషన్ ఆఫ్ అగ్రికల్చరల్ మెకనైజేషన్ టు స్మాల్ సెక్టార్స్, నేషనల్ వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఫర్ రెయిన్ ఫైడ్ ఏరియాస్ అమలు అవుతున్నాయి.

అట్లాగే, 100 శాతం గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో సాయిల్ అండ్ వాటర్ కన్సర్వేషన్ ప్రోగ్రాం, స్ట్రెంగ్దెనింగ్ ఆఫ్ సాయిల్ టెస్టింగ్ లేబరేటరీస్, మైక్రో న్యూట్రియెంట్ టెస్టింగ్ ఫెసిలిటీ, స్ట్రెంగ్దెనింగ్ ఆఫ్ స్టేట్ హేండ్ యూజ్డ్ బోర్ ప్రోగ్రాం, 50 పర్సంట్ గ్రాంట్ 50 పర్సంట్ లోన్, సాయిల్ కన్సర్వేషన్ వర్క్సు ఇన్ అదర్ ఏరియాస్ ఇన్ కేచ్‌మెంట్ ఆఫ్ రివర్ వ్యాలీ ప్రాజెక్ట్స్ మోర్ దేన్ 50 పర్సంట్ లోన్ అమలు అవుతున్నాయి.

వీటిలో ఇటీవల కాలంలో లేటెస్టుగా కొన్ని స్కీమ్సు మన స్టేట్ గవర్నమెంట్ వర్కు ప్లానులో మెర్జి చేయడం జరిగింది. అట్లాగే వాటర్ కన్సర్వేషన్ కింద వాటర్ షెడ్ ప్రోగ్రామ్స్ ఇన్ రూరల్ డెవలప్‌మెంట్ వరకూ మార్పు చేయడం జరిగింది. మన రాష్ట్రానికి సంబంధించి సెంట్రల్ గవర్నమెంటుకు పంపించి, వాటికి మెర్జింగ్ అండ్ రిలీజ్ చేస్తూ ఆ నిధులు సద్వినియోగం చేసుకుంటున్నాము.

ఉదాహరణకు, 1999-2000 సంవత్సరానికి సెంట్రల్ గవర్నమెంటు నుంచి రూ.40 కోట్ల 24 లక్షలు రిలీజు చేశారు. అట్లాగే దానికి మ్యాచింగ్ మన స్టేట్ షేర్ రూ.655.26 లక్షలు రిలీజు చేయాలి. మొత్తం రూ.46 కోట్ల 79 లక్షల. ఈ మొత్తం లో స్టేట్ గవర్నమెంట్ ఆ సంవత్సరంలో రూ.44 కోట్ల 89.92 లక్షలు రిలీజు చేశాము. అట్లాగే స్టేట్ షేర్ రూ.9 కోట్ల 62 లక్షల 47 వేలు రిలీజు చేశాము. అంటే టోటల్‌గా రూ.54 కోట్ల 48 లక్షలు స్టేట్ గవర్నమెంటు రిలీజు చేసింది. అట్లాగే 2000-01 లో రూ.34కోట్ల 24 లక్షలు సెంట్రల్ గవర్నమెంటు రిలీజు చేసింది. స్టేట్ షేరు రూ.613 లక్షలు రిలీజు చేయాలి. మొత్తం రూ.40

కోట్ల 37 లక్షలకు స్టేట్ గవర్నమెంటు పక్షంగా సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చింది, మన స్టేట్ గవర్నమెంటు రెండూ కలిపి రూ.39 కోట్ల 69 లక్షలు రిలీజు చేశాము.

అట్లాగే 2001-02 లో రూ.31 కోట్ల 72 లక్షలు సెంట్రల్ గవర్నమెంటు రిలీజు చేసింది. రూ.5 కోట్ల 47 లక్షలు స్టేట్ గవర్నమెంటు మ్యాచింగ్ గా రిలీజు చేయాలి. మొత్తం రూ.37 కోట్ల 25 లక్షలకు మనం సెంట్రల్ గవర్నమెంటుకి రూ.26 కోట్ల 84 లక్షలు రిలీజు చేశాము. అట్లాగే రూ.5 కోట్ల 7 లక్షల స్టేట్ గవర్నమెంటు షేర్ రిలీజు చేశాము. దాదాపు మొత్తం రూ.31.91 కోట్లు రిలీజు చేశాము. ఈ విధంగా ఉపయోగించుకుంటున్నాం.

## రాజమండ్రి-భద్రాచలం ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణం

ప్రశ్న నెం. 246 (4370)

శ్రీ సీతంశెట్టి వెంకటేశ్వరరావు(ఎల్లవరం) :- గౌరవ నీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. రాజమండ్రి – భద్రాచలం, బోడులూరు-పుల్లంగి రోడ్డు నిర్మాణాల పనులను, రోడ్లు, భవనాల శాఖ రోడ్లు రోడ్డు కార్పొరేషను ద్వారా చేపట్టిన విషయం వాస్తవమేనా?
ఆ. నాసిరకం నిర్మాణం వలన పైన పేర్కొన్న రోడ్లపై గోతులు ఏర్పడిన విషయం వాస్తవమేనా?
ఇ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**రోడ్లు శాఖా మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):-**

అ. అవునండీ. రాజమండ్రి – భద్రాచలం రోడ్డు అభివృద్ధి పనులను ఆంధ్రప్రదేశ్ రోడ్డు అభివృద్ధి సంస్థ ద్వారా చేపట్టడమయింది. బోడులూరు-పుల్లంగి రోడ్డుకు అభివృద్ధి పనులను నాబార్డు రుణ సహాయం కింద చేపట్టడమయింది.
ఆ., ఇ. అవునండీ. మట్టి, ప్రమాణాల మేరకు లేనందున రాజమండ్రి – భద్రాచలం రోడ్డు కొన్ని చోట్ల దెబ్బ తిన్నది. ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం లేకుండా కాంట్రాక్టరు ఇటీవలనే ఆ లోపాన్ని సరిదిద్దారు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి) :- అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లా మరియు ఖమ్మం జిల్లాలకు ప్రధాన రహదారి అయిన రాజమండ్రి, భద్రాచలం రోడ్డు వెడల్పు చేయనందువల్ల వర్షా కాలంలో ఈ రెండు జిల్లాల మధ్య ప్రయాణం చేయడం చాలా కష్టం అవుతోంది. ఇది మంత్రి గారికి కూడా తెలుసు. ముఖ్యంగా మారేడుమిల్లి, భద్రాచలం రోడ్డు విస్తరణకు అవకాశం ఉన్నదానిని పరిశీలిస్తారా? బోడులూరు – పుల్లంగి రోడ్డు చాలా అధ్వాన్నంగా ఉంది. ఈ రోడ్డు అభివృద్ధి చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారు?
ఉ 9 . 50

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, తూర్పు గోదావరి భాగం మొత్తం వైడెన్ చేయడం జరిగింది . ఖమ్మం లో హి ల్ ఏరియాలో కొంత చేయాల్సి ఉంది . దీనిపై చర్యలు చేపడతాము . బోదంగి, పుల్లంగి రోడ్డు నాబార్డు నిధులతో పనిచేయించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుంది .

## తెనాలి మండలంలో రోడ్ల మరమ్మత్తులు

స్వల్పవ్యవధి ప్రశ్న నెం .246-ఎ( 4548 - హెచ్)

డా. జి ఉమ(తెనాలి) - గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. తెనాలి మండలంలోని గుడివాడ నుండి అంగలకుదురు వరకు, సోమసుందరపాలెం నుండి కంచర్లపాలెం వరకు గల రోడ్లు పాడయిన స్థితిలో వున్న విషయం వాస్తవమేనా ?
ఆ. అయితే, ఈ రోడ్లను ఎప్పుడు మరమ్మతు చేస్తారు ?

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావుః**

అ. అవునండీ .
ఆ. ఈ రోడ్లను మెరుగుపరచే పనిని వచ్చే ఆర్థిక సంవత్సరంలో చేపట్టడమవుతుంది .

డా జి ఉమ ః అధ్యక్షా, మా తెనాలి మండలంలో ఉన్న ప్రధాన గ్రామాలు గుడివాడ నుండి కోపల్లె మీదుగా అంగలకుదురు, కంచెర్లపాలెం, సోమసుందరపాలెం రోడ్డు చాలా దుస్థితిలో ఉంది . గౌరవ మంత్రిగారి దృష్టికి ఈ విషయం తేవడం జరిగింది . ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి వెళ్లలేని పరిస్థితి ఉంది . విద్యార్థులు కాలేజి కొరకు పట్టణం వెళ్లాలంటే బస్సు ఈ రోడ్డుపై రావడంలేదు . వర్షాకాలం వస్తే గ్రామస్థులు కనీసం ఈ రోడ్డు మీద సైకిల్ మీద కూడ వెళ్లలేని పరిస్థితి వస్తుంది కాబట్టి రోడ్ మరమ్మతు ఎప్పటిలోగా చేపడతారు ? నిధులు ఎప్పటిలోగా కేటాయిస్తారని గౌరవ మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను .

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు ః అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రస్తావించిన రెండు రోడ్లలో కొంతభాగం చెడిపోయిన మాట వాస్తవం . వాటికి ఈ సంవత్సరం శాంక్షన్ చేసి, ఈ సంవత్సరమే పనులు పూర్తిచేయడం జరుగుతుంది .

## రాష్ట్రంలో దోభీ ఘాట్ల నిర్మాణం

స్వల్పవ్యవధి ప్రశ్న నెం . 246-బి(4553-ఇ)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య, సున్నం రాజయ్య – గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, మత్స్య పరిశ్రమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. దోభిఘాట్లు లేనందువలన రజకులు పడుతున్న ఇబ్బందులను గురించి, వారిలో నెలకొన్న పేదరిక పరిస్థితుల గురించి ప్రభుత్వానికి తెలుసా ?
ఆ. వ్యయంలో 10 శాతం భరించాలని పట్టుపట్టడం వల్ల దోభిఘాట్ల నిర్మాణం కోసం కేటాయించిన నిధులను వినియోగించడంలో రజకుల అశ్యకత గురించి ప్రభుత్వానికి తెలుసా ,?
ఇ. యితే, రాష్ట్రంలో రజకులకు సహాయమందించడానికి తీసుకున్న, తీసుకోవాలని ప్రతిపాదించిన చర్య ఏమిటి ?

**వెనుకబడిన తరగతుల సంక్షేమం, మత్స్యపరిశ్రమ శాఖ మంత్రి (శ్రీ ఎస్ నరసింహా రావు)**

అ. రజకుల ఇబ్బందుల గురించి ప్రభుత్వానికి బాగా తెలుసు . ప్రభుత్వం వారి సమస్యలను తీర్చడానికి '' ఆంధ్రప్రదేశ్ రజకుల సహకార సంఘుల సమాఖ్య లిమెటెడ్, హైదరాబాదు '' ను ఏర్పాటు చేసింది . రజకుల సమస్యలు పరిశీలించడానికి, దోభిఘాట్ల స్థలాలను ఎంపిక చేయడానికి, ఆంధ్రప్రదేశ్ రజకుల సహకార సంఘాల సమాఖ్య చేపట్టిన వివిధ పథకాలను అమలుపరచడానికి రజక కమ్యూనిటీ సభ్యుల ప్రాతినిధ్య ంతో కలెక్టరు అధ్యక్షతన జిల్లాస్థాయిలో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటుచేసింది .
ఆ. లబ్ధిదారుని 10 శాతం విరా ళం విలువ సుమారుగా రు 5, 000 ల నుండి రు 10000 లవరకు ఉంటుంది . దీనివల్ల, యూజర్ గ్రూపులోని వారికి దోభిఘాట్లు తమకు చెందినవనే భావన కలుగుతుంది . తద్వారా వారు నిర్మాణం ప్రారంభదశ నుండి ఆసక్తి చూపి కల్పించిన ప్రజావసరులను క్రమం తప్పకుండా నిర్వహించడానికి తగిన శ్రద్ధ చూపుతారు .
ఇ. నిధుల లభ్యత తగినస్థలం, నీటి వనరుల లభ్యత, విద్యుత్ సాధ్యతను ఆధారంగా చేసుకుని దోభీఘాట్ల నిర్మాణాన్ని దశలవారీగా చేపట్టడమయింది .

రజకులకు మెరుగైన వాషింగ్ సౌకర్యాలను కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రమంతటా నిర్మాణం చేపట్టడం కోసం ఇప్పటివరకు 1,734 దోభిఘాట్లను ఎంపిక చేయడమయింది . వీటిలో 1000 దోభీ ఘాట్లను ఇప్పటికే పూర్తిచేయడమయింది . మిగిలిన దోభీ ఘాట్ల నిర్మాణం పని వివిధ దశలలో వున్నది . ఇందునిమిత్తం జిల్లాలకు రు 10,231 కోట్లను విడుదల చేయడమయింది .

దోభిఘాట్లు అత్యవసరమై ఉండి, లభిదార్లు యూనిట్ మొత్తం వ్యయంలో తమ వాటా మొత్తం 10 శాతం విరాళాన్ని సమకూర్చే ప్రాంతాలకు ప్రాధాన్యమివ్వడమయింది . ప్రతి సంవత్సరం 100 నుండి 125 వరకు కొత్త దోభఘాట్ల నిర్మాణాన్ని చేపట్టడమవుతున్నది .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారు రజకుల ఫెడరేషన్‌కు సంబంధించిన చాలా విషయాలు చెప్పారు . మండలకేంద్రాలలో ఒక లెక్క చెప్పారు ఇచ్చామని . కనీసం వీటి మెయిన్‌టెనెన్స్‌కు గ్రామపంచాయతీలు చొరవ చూపించడంలేదు . ఇప్పుడు ఉన్న బిసి కార్పొరేషన్ అసలు దీనిని గురించి పట్టించుకోవడంలేదు . ఎక్కువశాతం నిరుపయోగంగా ఉన్న విషయం మీ దృష్టికి వచ్చిందా ? మైలబడిన బట్టలు మల్లెల మాదిరిగా చేయకపోతే మన పరిస్థితి ఇట్లా ఉండదు . సమాజాన్ని తెల్లగా చేస్తున్నారు . క్షయ, చర్మవ్యాధులు, ఇతర జబ్బులతో ఇబ్బంది పడుతున్నారు కనీసం వారికి సంబంధించి వైద్యసౌకర్యం ఏర్పాటు లేదు . పెన్షన్ లేదు . మంత్రిగారు ఇచ్చిన సమాధానం గమనించాము .

వాళ్లకోసం చేశామని అంటున్నారు . ఏమి చేశారు ? ఫెడరేషన్ ద్వారా ఎన్ని లక్షలు ఇచ్చారు ? ఎన్ని కోట్లు ఇచ్చారు ? ఎంత లాభం జరిగిందో చెప్పాలని కోరుతున్నాను . దోభీఘాట్స్‌కు సంబంధించి జడ్‌పి నిధుల నుండి , మండల్స్ నుండి, గ్రామ పంచాయతీల నుండి అయినా స్పెసిఫిక్‌గా ఆదేశాలు ఇచ్చి మెయిన్‌టెయిన్ చేయాలని చెప్పడానికి సిద్ధంగా ఉన్నారా లేదా ? ఈ వృత్తిని ఆధారం చేసుకుని వున్నవారికి ఐడెంటిఫికేషన్ కార్డుల ఆధారంగా లోన్లు ఇప్పించడానికి ప్రయత్నం చేస్తారా లేదా ? దయచేసి స్పెసిఫిక్‌గా చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, గ్రామాలలో స్వంతపని చేసుకుని బ్రతికేవాళ్లలో ఈ రజకులు ముఖ్యమైన వారు . రంగారెడ్డి జిల్లా వంటి ప్రాంతాలలో సిటీ నుండి బట్టలు తెచ్చి ఉతికి తీసుకుని వెళ్లే వ్యవస్థ ఉంది . గ్రామాలలో పని దొరకకపోవడం వలన టౌన్ల పక్కనే ఉన్న గ్రామాలలో పని బాగా దొరుకుతున్నది . ఇటువంటి కార్యక్రమాలకు డబ్బులు లేవని అంటున్నారు . వుమెన్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ నుండి డబ్బు దీనికి డైవర్ట్ చేయడానికి అవకాశం ఉందా ? ఆ రకంగా అవసరం ఉన్న అన్ని గ్రామాల్లో ఈ దోభీఘాట్స్ కడతారా ? ఈ దోభీ సెక్షన్‌వారు కట్టె పట్టుకుని బట్టలు కట్టెకు పెట్టి తీసుకుని పోయే అలవాటు ఉంది . చాలా సంవత్సరాలుగా ట్రైబల్స్ జాబితాలో వీరిని చేర్చాలని కోరుతున్నారు . దాని గురించి రాష్ట్రప్రభుత్వం , కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదన పంపుతుందా ?

శ్రీ బి సారయ్య (వరంగల్) : అధ్యక్షా, ఈనాడు సమాజానికి సేవలు అందించే వృతి అంటే, ఉదయం లేవగానే గుర్తుకు వచ్చేది నాయీబ్రాహ్మణుడు, రజకుడు, అన్ని కులాలకు, మతాలకు అతీతంగా సేవలందించే వృత్తులు ఈ రెండే . వీటిని రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నది . మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను . 10 శాతం అని ప్రభుత్వం ఏదయితే అంటున్నదో దానిని విత్‌డ్రా చేసుకుని ఎక్కువ సహాయం ఇవ్వాలని కోరుతున్నాను. రాష్ట్రంలోని రజకులకు సంబంధించి ఒక ఆశ్రమపాఠశాలను ప్రభుత్వం ప్రారంభించడం జరిగింది . ఉచితభీమా పథకం గురించి గతంలో అడగడం జరిగింది . కొన్ని ప్యాకేజెస్ మంత్రిగారు ఇవ్వడం జరిగింది . అలాంటి ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉందా అని మీ ద్వారా అడుగుతున్నాను .

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, రజకుల జీవనవిధానం చాలా ఇబ్బందికరంగా ఉంది . రెక్కల కష్టం మీద బ్రతికే రజకుల కుటుంబాలు ఈనాడు గ్రామాలలో, మండలాల్లో , వర్షాకాలం వస్తే వారి అవస్థ వర్ణనాతీతం . ప్రభుత్వం, మండలాలు, గ్రామాలలో ఉన్న చెరువులను వీరికి కేటాయించపోవడం వలన చాలా ఇబ్బంది కలుగుతున్నది . నా నియోజకవర్గం భద్రాచలంలో గోదావరీ పరీవాహక ప్రాంతం అంతటా పెద్ద పెద్ద గ్రామాలు ఉన్నాయి . అందులో రజక వృత్తిలో ఉన్నవారికి స్పెసిఫిక్‌గా చెరువులు గానీ కేటాయించడంలో ఇబ్బంది ఉందా ? వి ఆర్ పురం మండల కేంద్రంలోని రాళ్లగుంట చెరువు వుంది ఎప్పటినుండో రజకులు దానిని డెవలప్ చేయాలని కోరుతున్నారు . ఎన్నోసార్లు ప్రభుత్వదృష్టికి తీసుకుని రాబడిన ఈ చెరువును వారికి కేటాయించాలని కోరుతున్నాను .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య (జనగాం) : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం ఇస్తూ, 1734 ఐడెంటిఫై అయినట్లు, 1000 పూర్తిగా చేసినట్లు చెప్పారు . వారు బహుశా మొత్తం స్టేట్‌లో ఎప్పటినుండో ఉన్న వాటిని గురించి చెప్పి ఉండవచ్చు . గత మూడు సంవత్సరాల నుండి శాంక్షన్ చేసినవి ఎన్ని ? కంప్లీట్ చేసినవి ఎన్ని ? ప్రాసెస్‌లో వున్నవి ఎన్ని ? పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్లు ఎన్ని ? వరంగల్ జిల్లాలో చాలా అప్లికేషన్లు పెండింగ్‌లో వున్నాయి . ఇది క్లియర్‌గా చెబితే బాగుంటుంది .

ఉ.10.00

శ్రీ జి.రామకృష్ణా రెడ్డి (పెదపల్లి): అధ్యక్షా, రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లినా అక్కడ రజకులు దోభీఘాట్లను ఏర్పాటు చేయాలని అడుగుతున్నారు. అది కేవలం రజకులకు మాత్రమే సంబంధించింది కాదు, ఆ గ్రామ ప్రజలందరికీ సంబంధించిన సమస్య. పూర్వ కాలంలో చెరువులు, వాగులలో నీరు వుండేది. ప్రస్తుతం ఇప్పుడు వున్న పరిస్థితులలో చెరువులలో, వాగులలో నీరు లేదు. అందువల్ల బట్టలు ఉతక డానికి చాలా ఇబ్బందిగా వుంది. ఇది గ్రామ ప్రజలందరి సమస్య కాబట్టి దోభీఘాట్ల నిర్మాణానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవలసిందిగా గౌరవ మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్.నరసింహారావు : అధ్యక్షా, గతంలో దోభీఘాట్ల నిర్మాణానికి ప్రభుత్వం గ్రామాలలో కాని, మునిసిపాలిటీలలో కాని రు.1.00 లక్ష పూర్తిగా గ్రాంట్‌గా ఇస్తే, ఆ సొసైటీల వారే వాటిని మెయిన్‌టెయిన్ చేసుకునే పరిస్థితి వుండేది. కాని, అక్కడ వున్న దోభీఘాట్లు చాలా వరకు బాగున్నప్పటికీ కూడా కొన్ని నిరుపయోగంగా వున్న పరిస్థితులలో వాటి మీద ఎంక్వైరీ చేయగా, అక్కడ వున్న సంఘాలలో వున్న సభ్యులలోని అనైక్యత కారణంగా వాటిని నిరుపయోగంగా పెట్టడం జరిగింది. దానికోసం అక్కడి సభ్యుల సూచన మేరకు సభ్యులు అందరినీ ఇన్‌వాల్వ్ చేయాలని 2002 డిసెంబరులో 25 % బెనిఫిషియరీ కంట్రిబ్యూషన్ కూడా ఏర్పాటు చేస్తే వారికి కూడా అందులో ఇన్‌వాల్వ్‌మెంట్ వుంటుందనే ఉద్దేశ్యంతో 25 % ఏర్పాటుతో జి.ఒ.ను ఇవ్వడం జరిగింది.

కాని అక్కడ కొంతమంది సభ్యులు ఇది కొంచం ఎక్కువగా వుంది, 15 %, 10 % కంట్రిబ్యూషన్ పెడితే మేము చేసుకోవడానికి వీలు వుంటుందని అడిగితే, దానిని 10 % గా చేస్తూ 2001 జూలైలో ఒక జి.ఒ.ను ఇవ్వడం జరిగింది. దానివల్ల కొన్ని దోభీఘాట్లు నిరుపయోగంగా వున్న మాట వాస్తవం. ఆ సొసైటీలను యాక్టివేట్ చేసి, వారు మెయిన్‌టెయిన్ చేసుకోవడానికి తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని నరసింహయ్య గారు అడిగిన దానికి తెలియజేస్తున్నాను.

వారు ఎక్కడెక్కడ ఏమేమి చేసారనేది అడగడం జరిగింది. మొత్తం 1734 దోభీఘాట్లను ఏర్పాటు చేయాలనే ప్రపోజల్స్ వుంటే, ఈవాట్లికి సుమారుగా రు.10,23,11,000 రిలీజ్ చేయడం జరిగింది. ఇందులో 1000 వరకు పూర్తి అయ్యాయి, 400 వరకు వివిధ జిల్లాలలో నిర్మాణంలో వున్నాయి. ఆ వివరాలను జిల్లాల వారీగా చెప్పమంటే చెబుతాను, లేకపోతే సర్క్యులేట్ చేయమంటే చేస్తాను. 335 ఇంకా మొదలు పెట్టవలసిన పరిస్థితి వుంది. అదే విధంగా ఇంద్రసేనారెడ్డి గారు మాట్లాడుతూ కొంతమంది వెల్ఫేర్ గురించి కూడా చెప్పడం జరిగింది.

ఈ సొసైటీలలో వున్న మహిళలకు రు.3000 చొప్పున ఇన్‌పుట్స్, పరికరాలు ఇవ్వడం, లోన్స్ ఇవ్వడం ద్వారా వారికి అందజేయడం జరిగింది, సంవత్సరానికి రు.50 లక్షల చొప్పున ఆ విధంగా అందజేయడం జరుగుతోంది. అదే విధంగా సారయ్య గారు మాట్లాడుతూ, ఇన్సూరెన్స్ స్కీమ్ ప్రవేశపెట్టాలని అడగడం జరిగింది, దానికి మేము ప్రయత్నిస్తున్నాము. ఎందుకంటే వృత్తి చేసుకునే వారు ఆకస్మాత్తుగా చనిపోయే పరిస్థితి రాదు కాబట్టి దీనిని మేము ప్రస్తుతం తీసుకోవడం లేదని ఇన్సూరెన్స్ వారు గతంలో చెప్పడం జరిగింది. దీనిని మేము ఇంకా ప్రయత్నం చేసి ఏ విధంగా ఇన్సూరెన్స్ చేయాలనే ఆలోచనలో వున్నాము.

అలాగే రాజయ్య గారు మాట్లాడుతూ, చెరువుల ఏర్పాటు గురించి అడిగారు. అది పంచాయతీ లెవెల్‌లో చూసుకోవాలి. పంచాయతీలలో వుండే దోభీఘాట్లు, అక్కడ వుండే వాటర్ ఫెసిలిటీస్‌ని బట్టి ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము. లక్షయ్య గారు మాట్లాడుతూ, గత 3 సంవత్సరాల నుంచి బడ్జెట్‌లో ఎంత కేటాయించారు, ఎన్ని చేసారని అడగారు. 1999-2000 సంవత్సరంలో రు.1,12,50,000 ఖర్చుతో 36 దోభీఘాట్లు పూర్తి చేయడం జరిగింది. అదే విధంగా 2000-01 లో రు.1,16,00,000 ఖర్చుతో 27 దోభీఘాట్లు పూర్తి చేయడం జరిగింది. 2001-02 సంవత్సరంలో రు.1,12,00,000 ఖర్చుతో 63 దోభీఘాట్లు పూర్తి చేయడం జరిగింది. వీటి ద్వారా ప్రతి సంవత్సరం 3,000 కుటుంబాలు లబ్ది పొందుతున్న పరిస్థితి వుంది.

అదే విధంగా ఈ సంవత్సరం 2001-02లో 125 దోభీఘాట్లు నిర్మాణం చేయాలనే ఉద్దేశ్యంతో మిగులుగా వున్న డబ్బును కూడా కలిపి రు.1,67,20,000 లను వివిధ జిల్లాలకు కేటాయించడం జరిగింది. జిల్లాల వారీగా రిలీజ్ చేసిన అమౌంట్‌ను సభ్యులకు కావాలంటే చెబుతాను, పంపించమంటే పంపిస్తాను. అదే విధంగా రామకృష్ణారెడ్డి గారు దోబిఘాట్లు కావాలని అన్నారు. తప్పనిసరిగా మేము ఇంకా దోభీఘాట్లును పెంచడానికి ఈ సంవత్సరం కూడా రు.1,12,00,000 కేటాయించడం జరిగింది. అందులో తప్పనిసరిగా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, జడ్.పి.ల నుంచి, మండలాల నుంచి, గ్రామ పంచాయతీల నుంచి దోభీఘాట్ల రిపేర్లను చేయడం లేదు, అందుచేత దోభీఘాట్లు రిపేర్ల కోసం దయచేసి ఒక అస్యూరెన్స్‌ను మంత్రిగారిని ఇవ్వమనండి.

శ్రీ ఎన్.నరసింహారావు : అధ్యక్షా, నేను నా సమాధానంలోనే చెప్పాను. పాడుపడి పోయిన దోభీఘాట్లు పునర్నిర్మాణం చేసి తిరిగి పని చేసుకునే బాధ్యతను ఆ సంఘాల వారికే అప్పజెప్పడం జరిగింది.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు-వ్రాతపూర్వక సమాధానములు

(అనుబంధము-1)

## జీ రో అ వ ర్

శ్రీ పి.వీరయ్య(ములుగు) : అధ్యక్షా, ములుగు నియోజక వర్గంలో 'పనికి ఆహార పథకం' కార్యక్రమాన్ని నీరుగార్చిన సందర్భాన్ని తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. అధ్యక్షా, సివిల్ సప్లయ్స్‌కు సంబంధించిన 17 లారీల బియ్యాన్ని 'పనికి ఆహార పథకం' క్రింద ములుగులో గొడౌన్‌కు వచ్చిన సందర్భంలో అక్కడ గొడౌన్ కీపర్ మాత్రమే వున్నారు. అక్కడ క్లర్కు లేరు. ఎవరూ లేని సందర్భంలో లోకల్‌గా వున్న మాజీ ఎం.ఎల్.ఎ. చందూలాల్, వారి గన్‌మెన్, ఇతర అనుయాయులతో గొడౌన్ కీపర్‌ను బెదిరించి ఎట్లా వచ్చిన లారీలను అట్లానే మళ్లించుకు పోయారు. వారు ఆ విధంగా తీసుకుపోయినప్పటికీ వారిపై ఎటువంటి చర్య తీసుకొని విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. గొడౌన్‌లో వుంచవలసిన 17 లారీల బియ్యాన్ని, బీద వారికి పని కల్పించి 'పనికి ఆహార పథకం' క్రింద ఇవ్వవలసిన బియ్యాన్ని, వారు తరలించుకుపోయారు, ఎక్కడకు తరలించుకుపోయారో తెలియని పరిస్థితి వుంది. దయచేసి దీనిపై ప్రభుత్వం తప్పనిసరిగా చర్య తీసుకోవాలని, వారిపై క్రిమినల్ కేసులను తప్పనిసరిగా బుక్ చేసి, ఆ బియ్యాన్ని ఎక్కడకు తరలించుకుపోయారో ఆ పూర్వాపరాలను తెలుసుకొని, బియ్యాన్ని స్వాధీనం చేసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

డా. కోడెల శివప్రసాదరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు వీరయ్య గారు చెప్పిన విషయాన్ని విని నోట్ చేసుకున్నాము, దానిపైన తగు చర్య తీసుకుంటాము.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ఎం.ధర్మారావు (హన్మకొండ): అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం రెవిన్యూ శాఖా మంత్రిగారికి సంబంధించింది. రాష్ట్రంలో వేలాది మంది పేద ప్రజలు బ్రతుకు తెరవు కోసం పట్టణాలకు తరలి వస్తున్నారు. ఈ రకంగా ప్రతి సంవత్సరమూ అనేక కుటుంబాల వారు తరలి వచ్చి పట్టణాలలో ఫుట్ పాత్స్ మీద, చెట్ల క్రింద, డ్రైనేజ్ వాల్స్ మీద వేలాది మంది ప్రజలు వుంటున్నారు. వరంగల్లు పట్టణం లోనే దాదాపు 4300 మంది ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకుని వున్నారు.

1998-99 లో రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి అప్లికేషన్ పెట్టుకుంటే, వారే స్వయంగా వీరికందరికీ పట్టా సర్టిఫికెట్లు ఇస్తున్నట్లుగా చెప్పి, మీరు వెళ్లి అధికారులను అడిగినట్లయితే మీకు స్థలాలు ఇస్తారని చెప్పడం జరిగింది, ఇంతకు ముందు సభ దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. ఈ అంశాన్ని పదే పదే హౌజ్ ద్వారా మెన్షన్ చేయడం విచారకరం. వరంగల్లు పట్టణంలో గత 4 సంవత్సరాల నుంచి 4300 మంది పేద ప్రజలకు ఇళ్ల స్థలాలను కేటాయించడం కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని మేము రెవిన్యూ మంత్రిగారి దృష్టికి, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురావడం జరిగింది.
ఉ.10.10

ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి గార్లదృష్టికి తీసుకురావడం జరిగింది. వీరికి ఇళ్ల స్థలాలు కేటాయించి ఇవ్వాలి. ఇస్తే, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వాల్మీకీ అంబేద్కర్ ఆవాస్ యోజన పథకాన్ని పేద ప్రజలకు అందించినట్లు అవుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ :- గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖ మంత్రి గార్కి పంపించడం జరుగుతుంది.

جناب سید سجاد- محترمہ اسپیکر صاحبہ میں آپ کے ذریعہ ریونیو منسٹر صاحب کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ میرے حلقہ اسمبلی میں سروے نمبر 222/5 and 222/4 موسومہ سردار باغ ہے- سروے نمبر 236/2 میں سنٹرل گورنمنٹ ملٹری ہاسپٹل ہے جو 35 ایکڑ زمین موقوعہ بمقام موضع گڈی ملکا پور آصف نگر جو کہ سرکاری اراضی قرار دی گئی ہے- اس سرکاری زمین کو صدر غیتاجی کو آپریٹیو ہاؤزنگ سوسائیٹی فروخت کر رہی ہے- اس تعلق سے میں نے کئی بار چیف منسٹر اور ریونیو منسٹر صاحب کو لیٹرس لکھا کئی بار فیکس کیا لیکن حکومت ان لینڈ گرابرس کے خلاف کوئی کاروائی نہیں کر رہی ہے- ریونیو عہدیداروں کے خلاف بھی کئی بار منسٹرس سے نمائندگی کیا اور پولیس آفیسرس سے بھی نمائندگی کیا اس کے علاوہ آر کیالوجی آفیسرس سے بھی نمائندگی کیا تھا کیونکہ وہاں پر کئی برسوں سے تختیاں لگی ہوئی تھیں اس کو نکال دیا گیا- اس تعلق سے بھی میں حکومت سے کئی بار نمائندگی کیا لیکن حکومت کوئی کاروائی نہیں کی- یہ بھی ایک اسکام ہے بینکوں کے اسکام کے بعد لینڈ گرابرس کا بھی ایک اسکام ہے- لینڈ گرابرس گورنمنٹ کی اراضی کو فروخت کر رہے ہیں غیتاجی سوسائیٹی کے صدر شنکریہ اس گورنمنٹ اراضی کو فروخت کر رہا ہے - غریب عوام سے کروڑہا روپے وصول کر رہا ہے- چیف منسٹر اور ریونیو منسٹر کوئی کاروائی نہیں کر رہے ہیں- میں آپ کے ذریعہ ریونیو منسٹر صاحب کی توجہ مبذول کروانا چاہتا ہوں اس مقام کا معائنہ کریں - شہر حیدرآباد کے اطراف 50ہزار ایکڑ اراضی کو فروخت کرنے کیلئے town ship کے نام پر ایک ایک بروچر 500 روپیے میں چھپا کر این آر آئیز کو لوٹ رہے ہیں- یہ بھی بینکوں سے زیادہ اسکام ہوگا- حکومت اس پر کوئی توجہ نہیں دے رہی ہے- بنجر زمین کے نام پر لینڈ گرابرس کروڑوں اور اربوں روپیہ شہر حیدرآباد کے عوام سے لوٹ رہے ہیں- ریونیو منسٹر صاحب کو کئی بار توجہ دلایا اور ذاتی طور پر فون پر بھی بات کیا لیکن انھوں نے غیتاجی سوسائٹی کے خلاف کوئی کاروائی نہیں کی- میں ریونیو منسٹر صاحب کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ وہاں پر ایک آر ٹی سی ڈپو قائم کرنے والے تھے لیکن لینڈ گرابرس اس زمین کو بھی فروخت کر رہے ہیں- میں حکومت سے پرزور مطالبہ کرتا ہوں کہ وہ اس زمین کی حفاظت کریں اور میڈیم اسپیکر صاحبہ میں آپ کا شکریہ ادا کرتا ہوں جو آپ نے مجھے بات کرنے کا موقع دیا-

Sri P. Ashok Gajapathi Raju: I will get the issue, raised by the Hon'ble member, translated and look into it..

جنابہ اسپیکر- زیرو اوور میں جواب نہیں آتا-

جناب سید سجاد- گورنمنٹ کی زمین کو کروڑہا روپیوں میں لینڈ گرابرس فروخت کر رہے ہیں حکومت کوئی کاروائی نہیں کر رہی ہے-

جناب این جناردھن ریڈی- اچھی بات ہے میں ریونیو منسٹر صاحب کو سمجھا دونگا وہ ضرور اس تعلق سے کاروائی کرینگے-

جنابہ اسپیکر- ٹرانسلیشن ہو رہا ہے میں ابھی سنی-

جناب سید سجاد- ٹرانسلیٹر نہیں ہے ہمیں جو سوالات کی فہرست اور ایجنڈہ اردو میں دیا جاتا ہے اسکو ٹرانسلیشن کرنے والے ٹرانسلیٹر نہیں ہے

---

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఇది విద్యుత్‌శాఖ మంత్రి గార్కి సంబంధించిన అంశం. ట్రాన్స్‌ఫారమ్ రీపేర్ సెంటర్లు దాదాపుగా రెండు వందలు ఉన్నాయి. 9 నెలల నుండి రీపేర్స్ చేసిన ట్రాన్స్‌ఫారమ్‌ల నిమిత్తం చెల్లించే డబ్బు

చెల్లించడంలేదు. అగ్రిమెంట్ ప్రకారంగా నెలకు ఒక పర్యాయం ఇవ్వాల్సి ఉంది. తరచూ ట్రాన్స్‌ఫారమ్‌లు ఫెయిల్ అవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు. పంటలు దెబ్బ తింటున్నాయి. రిపేర్స్ చేయండని వారిని కోరితే చేయడం లేదు. విద్యుత్ బకాయిలు చెల్లించనందుకు ట్రాన్స్‌కో వారు పవర్ కనక్షన్స్‌ని డిస్ కనెక్ట్ చేస్తున్నారు. ఈ విషయమై మీరు క్యాటగారికల్‌గా అస్యూరెన్స్ ఇవ్వాలి. దయచేసి వెంటనే ఆ రిపేరర్స్‌కి సొమ్ము చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకొన్నాను. తప్పకుండా చర్యలుతీసుకొంటాను.

శ్రీ కె. రామచంద్రరాజు(ఉండి) :- అధ్యక్షా, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత శాసనసభపై ఉంది. ప్రజలకు అవసరమైన వివిధ ప్రభుత్వ శాఖల యొక్క డిమాండ్స్ చర్చకు రావడం లేదు. ప్రజలకు అవసరమైన కార్యక్రమాన్ని చర్చించడానికి, శాసన సభలో తమ, తమ నియోజక వర్గాల్లో ఏ ఏ కార్యక్రమాలు చేయాలో వాటి గురించి, ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలి. ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి కార్యక్రమాల యొక్క వివరాలను ప్రజలకు వివరించాలి. డిమాండ్స్ చర్చకు రాకపోవడం వల్ల ప్రజలకు ఏ ఏ కార్యక్రమాలు చేస్తున్నామో తెలియడం లేదు. ఈ 40 రోజులు శాసనసభలో ఏ ఏ కార్యక్రమాల గురించి మట్లాడాము, ప్రజలకు అవసరమైన కార్యక్రమాలు ఏమి చేశాము అన్న అంశాలు ఇక్కడ చర్చకు రాకపోవడం వల్ల, ప్రజలకు నిరుత్సాహం కల్గుతోంది. మంత్రులు తమ తమ శాఖల యొక్క డిమాండ్స్‌ని ప్రవేశపెట్టిన తరువాత, వారు, తమ శాఖల్లో ఏ ఏ కార్యక్రమాలను అమలు చేస్తున్నారో చెప్పాలని ప్రిపేరై వచ్చిన తరువాత కూడా, ఇక్కడ చెప్పడానికి అవకాశం రాకుండా పోతోంది. ఎప్పుడైతే డిమాండ్స్‌పై చర్చించడం లేదో, అప్పుడు ప్రభుత్వం చేసే కార్యక్రమాలపై సరైన అవగాహన లేక అనేకసార్లు శాసనసభను స్థంభింపచేసే కార్యక్రమాలు జరుగుతున్నాయి. మరో రెండు, మూడు రోజుల వ్యవధి ఉన్నందున అవసరమైతే శాసన సభను సాయంత్రము కూడా సమావేశ పరచి డిమాండ్స్‌పై చర్చించాలని కోరుతున్నాను. మైనారిటీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ తదితర శాఖల పై చర్చ జరగాలి. ఇవి పేద ప్రజలకు ఉపయోగపడతాయి. పేద ప్రజల నిమిత్తం ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాము. ఇప్పుడు మంత్రి గారు మాట్లాడుతూ, రజకులకు సంబంధించిన దోభిఘాట్స్ గురించి ఎంత మంజూరు చేశారు, నియోజకవర్గం వారిగా ఎంత అవసరం ఉంది, ఏమేమి చర్యలు తీసుకొంటున్నారన్న విషయాలు చెప్పారు. ఇటువంటివి డిమాండ్లపై చర్చకు అనుమతిస్తే చర్చించడానికి అవకాశం ఉంటుంది. తప్పనిసరిగా సాయంత్రం పూట కూడా సమావేశాల్ని పెట్టి డిమాండ్స్‌పై చర్చించాల్సినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

P. ASHOK GAJAPATI RAJU: I have taken note of what the Hon'ble Member has said. Our problem is that we require the cooperation of this House. Through you, I appeal to this House that let us all behave like parliamentarians and follow the rules.
10.20 a.m.

శ్రీ టి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్):- అధ్యక్షా, మా ఖమ్మం జిల్లా ప్రాంతం మొత్తం గిరిజన ప్రాంతం . నా నియోజక వర్గం బూర్గంపాడు మండలం పూర్తిగా గిరిజనులు ఉన్న ప్రాంతం . ప్రభుత్వం ప్రతి మండల పరిధిలోనూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. చాలా సంతోషం . అయితే ప్రధానంగా ఇంకా ఎక్కువగా గిరిజనులు ఉన్న బూర్గంపాడు మండలం మురంపల్లి బంజారా గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కావాలని గతంలో ప్రభుత్వం దృష్టికి తేవడం జరిగింది. మరి ఆ ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉందో లేదో తెలియజెయవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే మా ఖమ్మం జిల్లా అర్బన్ ఏరియాలో " మధిర , పెనుబల్లి ప్రాంతం అంతా పూర్తిగా అటవీ ప్రాంతం . అటవీ ప్రాంతం ఉన్నటువంటి గుండాల మండలంలో ఇద్దరు శాసన సభ్యులం ప్రాతినిధ్యం వహిస్తున్నాము. పూర్తిగా అటవీ ప్రాంతం అయిన ఇల్లెందు నియోజక వర్గంలో 6 పంచాయతీలు ఉన్నాయి. మూడు పంచాయ్‌తీలు నా నియోజక వర్గం బూర్గంపాడులో ఉన్నాయి. అందులో మూడు పంచాయతీలు కిన్నెరసాని నది దాటి వెళ్ల వలసిన ప్రాంతం . అది పూర్తిగా గిరిజనులు వుండే ప్రాంతం . ముఖ్యంగా ఆళ్లపల్లి మండలంలో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కావాలని తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

డా. ఎన్. జనార్థన రెడ్డి :- గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

## అర్జీల సమర్పణ

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి :- అధ్యక్షా, బషీర్ బాగ్ వద్ద గల శ్రీహనుమాన్ దేవాలయానికి చెందిన భూములను కొంతమంది కబ్జాచేశారు. ఈ విషయమై దేవాదాయ శాఖ అధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ వారు స్పందించడం లేదు. కనుక మంత్రి గారి దృష్టికి తెస్తూ ఈ పిటిషనును తమకు పంపించడం జరుగుతోంది. తమ ద్వారా తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీ డి. నాగేందర్ :- మేడమ్ గారూ, ఎలమంచెలికి సంబంధించిన రిప్రజెంటేషన్ అండీ దీనిని తమకు పంపిస్తున్నాను.

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు )

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2002, ఆంధ్రప్రదేశ్ పొగత్రాగుటపై నిషేధము మరియు ఆరోగ్య సంరక్షణ బిల్లు

DR. N. JANARDHAN REDDY: Madam Speaker, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Prohibition of Smoking and Health Protection Bill, 2002. "

MADAM SPEAKER: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh Prohibition of Smoking and Health Protection Bill, 2002. "

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

### 2. 2002, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు వైద్యసంరక్షణ సంస్థల రిజిస్ట్రీకరణ, క్రమబద్దీకరణ బిల్లు

DR. N. JANARDHAN REDDY: Madam Speaker, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Private Medical Care Establishments (Registration and Regulation) Bill, 2002. "

MADAM SPEAKER: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh Private Medical Care Establishments (Registration and Regulation) Bill, 2002. "

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

### 3. 2002, ఆంధ్రప్రదేశ్ వివాహముల నిర్బంద రిజిస్ట్రీకరణ బిల్లు

SMT. S. SARASWATHI: Madam Speaker, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Compulsory Registration of Marriages Bill, 2002. "

MADAM SPEAKER: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh Compulsory Registration of Marriages Bill, 2002. "

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

### 4. 2002, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకం పన్ను (సవరణ) బిల్లు

SRI P. ASHOK GAJAPATHI RAJU (DEPUTISING THE HON'BLE MINISTER FOR COMMERCIAL TAXES): Madam Speaker, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 2002. "

MADAM SPEAKER: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 2002. "

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

### 2002-2003 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . **XXI** (21) – వైద్య, ఆరోగ్యము
అభ్యర్థన నెం . **XXII**(22) – ప్రాథమిక ఆరోగ్యము మరియు కుటుంబసంక్షేమం
అభ్యర్థన నెం . **XXIII** (23) – వైద్య విద్య

DR. N. JANARDHAN REDDY: Madam Speaker, I beg to move:

“ That the Government be granted a sum not exceeding Rs.296, 06,28,000/- under Demand No.XXI -- Medical and Health. “

“ That the Government be granted a sum not exceeding Rs.970, 30,38,000/- under Demand No.XXII -- Primary Health and Family Welfare. “

“ That the Government be granted a sum not exceeding Rs.282, 65,88,000/- under Demand No.XXIII -- Medical Education. “

MADAM SPEAKER: Demands moved. The cut motions from 695 to 730 are deemed to have been moved.

MADAM SPEAKER: Now, tea break for ten minutes.

**{Then the House adjourned for ten minutes tea break at 10.26 a.m.}**

సభ తిరిగి గం . **10.50** నిముషములకు సమావేశమైనది.

( శ్రీ ఎం .వి. కృష్ణారావు అధ్యక్షస్థానంలో ఉన్నారు)

CHAIRMAN: Now discussion on Demands for Grants.

SRI N. RAGUVEERA REDDY: No. No. Special Mentions. Hon'ble Speaker has announced.

CHAIRMAN: Hon'ble Speaker has told me to take up discussion on Demands for Grants only. లిస్టు ఆఫ్ బిజినెస్‌లో ఉన్న గ్రూపు 1,2,3,4 డిమాండ్సు అని కంబైన్డుగా తీసుకొంటున్నాము.

## 2002-2003 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . **XVI**(16) – ఇంటర్మీడియేట్ విద్య
అభ్యర్థన నెం . **XVII**(17) – కళాశాల విద్య
అభ్యర్థన నెం . **XVIII**(18) – ఉన్నత విద్య
అభ్యర్థన నెం . **XV**(15) – పాఠశాల విద్య
అభ్యర్థన నెం . **XIX**(19) – సాంకేతిక విద్య
అభ్యర్థన నెం . **XX**(20) – క్రీడలు, కళ, సంస్కృతి
అభ్యర్థన నెం . **V**(05) – రెవిన్యూ, జిల్లా పరిపాలన
అభ్యర్థన నెం . **VI**(06) – స్టాంపులు, రిజిస్ట్రేషను
అభ్యర్థన నెం . **XXXVI**(36) – ప్రకృతి వైపరీత్యాల కారణంగా సహాయం
అభ్యర్థన నెం . **LIII**(53) ప్రణాళిక, సర్వేలు, గణాంకములు
అభ్యర్థన నెం . **VII**(07) – ఆబ్కారీ నిర్వహణ
అభ్యర్థన నెం . **XXXVII**(37) – మతసంబంధ దేవాదాయముల నిర్వహణ
అభ్యర్థన నెం . **VIII**(08) – వాణిజ్యపన్నుల నిర్వహణ
అభ్యర్థన నెం . **XXXIII**(33) – అల్ప సంఖ్యాక వరాల సంక్షేమం
అభ్యర్థన నెం . **XXX**(30) – సాంఘిక సంక్షేమం
అభ్యర్థన నెం . **XXXI**(31) – గిరిజన సంక్షేమం
అభ్యర్థన నెం . **XXXIV**(34) – వికలాంగుల సక్షేమం
అభ్యర్థన నెం . **XXXII**(32) – వెనుకబడిన తరగతుల సంక్షేమం
అభ్యర్థన నెం . **XXXV**(35) – మహిళా, శిశు సంక్షేమం
అభ్యర్థన నెం . **XXIV**(24) – ప్రజారోగ్యం
అభ్యర్థన నెం . **XXVI**(26) – పట్టణాభివృద్ధి
అభ్యర్థన నెం . **XXVII**(27) – పురపాలన
అభ్యర్థన నెం . **XXV**(25) – గృహనిర్మాణం
అభ్యర్థన నెం . **XLIV**(44) – పంచాయతీరాజ్
అభ్యర్థన నెం . **XLV**(45) – గ్రామీణాభివృద్ధి
అభ్యర్థన నెం . **III**(03) – న్యాయపరిపాలన
అభ్యర్థన నెం . **XII**(12) – హోం శాఖ
అభ్యర్థన నెం . **XIII**(13) – జైళ్ల నిర్వహణ
అభ్యర్థన నెం . **X**(10) – విత్త నిర్వహణ
అభ్యర్థన నెం . **XLII**(42) – అడవులు
అభ్యర్థన నెం . **XLIII**(43) – సహకారం
అభ్యర్థన నెం . **LIV** (54) – పౌరసరఫరాల నిర్వహణ
అభ్యర్థన నెం . **XXXVIII**(38) – వ్యవసాయం
అభ్యర్థన నెం . **XL**(40) – పశుసంవర్థన, పాడిపరిశ్రమాభివృద్ధి

## అభ్యర్థన నెం . XLI(41) – మత్స్యాగారములు
## అభ్యర్థన నెం . XXXIX (39) – ఉద్యానవనాలు

శ్రీ ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు): అధ్యక్షా, విద్యా డిమాండు మీద మాట్లాడవలసివచ్చినప్పుడు బలహీనమైనటువంటి విద్యా విధానమే సమస్యలకు మూలమనేది మీ ద్వారా సభ దృష్టికి తీసుకొనివస్తున్నాను. 1960 నుంచి 1980 వరకు పంచాయితీ స్కూల్సు, మున్సిపల్ స్కూల్సు చక్కటి విద్యను అందించడం జరిగింది. నైతిక విలువలు , విషయ పరిజ్ఞానం, సమాజంపట్ల అవగాహన, నిర్మలమైన విద్యాబోధనతో ఎంతోమంది ఐఎఎస్, ఐపిఎస్, సైంటిస్టులు, పెద్ద ఇండస్ట్రీలిస్టులుగా ఉన్నతమైన ఎన్నో పదవులను అలంకరించడం జరిగింది. ఈ రోజు హైటెక్ స్కూల్సులో చదివితేనే విద్యగా భావించేటటువంటి పరిస్థితి ఏర్పడింది. ఫారిన్‌యూనివర్శిటీస్‌లో డిగ్రీలు పొందితేనే తప్ప అది ఉన్నతవిద్యగా పరగణించబడడం లేదు. ఇది బలహీనవర్గాలకు, మధ్య తరగతి కుటుంబాలకు ఏ విధంగా సాధ్యపడుతుంది అనేది మాత్రమే మనందరం కూడా ఆలోచించవలసిన ప్రశ్న. దీనిని పరిశీలించినట్లయితే క్వాలిటీ ఎడ్యుకేషన్ ఒక ప్రయివేటు సెక్టారులోనే దొరుకుతుంది అనేటటువంటి భావన అందరి లోను ఏర్పడి పోయింది. ఒక రకంగా చెప్పాలంటే ప్రభుత్వ పాఠశాలల్లో, కాలేజిలలో క్వాలిటీ ఎడ్యుకేషన్ దొరకడం లేదు అనేటటువంటి అనుమానానికి సమాజం వచ్చింది. విజన్ 2020 లో విద్యను పటిష్టపర్చి సాంకేతిక విద్యను అందరికి అందుబాటులోకి తెచ్చి ఎక్కువ పాఠశాలలను నెలకొల్పి వాటిని సమర్ధవంతంగా నిర్వహించాలని ప్రధాన ఆలోచనగా పేర్కొనడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం స్థూల జాతీయ ఉత్పతిలో 3.2 కోట్ల రూపాయలు విద్యపై వ్యయం చేస్తే మన ప్రభుత్వం అంతకన్నా చాలా తక్కువ కేటాయించడం అనేది మాత్రం చాలా విచారకరం . జి.డి.పిలో 6 శాతం నుంచి 9 శాతం వరకు విద్యకు కేటాయిస్తున్నారు. మనం మాత్రం అతి తక్కువగా కేటాయించడం జరిగింది. అన్నీ విషయాలలో విదేశాలతో పోటి పడుతున్నాము,అనుకరిస్తున్నాము, పోటీ పడేదానికన్నా అనుకరిస్తున్నాము చెప్పడం అనేది వాస్తవం . మన ప్రభుత్వం మాత్రం విద్యకు సముచితమైన కేటాయింపు చేయకపోవడం దురదృష్టకరం . మన రాష్ట్ర బడ్జెటు 27,855 కోట్ల, 15లక్షల 58 వేల రూపాయలు ఇంటర్‌మీడియట్ ఎడ్యుకేషన్ క్రింద 286 కోట్ల 45 లక్షల 34 వేల రూపాయలు అంటే 1.02 శాతం మాత్రమే కేటాయించడం జరిగింది. కాలేజి ఎడ్యుకేషన్ కేటాయింపు చూస్తే 375 కోట్ల91 లక్షల 99 వేల రూపాయలు అంటే 1.34 శాతం మాత్రమే , అదే విధంగా ఉన్నత విద్యా రంగానికి 216 కోట్ల 41 లక్షల 56 వేల రూపాయాలు కేటాయించాము అంటే కేవలం 0.775 శాతం మాత్రమే దీనికి కేటాయించడం జరిగింది. ఇంకా విడ్డూరుమైన విషయం ఏమంటే పెద్ద, పెద్దగా ఉచ్చరిస్తున్నటువంటి సాంకేతిక విద్యను అభివృద్ధిపదంలో నడిపించాలనే నినాదంతో ముందుకు వస్తున్నప్పుడు ప్రభుత్వం అతి తక్కువగా కేటాయించడం జరిగింది. 88 కోట్ల 27 లక్షల 31 వేల రూపాయలు మాత్రమే కేటాయించింది. దీనిని పర్సంటేజి సైజ్‌గా చూసుకుంటే 0.31 శాతం మాత్రమే కేటాయించడం చాలా శోచనీయమైన విషయం

44 కోట్ల 43 లక్షల 27 వేలు టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు కేటాయించడం జరిగింది అంటే 1.90 శాతం మాత్రమే దీనికి కేటాయించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించిన నిర్వహణా బడ్జెటును పరిశీలనగా చూస్తే మనం తిరోగమనంవైపు పోతున్నాము అనేటటువంటి మాట వాస్తవం. ప్రాధమిక విద్య గురించి ఆలోచన చేస్తే 1996–97 నుంచి 2000–2001 వరకు పెరిగినటువంటి విద్యా సంస్థలయొక్క గణాంకం అంతా ఆకర్షణీయంగా వుంది. చాలా ఎక్కువగా పెరిగాయి. విద్యాసంస్థలను పెంచే దాంట్లో చాలా అభివృద్ధిని సాధించాము. అయితే ఆ సంస్థలకు ఉన్నటువంటి మౌలిక సదుపాయాల గురించి మనం ఆలోచించుకోవలసిన విషయం వుంది. స్కూల్సులో త్రాగే దానికి నీరు, కూర్చొడానికి బల్లలు, కుర్చిలు, మరుగుదొడ్లు , మనం ఏ స్కూలుకు పోయి చూసినా మనకు కనపడేది, దొరికేది నిరాశ మాత్రమే అని చెప్పి మీకు తెలియచేస్తున్నాను. దీనికి నిదర్శనం కావాలంటే 16 వ జన్మభూమిలో ముఖ్యమంత్రిగారు గ్రామాలలోకి పోయినప్పుడు విద్యార్థులను ప్రశ్నలు అడిగితే వారు ఇచ్చిన జవాబులే దానికి నిదర్శనం అని మీకు మనవిచేస్తున్నాను. విద్యాసంస్థల పెరుగుదల బాగా ఉన్నప్పటికి ప్రాధమిక పాఠశాలల్లో 1999–2000 సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య 63,73,837 కాగా 2000–2001 వారి సంఖ్య 60,60,394కు పడిపోయింది.

ఒకసారి మనం సింహావలోకనం చేసుకోవలసిన పరిస్థితి వుంది. దాదాపు 3,13,443 మంది విద్యార్థులు ఏ కారణం చేత ప్రాథమిక విద్యకు దూరం అయ్యారు. ఒకసారి ఆలోచించాలని ఈ సభాముఖంగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ వైఫల్యాలకు కారణం ఎవరు అనేది ఒకసారి మనం పునశ్చరణ చేసుకోవలసిన అవసరం వుంది . 53,595 పాఠశాలలో రెండు వేల రూపాయల వంతున ఇప్పటివరకు కేటాయించడం జరిగింది. అది అంతా సక్రమంగా ఉపయెగపడుతున్నాయా, లేదా పరిశీలన చేయవలసిన అవసరం ఎంతైనా వుందని చెప్పి ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పాఠశాలలో రు.వ2,000/- దుర్వినియోగం అయ్యాయని చెప్పి పత్రికల్లో వార్తలు రావడం జరిగింది.
ఉ.11.00

నెల్లూరులో ఇటువంటి సంఘటనలు చాలా ఉన్నాయి. కావాలంటే పత్రికల కటింగ్స్‌ను మీకు పంపిస్తాను. దృశ్య, శ్రవణ విధానాలతో పాఠశాల విద్యను ఆధునీకరించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేయటం నిజంగా హర్షణీయమే, ఎంతగానో మెచ్చుకోవలసిన అవసరం ఉన్నది. ఆడియో, వీడియో ఎడ్యుకేషన్‌ద్వారా పిల్లలు ఎక్కువగా విద్యను అలవాటుచేసుకోవటానికి, చదువుకోవటానికి, జ్ఞప్తియందు ఉంచుకోవటానికి అవకాశం ఉంటుంది. అయితే ప్రస్తుతం ఉన్న 59,595 పాఠశాలల్లో ఎన్నింటిలో విద్యుచ్ఛక్తి ఉన్నదో ఒక్కసారి ఆలోచించుకోవాలి. కనీసం బిల్డింగ్స్ కూడా లేవు. బిల్డింగ్స్ కూడా లేకుండా వీడియో, ఆడియో పరికరాలను ఎక్కడ భద్రపరచుకోవాలి? విద్యుచ్ఛక్తి లేనప్పుడు వీడియో, ఆడియో పరికరాలద్వారా ఏవిధంగా మేలుజరుగుతుంది? ఈ విషయాలను మనం ఒక్కసారి ఆలోచించుకోవాలి. Harry Porter కథ గుర్తుకువస్తోంది. అద్భుతమైన శక్తితో పనిచేసే వ్యవస్థ వస్తే తప్ప మామూలు పరిస్థితుల్లో ఆడియో, వీడియో పరికరాలు పనిచేయవు. వీటి కొరకు బిల్డింగ్స్, ఎలక్ట్రిసిటి కల్పించాలి. ఎలక్ట్రిసిటి ఫ్రీగా ఇస్తే తప్ప ప్రభుత్వ పాఠశాలల్లో ఇవి పనిచేయించటం దుర్లభమైన విషయం. ప్రైవేటు యాజమాన్యంలో నడిచే చాలా పాఠశాలలకు గుర్తింపులేదు. ఇరుకు ఇళ్లలో, మురికి సందుల్లో పందులు, దోమలు ప్రక్కన తిరిగే వాతావరణంలో పిల్లలు చాలామంది చదువుకుంటున్నారు. పిల్లలకు నాణ్యమైన చదువు, ఆరోగ్యవంతమైన వాతావరణం అందించవలసిన బాధ్యత మన ప్రభుత్వంమీద, మన మీద ఉన్నది.

2003 నాటికి డిపెప్ పథకం క్రింద డి.ఎఫ్.ఐ.డి. ప్రోగ్రామ్‌ను రూ.172.62 కోట్లతో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, నెల్లూరు, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో అమలుచేయగా జరిగిన అభివృద్ధి కేవలం నామమాత్రమే. వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చుచేసి ఒక్కశాతం మాత్రమే మనం పెంచుకోగలిగామనే విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. ప్రభుత్వంవారు ఓపెన్ స్కూల్ సొసైటిద్వారా బాలబాలికలను విద్యావంతులను చేయాలని స్టడీ సెంటర్స్ పెట్టటం అనేది చాలా ఆనందదాయకమైన విషయం. అందరం సహకరిస్తాము. అయితే వారికి చాలా తక్కువ కేటాయింపులు చేశారు. కేటాయింపులను పెంచుకోవాలి. అలాగే వృత్తిపరమైన కోర్సెస్ కలిగి ఉన్న పాఠశాలలు దాదాపు 297 అని చెప్పారు. అటువంటి పాఠశాలలు గ్రామస్థాయిలో, మండలస్థాయిలో ఎక్కువగా ఉంటే చాలా బాగుంటుంది. ఆక్వాకల్చర్‌వంటి వృత్తివిద్యలను సామాన్య ప్రజలు, పేదప్రజలు నేర్చుకోవటానికి అవకాశం ఉంటుంది. గ్రామ, మండల స్థాయిల్లో వీటిని ప్రోత్సహించాలి. సెకండరీ, ప్రైమరీ విద్యను మెకన్సే ఇంటర్నేషనల్ కన్సల్టెన్సీ ద్వారా సర్వే చేపించామన్నారు. గ్లోబల్ కన్సల్టెన్సీ కన్నా నిపుణులు మనకు లేరా? మన దేశంలో, మన రాష్ట్రంలో, మన యూనివర్సిటీస్‌లో గ్లోబల్ కన్సల్టెన్సీకంటే ఉత్తమమైనవారు, మెరుగైనవారు మనకున్నారు. అటువంటిది మనవారిని వదిలేసి ఎందుకు ఈ ఫారిన్ కల్చర్‌కు పోతున్నాము? ఎందుకు గ్లోబల్ ఏజన్సీస్ అని ముందుకుపోతున్నాము? ఈ విషయాలు మనం ఆలోచించాలి. యూనివర్సిటీస్‌లో ఎంతోమంది స్కాలర్స్, డాక్టర్స్, పి.హెచ్.డి.లు ఉన్నారు. వారిని దీనికి ఉపయోగించుకోవాలి. డబ్బు ఆదా చేసుకోవచ్చు. దానిద్వారా నాలుగైదు స్కూల్స్ , క్లాస్‌రూమ్స్ కట్టించుకోవచ్చు. ప్రపంచబ్యాంక్ ఏదైతే ఆదేశిస్తుందో అదే చేయాలనే మాట మాత్రం మీరు పట్టించుకోవద్దని సభాముఖంగా తెలియచేస్తున్నాను.

2002 సంవత్సరంనుండి ఎంపిక చేసిన కళాశాలల్లో వేల్యూ యాడెడ్ కోర్సెస్ ప్రారంభిస్తున్నారు. ఆ కోర్సెస్ వెనుకబడిన ప్రాంతాలలో ప్రారంభిస్తే ఎంతో బాగుంటుంది. ఈ కోర్సెస్ ప్రారంభించటంవల్ల ప్రజలకు మేలుజరుగుతుంది. సెకండరీ విద్య కొరకు మనం స్థానికసంస్థలకు 2001-02 సంవత్సరానికి కేటాయించిన మొత్తం దాదాపు రూ.67,09,63,000 కాగా మనం అందులో 2002 సంవత్సరంలో రూ.19 కోట్లు ఖర్చుచేయకుండా నిలిపాము. స్కూల్ ఎడ్యుకేషన్, స్కాలర్‌షిప్స్ కోసం 2001-02లో రూ.1.75 కోట్లు కేటాయించగా 2002-03 సంవత్సరంలో రూ.1.40 కోట్లు మాత్రమే కేటాయించి భారీగా కోత విధించారు. దానివల్ల స్కూల్ ఎడ్యుకేషన్ ఏవిధంగా అభివృద్ధి చెందుతుందని మీద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ఇటీవలకాలంలో డ్రాప్ అవుట్స్ ఇంకా ఎక్కువ అవుతున్నాయి. ప్రతిదానికి ప్రపంచాన్నిగురించి, ఇతర రాష్ట్రాలగురించి మనం మాట్లాడుతున్నాము. వాటిని దృష్టిలో పెట్టుకుంటే ఈనాడు మన రాష్ట్రంలో 41% డ్రాప్ అవుట్స్ ఉన్నాయి. No doubt, డ్రాప్ అవుట్స్ చాలా శాతం తగ్గాయి. ఎంత తగ్గినప్పటికీ ఇంకా 41% ఉంది. చదువురానివారు ఈ ప్రపంచంలో కన్పించకూడదనే ఉద్దేశ్యంతో మనం ముందుకుపోతున్నాము. ఇం కా 41% డ్రాప్ అవుట్స్ ఉన్నాయంటే అది మన అసమర్థతకు నిదర్శనం అవుతుంది.

2002-03 సంవత్సరంలో సంస్కృత పాఠశాలలను ఆధునీకరించటం కోసం రూ.30.88 లక్షలు కేటాయించారు. ఇది ఏ మూలకు సరిపోతుందో ఒక్కసారి ఆలోచించమని మనవిచేస్తున్నాను. సంస్కృతం అనేది గతంలో మన మాతృభాష. దేశానికి వన్నె తెచ్చిన భాష సంస్కృతం. ఆ భాషను అభివృద్ధి చేయవలసిన బాధ్యత మన భుజస్కంధాలపై ఉన్నది. మైనారిటీల కోసం మదర్సాలను నిర్మించారు. ఈ మదర్సాలను ఆధునీకరించేందుకు 2001-02 మరియు 2002-03 సంవత్సరాలు కలిపి రూ.50 లక్షలు మాత్రమే కేటాయించారు. ఈ కొంత మొత్తంతో ఏవిధంగా ఆధునీకరణ చేస్తాము? ఏవిధంగా ఆ కొంత మొత్తం సరిపోతుందనేది మనం ఒక్కసారి ఆలోచించాలి. కంప్యూటర్స్ ఉండే మదర్సాలను ఈ చిన్న మొత్తంతో ఏవిధంగా ఏర్పాటుచేయగలము? ఏవిధంగా వాటిని తీసుకురాగలమనేది మీరు ఆలోచించి ఈ కేటాయింపులను పెంచవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. జిల్లా ప్రాథమిక విద్యా పథకం అంటే డిపెప్ కొరకు రూ.215 కోట్లు కేటాయించి కేవలం రూ.148 కోట్లు మాత్రమే ఖర్చుచేశారు. ఇది మనయొక్క ఇన్‌ఎఫిషియెన్సీ కాదా అని ప్రశ్నిస్తున్నాను. కేటాయించిన మొత్తం కూడా ఖర్చుచేయలేకపోతున్నామంటే ఎటువంటి పరిస్థితి ఉందో ఒక్కసారి ఆలోచించాలి. ఇటువంటి కేటాయింపులు చాలా ఉన్నాయి. ఆశ్రమ పాఠశాలలో సుమారు రూ.30 లక్షలు ఖర్చుకాకుండా మిగిలిపోయింది. ఇది పేదవారి కోసం, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారి కోసం కేటాయించిన మొత్తం. ఎస్.సి.ల కోసం కేటాయించేదే చాలా స్వల్ప మొత్తం. ఆవిధంగా కేటాయించిన స్వల్పంలోనే మొత్తం డబ్బు ఖర్చుచేయలేదు. ప్రాథమిక స్థాయిలో నాన్‌ఫార్మల్ విద్య కోసం రూ.60 లక్షలు కేటాయిస్తే రూ.37 లక్షలు మాత్రమే ఖర్చుచేశారు. ఇటువంటి పరిస్థితులు నెలకొని ఉన్నాయి. 1995-96 సంవత్సరంనుండి మొత్తం రెవెన్యూ పద్దుల క్రింద మన దేశంలో క్రీడలు, కళలు, సంస్కృతి కోసం కేటాయించే మొత్తం 16.15% ఉంటే ఈనాడు 2001-02 సంవత్సరం నాటికి బడ్జెట్ అంచనాల్లో అది 15.95%నికి తగ్గింది. ఎప్పటినుండో వస్తున్న సంస్కృతి, కళలు, క్రీడలను మనం ఎంతగానో ప్రోత్సహిస్తే బాలలో ఉండే సృజనాత్మకత వెలికిరావటానికి అవకాశం ఉన్నది. అటువంటి అవకాశాలను మనం అణగద్రొక్కటం న్యాయం కాదు.
ఉ.11.10

మీరు బడ్జెట్‌లో కేటాయింపులు ఏమిచేస్తున్నారో వాటిని ఖర్చుచేయకూడదనే భావన ప్రభుత్వంముందు ఉందా లేక డబ్బులేక ఖర్చుచేయటంలేదా? ఈ భావన విద్యార్థులలో కలుగుతుంది. కేటాయింపులు ఉన్నప్పటికీ అవి ఖర్చుకావటంలేదంటే మనం నాలెడ్జ్ పార్క్‌లను ఏవిధంగా డెవలప్‌చేస్తామో ఒకసారి ఆలోచించుకోవలసినదిగా కోరుతున్నాను. రెండు వేల సంవత్సరానికి సంబంధించి కాగ్ నివేదిక వెల్లడించిన కఠోర సత్యాలను ఒకసారి చూస్తే 2005 సంవత్సరంనాటికి మనం సంపూర్ణ అక్షరాస్యతను ఏవిధంగా సాధించగలమనే అనుమానం కలుగుతుంది. షెడ్యూలు తెగలకు సంబంధించిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహిస్తామని ప్రభుత్వం చెప్పటం జరిగింది. ఇది చాలా సంతోషకరమైన విషయం. అయితే మీరిచ్చిన బడ్జెట్

పుస్తకంలోని 19వ పేజీలోని కేటాయింపులు చూసినట్లయితే కనీసం ఒక్క పైసా కూడా దానికి కేటాయించినట్లు కనిపించడం లేదు. దీనితో షెడ్యూల్డ్ తెగలకు సంబంధించిన విద్యార్థుల ప్రత్యేక శిక్షణా తరగతులు ఆగిపోయినట్లేనా అన్న భావన కలుగుతుంది. ఇంటర్మీడియెట్, డిగ్రీ, విశ్వవిద్యాలయ స్థాయి విద్యార్థులకు ఇటువంటి ప్రత్యేక శిక్షణా తరగతులు ఏర్పాటుచేయటం మంచిదే. కాని ఆచరణలో దానియొక్క ఫలితాలు అడుగంటిపోతున్నాయన్న సంశయం ప్రతి ఒకరికీ కలుగుతుంది. ఈ బడ్జెట్ చూస్తే అటువంటి అనుమానం ప్రతి ఒక్కరిలోనూ తలెత్తుతుంది. అయితే మన రాష్ట్రంలో చదువుకుంటున్న విద్యార్థుల సంఖ్య రాను రాను ప్రతి సంవత్సరం పెరగటం ఒకరకంగా అభినందించదగ్గ విషయమే. గత సంవత్సరంలో 4.73 లక్షలు విద్యార్థుల సంఖ్య ఉంటే ఈ సంవత్సరం ఈ సంఖ్య 5.02 లక్షలకు పెరిగింది. ఇది చాలావరకు అభినందించదగ్గ విషయం. అయితే ఈ సందర్భంలో ఒక విషయాన్ని ప్రస్తావించకతప్పదు. విద్యార్థుల సంఖ్య పెరగుతున్న విధంగా అధ్యాపకుల సంఖ్య కూడా పెరగవలసి ఉన్నది. కాని ఆవిధంగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అధ్యాపకుల సంఖ్య పెరగటంలేదనే విషయాన్ని నేను ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నాను. ముఖ్యంగా మేథ్స్, సైన్స్, సోషల్ స్టడీస్, హిందీ, తెలుగు సబ్జెక్ట్స్ ఉపాధ్యాయుల ఖాళీలు చాలా స్కూల్స్‌లో ఖాళీగా ఉన్నాయి. అదేవిధంగా సంస్కృతం టీచర్ల పోస్టులు కూడా చాలాచోట్ల ఖాళీగా ఉన్నాయి. అధ్యాపకులు లేకపోయినందువల్ల విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం ఏవిధంగా పెరుగుతుంది? విద్యార్థులు ఉత్తీర్ణులు కాకపోవటంవల్ల తల్లితండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకు పంపటానికి వెనుకాడుతున్నారన్న విషయం మీరు గమనించారా అని ప్రశ్నిస్తున్నాను. అదేవిధంగా కళాశాలలో యూనిట్ టెస్ట్స్, అసైన్‌మెంట్ టెస్ట్స్ తప్పనిసరిగా నిర్వహించి విద్యార్థుల ఉత్తీర్ణతా శాతాన్ని పెంచటానికి చర్యలు తీసుకుంటామన్నారు. చాలా మంచిది. ఇది కూడా చాలా అభినందించదగ్గ పరిణామమే. అయితే అటువంటి టెస్ట్‌లు నిర్వహించటానికిగాని, అటువంటి టెస్టులకు విద్యార్థులను ప్రిపేర్ చేయడానికి గాని అవసరమైన తరగతులు విద్యార్థులకు బోధించటానికిగాని అవసరమైన సంఖ్యలో అధ్యాపకులను కూడా నియమించవలసిన బాధ్యత కూడా ప్రభుత్వం మీద ఉందన్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఆ విషయంలో తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. విద్యార్థుల సంఖ్యతో సమానంగా అధ్యాపకుల సంఖ్య లేనందున యూనిట్ టెస్ట్‌లు, అసైన్‌మెంట్ టెస్ట్‌లు నిర్వహించే స్థితిలో ప్రభుత్వ కళాశాలలు లేవని మనవిచేస్తున్నాను. పిండి లేకపోతే రొట్టె ఏవిధంగా తయారవుతుందో ఆలోచించవలసినదిగా కోరుతున్నాను. ఈనాడు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను చూస్తుంటే విద్యారంగాన్ని పూర్తిగా ప్రైవేటుపరం చేయబోయే పోకడలు, పరిస్థితులు కన్పిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో పేదవాడికి చదువులేకపోయినా పర్వాలేదనే భావం కలుగుతుంది. దానికి నిదర్శనం మన రాష్ట్రంలో వీధి వీధినా పుట్టగొడుగుల్లా ప్రైవేటురంగంలో పెరిగిపోతున్న స్కూళ్లు మరియు జూనియర్ కళాశాలలే. ఈవిధంగా ప్రైవేటు జూనియర్ కళాశా లలు విపరీతంగా పెరిగిపోవటం ఒక బ్యాడ్ సిగ్నల్. ప్రభుత్వపరమైన స్కూళ్లను క్రమేపీ తగ్గించి వేసి, మూసివేసి ప్రైవేటురంగానికి అప్పగించే పోకడలు కన్పిస్తున్నాయి. మీరు ఎస్.సి. విద్యార్థుల చదువు సామర్థ్యాన్ని పెంచాలనే ఉద్దే శ్యంతో రూ.4 లక్షలు విలువైన పథకాన్ని సిద్ధం చేశామని చెప్పారు. ఒక కళాశాలకు 30 మంది విద్యార్థుల చొప్పున దాదాపు 11 కళాశాలల్లో మొత్తం 330 మంది విద్యార్థులకు ఈ సదుపాయం కల్పించటం జరుగుతుందని చెప్పారు. దీనికి ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. ఇది చాలా మంచి కార్యక్రమమే అని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, మీరు చాలా డిమాండ్స్ డిస్కషన్‌కు పెట్టారు. ఆయా డిమాండ్స్‌కు సంబంధించి సభ్యులు ప్రస్తావించిన అంశాలపై సమాధానం చెప్పే మంత్రులు ఎవరూ సభలో లేనందున సభ్యుల మాటలు అరణ్య రోదనలు మాత్రమే అవుతున్నాయి. వాటిని ఎవరు నోట్ చేసుకుంటారు? కాబట్టి ఆయా మంత్రులను పిలిపించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: దీంట్లో భాగంగా ఎస్.సి. విద్యార్థులకు ఎమ్.సెట్‌కు కావలసిన కోచింగ్స్ ఇవ్వటం, మోడల్ పేపర్స్ మరియు మెటీరియల్ వారికి అందించటం దీనియొక్క ఉద్దేశ్యమని ప్రభుత్వం చెబుతున్నది. ఇది చాలా మంచి పథకమే. కాని దానికి కేటాయించిన రూ.4 లక్షలు మాత్రం ఏ మూలకు సరిపోతాయని నేను ప్రశ్నిస్తున్నాను. ఇదికూడా కేవలం 11 కళాశా లలో 330 మంది విద్యార్థులకు మాత్రమే వర్తింపచేస్తామని చెప్పటం ఎంతవరకు సబబు? ఇంకా రాష్ట్రంలో దాదాపు 549

కళాశాలల్లో చదువుతున్న ఎస్.సి. విద్యార్థులు దీనికి అనర్హులు అనుకుంటున్నారా? కాబట్టి రాష్ట్రంలోని అందరు ఎస్.సి. విద్యార్థులకు దీనిని వర్తింపచేయటానికి ఇంకా ఎక్కువ బడ్జెట్ కేటాయించి ఈ సదుపాయం కల్పించవలసినదిగా కోరుతున్నాను. ఇకపోతే కామర్స్ విభాగంలో 7 రకాల నూతన కోర్స్‌లు, అదేవిధంగా ఆర్ట్స్ విభాగంలో దాదాపు 21 క్రొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నామని చెబుతున్నారు, చాలా సంతోషం. కాని మీ ప్రభుత్వం తెలుగుభాషకు ఇస్తున్న ప్రాధాన్యత చూస్తే మనం మద్రాసు రాష్ట్రంనుండి విడిపోయి ఎందుకు ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డమా అనిపిస్తోంది. ఇంటర్‌లో తెలుగుభాషను ద్వితీయభాషగా పరిగణించకపోవటం చాలా బాధాకరమైన విషయం. కాబట్టి ఇంటర్‌లో తెలుగుభాషను ద్వితీయభాషగా పరిగణించాలని, అదేవిధంగా అన్ని కోర్సుల్లోనుబోధనా భాషగా తెలుగుభాషను కంపల్సరీగా చేయాలని కోరుతున్నాను. ఒకసారి నిర్వహణ బడ్జెట్ చూస్తే 2002-03 సంవత్సరానికి సంబంధించి ఉన్నతవిద్యకు మీరు కేటాయించిన బడ్జెట్ వివరాలు పుస్తకంలోని 9వ పేజి ప్రకారం కళాశాలలో సైన్స్ కోర్సును ఈ సంవత్సరం కూడా కొనసాగిస్తున్నట్లు ప్రచురించారు. దీనినిబట్టి చూస్తే సైన్స్ కోర్సును మీరు సంవత్సరం సంవత్సరం తాత్కాలికంగా పొడిగించడమో, కొనసాగించడమో చేస్తూ వచ్చి ఎప్పుడో ఒకసారి తీసేసేలాగా కన్పిస్తున్నది.
ఉ 11.20

అంటే దాన్ని ఎప్పుడో ఒకసారి ఆపేసే పరిస్థితి వుందనే అనుమానం, సందేహం అటు విద్యార్థులకు, ఇటు తల్లిదండ్రులకు వుందని తెలియజేస్తున్నాను. ప్రాథమిక విద్య, కళాశాల విద్య, విశ్వవిద్యాలయ విద్య ఇవన్నీ కూడా చాలా విలువైనవి, ముఖ్యమైనవి. దేశంలో అన్ని రంగాలను అభివృద్ధి చేయాలంటే ఉన్నత విద్య తప్పని సరి అని మనవి చేస్తున్నాను. సంపూర్ణ అక్షరాస్యత అంటే కేవలం సంతకం పెట్టడం వరకే అన్నది సరైనది కాదని మనవి చేస్తున్నాను. ఉన్నత విద్యపై ప్రభుత్వ చిన్న చూపును, నిధుల కోతను ఒకసారి పరిశీలిస్తే, ఆంధ్రరాష్ట్రంలో విద్యారంగం అనే రథాన్ని ఇక రాబోయే రోజుల్లో ప్రైవేటు వ్యక్తులే నడుపుతారనే పరిస్థితి, ఆ దృశ్యం మాకళ్ల ముందు కదలాడుతోందని నేను మనవి చేస్తున్నాను. ఆ రథాన్ని ప్రభుత్వం వదలేస్తోందనే భావన ఏర్పడిందని తెలియజేస్తున్నాను.

ప్రభుత్వ కళాశాలల్లో ఎస్.సి. విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను ఉచితంగా ఇస్తున్నారు. అది ఈనాటిది కాదు, ఎప్పటి నుంచో ఆవిధంగా ఎస్.సి. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ఉచితంగా ఇచ్చే పద్ధతి వుంది. అయితే ఎయిడెడ్ కళాశాలల్లో గాని, ప్రైవేటు కళాశాలల్లో గాని వున్నటువంటి ఎస్.సి. విద్యార్థులకు ఈ సౌకర్యం ఎందుకు కల్పించడం లేదని మీద్వారా ప్రభుత్వాన్ని నేను ప్రశ్నిస్తున్నాను. మూడు నెలలకొకసారి కూడా ఎయిడెడ్ కళాశాలల్లో సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదనే విషయాన్ని మాత్రం ఖచ్చితగా ఆలోచించవలసిన అవసరం వుంది. ప్రభుత్వ కళాశాలల్లో కూడా సక్రమంగా నెలకు జీతాలు ఇవ్వడం లేదు. అదే విధంగా డిగ్రీ కళాశాలల్లో లెక్చరర్స్‌కు యుజిసి అరియర్స్ ఇవ్వడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం యుజిసి అరియర్స్‌ను కేంద్రం నుంచి తెచ్చుకోవడం జరిగింది . కాని ఇప్పటి వరకు దాన్ని లెక్చరర్స్‌కు ఇవ్వకపోవడ మన్నది సమంజసంగా లేదు. యుజిసి అరియర్స్‌ను వారికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నాను. గత అసెంబ్లీ సమావేశాలలో ఈ అరియర్స్ గురించి అడిగినపుడు, మేము తప్పకుండా చెల్లిస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బులు మీదగ్గర వున్నాయి, కాని ఇప్పటి వరకు ఆ అరియర్స్‌ను చెల్లించలేదు. దాదాపు మూడు నెలల పాటు జీతాలు పెండింగులో పెట్టడం జరుగుతోంది, యుజిసి నుంచి నిధులు వచ్చినప్పటికీ కూడా జీతాలు పెండింగులో పెట్టవలసిన అవసరం ఏముంది?

గతంలో ప్రభుత్వం ప్రైవేటు కళాశాలలకు స్పెషల్ గ్రాంట్స్ ఇచ్చేది. కళాశాలల అభివృద్ధికి, అక్కడ వాతావరణం బాగు చేయడం కోసం, క్లీన్ అండ్ గ్రీన్‌ను ఏర్పాటు చేసుకోవడం కోసం ఈ స్పెషల్ గ్రాంట్సును ఇచ్చే వాళ్లు. ఈరోజు మీరు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రతి నెల మూడవ శనివారం ఏర్పాటు చేస్తున్నారు. కాని విద్యాలయాలలో మాత్రం క్లీన్ అండ్ గ్రీన్ చేసుకోవద్దని, మీకు ఇచ్చే నిధులు క్లీన్ అండ్ గ్రీన్ అయిపోయాయని ప్రభుత్వం చెబుతోంది. కాబట్టి ఈ కళాశాలలకు ఎప్పటి మాదిరిగానే స్పెషల్ గ్రాంట్సు ఇవ్వాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను.

యూనివర్శిటీ కేటాయింపుల్లో కూడా చాలా భారీగా కోత విధించడం జరిగింది. మీరు అభివృద్ధి వైపు నడుస్తున్నారో, లేక తిరోగమనం వైపు నడుస్తున్నారో ఒకసారి ఆలోచిస్తే అర్థం అవుతుంది. తెలుగును బోధనా భాషగా అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలనే ఉద్దేశ్యంతో, సత్‌సంకల్పంతో 1968వ సంవత్సరంలో తెలుగు అకాడమీని స్థాపించడం జరిగింది. తెలుగు భాష అభివృద్ధి కోసం అధికార భాషా సంఘాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. కాని కళాశాలల్లో తెలుగు ద్వితీయ భాషగా వుండడానికి కారణమేమిటో మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, తెలుగు అకాడమీ చేసే నిర్వాహకం గురించి ఒకసారి ఆలోచన చేస్తే, 1968 నుంచి ఈరోజు వరకు కూడా తెలుగు నిఘంటువును సంపూర్ణంగా పూర్తి చేయలేని అసమర్థ పరిస్థితుల్లో ఈ తెలుగు అకాడమీ వుందని మనవి చేస్తున్నాను. అదే ప్రైవేటు రంగంలో వున్న ''ఈనాడు'' తయారు చేసిన తెలుగు నిఘంటువు సంపూర్ణంగా, మంచిగా వుంది, ఇదేనా మన అకౌంటబిలిటీ? అని ప్రశ్నిస్తున్నాను. తెలుగు అకాడమీలో ఎంతో మంది మేధావులున్నారు. అకాడమీకి ఇచ్చిన గ్రాంట్లు ఏమైపోతున్నాయో, ఎవరు తినేస్తున్నారో అర్థం కాని పరిస్థితుల్లో ప్రభుత్వం వుంది. వీరందరూ కూడా తెలుగు నిఘంటువు తయారు చేయడంలో గాని, ప్రచురణలో గాని కొంత శ్రద్ధ తీసుకునేలా, నిధులన్నింటినీ కూడా సక్రమంగా వినియోగించేటట్లు చూడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, విశ్వవిద్యాలయాలలో వుండే ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్స్ గురించి ఒకసారి ఆలోచన చేస్తే, కౌన్సిల్‌లో మెంబర్స్‌గా వుండే వాళ్ల టెర్మ్ ముగిసినప్పటికీ కూడా వాళ్లనే కంటిన్యూ చేస్తున్నారు. విద్యా రంగంపైన, విద్యాలయాలపైన, విద్యపైన కనీస గౌరవం లేనటువంటి చాలా మందిని ఈ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో నియమించడం జరుగుతోంది. దానికి అర్హులైన వారు, అనుభవజ్ఞులు, సెక్రటరీలు చాలా మంది అటు డిపార్టుమెంటులోను, ఇటు కాలేజీలలోను, ప్రొఫెషన్‌లోనూ వున్నారు. వారికి ఎందుకు స్థానం కల్పించడం లేదు? కనీసం ఏ అథారిటీ లేకుండా, వారికి ఇష్టమైన కాలేజీకి వెళ్లి అక్కడ ఎగ్జామినేషన్స్ జరుగుతుంటే అందులో వీళ్లు ఇంటర్‌ఫియర్ కావడం దురదృష్టకరం . ప్రైవేటు కళాశాలల కరస్పాండెంట్లను, వ్యాపారం చేసుకునే ప్రైవేటు వ్యక్తులను ఈ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్స్‌లో మెంబర్స్‌గా నియమిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా సభా దృష్టికి తీసుకొస్తున్నాను.

అధ్యక్షా, వివిధ కళాశాలల్లో అధ్యాపకుల పోస్టులు ఎన్నో ఖాళీగా వున్నాయి. ఎక్కువ భాగం డిగ్రీ కాలేజీలలో వుండే కోర్సులు, లాంగ్వేజెస్‌కు సంబంధించిన పోస్టులు ఖాళీగా వున్నాయి. ఈ ఖాళీలను భర్తీ చేయకుంటే ఆ కోర్సులను చెప్పడానికి ఎవ్వరూ వుండరని మనవి చేస్తున్నాను. ఇటువంటి పరిస్థితుల్లో కాలేజీలలో వుండే వాళ్లను ప్రమోట్ చేసి యూనివర్శిటీలకు పంపించవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా జూనియర్ కాలేజీలలో వుండే అర్హులైన వ్యక్తులను ప్రమోట్ చేసి డిగ్రీ కాలేజీలకు పంపే కార్యక్రమాని చేపట్టండి. లేకపోతే కళాశాల విద్య సర్వ నాశనం అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. ఎందుకంటే అ పోస్టులన్నీ ఖాళీగా వున్నాయి, వాళ్లకు ప్రమోషన్స్ ఇవ్వండి.

అధ్యక్షా, ప్రభుత్వం ప్రకటించిన బడ్జెటు వల్ల తమ బ్రతుకులు, జీవన ప్రమాణాలు మెరుగవుతాయని ప్రజలంతా కూడా ఆనంద డోలికల్లో వుంటారు. కాని ఈరోజు మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2002–2003కు సంబంధించి ప్రవేశపెట్టిన బడ్జెటును ఒకసారి చూస్తే, ప్రజలు కన్నీరు కార్చడం తప్ప మరొకటి కనిపించడం లేదు. ఆ బడ్జెటు అంతా కూడా ప్రపంచ బ్యాంకు ముద్రించినటువంటి పుస్తకంగా మాకు కనిపిస్తోందని మనవి చేస్తున్నాను. రాష్ట్రాన్ని బాగు చేసేందుకు మన తెలివితేటలు ఉపయోగించినట్లుగా ఈ బడ్జెటు పుస్తకం కనబడడం లేదని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, విద్య శీలాన్ని పెంపొదిస్తుంది, బ్రతుకుతెరువును, దేశ భక్తిని, కర్మ సిద్ధాంతాన్ని నేర్పిస్తుందని ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నాను. మన రాష్ట్ర బడ్జెటులో విద్యకు కేటాయించిన కేటాయింపులను మనం ఒకసారి గమనిస్తే, ఇక మనకు చదువుకునే అదృష్టం లేదనే భావన కలుగుతోంది. ఒకప్పుడు అప్పు చేయడమన్నది అవమానంగా భావించే వాళ్లు కాని ఈరోజు అప్పును అభివృద్ధిగా అభివర్ణిస్తోంది ఈ ప్రభుత్వం . ఉద్యోగులలో, విద్యార్థులలో సృజనాత్మక శక్తిని పెంపొందించే విధంగా నాలెడ్జ్ సొసైటీని ప్రభుత్వం స్థాపించాలని ఈ సభా ముఖంగా

అభ్యర్థిస్తున్నాను. విద్యా రంగంలో కళాశాల విద్యకు, ఉన్నత విద్యకు, సాధారణ విద్యకు ఎక్కడా కూడా పెద్ద మొత్తంలో కేటాయింపులు చేయకుండా కోతలు విధించడం శోచనీయమని మనవి చేస్తున్నాను. ఈ మధ్య యూజర్స్ ఛార్జెస్ పేర పేద ప్రజల నుంచి సొమ్మును రాబట్టడానికి ప్రభుత్వం ఒక కొత్త కిటుకును కనిపెట్టింది.

ఉ.11.30

పేద ప్రజలకు వ్యాధులు వస్తే యూజర్స్ ఛార్జెస్ వసూలు చేస్తూ, విద్యా రంగాన్ని ఎలా గట్టెక్కించగలరు? పాలిటెక్నిక్ విషయంలో 15-3-2000 నాడులెక్చరర్స్ వేతనం గురించి చేసిన అభ్యర్థన సవరిస్తామని అన్నారు. ఇప్పటి వరకు సవరించలేదు. అసెంబ్లీ సమావేశాలు ముగిసే లోపు వేతన సవరణ చేస్తామన్నారు. అది ఎండమావులుగా మారే పరిస్థితి ఉంది. బడ్జెట్‌ను ఖర్చు పెట్టలేని పరిస్థితిలో ఉన్నారు. ఖర్చు పెట్టడానికి నిధులు లేవని ప్రజలందరూ అనుకుంటున్నారని, అది సత్యమని మనవి చేస్తున్నాను. ఈ రోజు ఉన్నత విద్యకు, పాఠశాల విద్యకు, స్కూల్సుకు, కాలేజిలకు, యూనివర్సిటీలకు కేటాయింపులు పెంచవలసిన అవసరం ఉందని కన్‌సర్న్‌డ్ మంత్రులందరినీ కోరుతున్నాను. గత సంవత్సరం మాదిరిగా కాకుండా ఈ సంవత్సరం ఖర్చు పెట్టవలసిందిగా కోరుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎమ్.ధర్మారావు: అధ్యక్షా, ఈ రోజు మనం డిమాండ్సు మీద విద్యకు సంబంధించిన చర్చ ప్రారంభించాము. గత 55సంవత్సరాలలో సుమారు40 సంవత్సరాలు కాంగ్రెసు ప్రభుత్వం పరిపాలనలో కొనసాగింది. తరువాత వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం కొంతవరకు చేసిందని చెప్పవచ్చు. నిరక్షరాస్యతను పెంచి పోషించడంలో ప్రధాన బాధ్యత కాంగ్రెసు పోషించవలసి ఉంటుంది. దీనిలో ఏ రకమైన మీమాంస లేదు. విద్య లేకపోవడం వల్ల పేదరికం వస్తుంది. పేదరికంతోపాటు వారికి కావలసిన భౌతికమైన సదుపాయాలు అందించడంలో అనేకమైన లోపభూయిష్టమైన పంచవర్ష ప్రణాళికలు ప్రవేశపెట్టి యావత్ దేశాన్ని ప్రధానంగా రాష్ట్రంలో విద్యకు అగ్రస్థానం ఇవ్వ వలసిన అవసరాన్ని గమనించకుండా అథో స్థానానికి తీసుకొని వెళ్లిన విషయాన్ని ఒకసారి గుర్తు చేసుకోవాలి. ఈ సందర్భంగా ప్రాథమిక విద్యా శాఖామంత్రిగారి బడ్జెట్‌ను అభినందిస్తున్నాను. సుమారు రు.3300కోట్లు ప్రాథమిక విద్యకు కేటాయించడం హర్షించదగ్గ విషయం . దురదృష్టకరమైన విషయం ఏమిటంటే సుమారు 95 శాతం జీతభత్యాలకే సరిపోతుంది. బ్లాక్‌బోర్డులకు, చాక్‌పీసులకు, పిల్లలకు అవసరమైన మౌలిక సదుపాయాలకు, మహిళలకు, చిన్నపిల్లలకు అవసరమైన బాత్‌రూమ్, మరుగుదొడ్ల గురించి కనుమరుగు అవుతున్నాయి. దీని విషయం ఏమిటని అడుగుతున్నాను. కేవలం పాఠశాలల సంఖ్య, పిల్లల సంఖ్య పెరిగితే సరిపోదు. మౌలికమైన సదుపాయాలు ఏర్పాటు చేయడంలో దూరదృష్టితో ఉన్నప్పటికీ, వాటిని అందించడంలో రాష్ట్రం విఫలం అవుతుంది. దీనిపై తప్పనిసరిగా శ్రద్ధ పెట్టాలి. కంటింజెంట్ గ్రాంట్సు కనుమరుగు అయ్యాయి. స్కూల్ భవనానికి సంబంధించిన రంగులు, చాక్‌పీసులు మొదలైన వాటిని గ్రామంలో ఉండే పెద్దలు, టీచర్సు అందరూ కలిసి కొనే పరిస్థితి ఉంది. అటువంటి పరిస్థితి వందలాది స్కూల్సుకు ఉంది. కేంద్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా యాభై సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టింది. దానికి సంబంధించి ఎన్‌డిఎ ప్రభుత్వాన్ని , వాజ్‌పేయిగారి ప్రభుత్వాన్ని సమర్థిస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం నిర్బంధ ప్రాథమిక విద్య కోసం ప్రయత్నం చేస్తుంది. దానిని అన్ని రాష్ట్రాలలో అమలు చేయాలని, దానికి సంబంధించి ఒక శాసనం చేయవలసి వస్తే ప్రభుత్వం ముందుకు వస్తే , మనందరం కూడా దానిని సపోర్టు చేయాలి. రాబోయే రోజులలో నిరక్షరాస్యతను నిర్మూలించడానికి కృషి చేయవలసిన బాధ్యత ఉంది. అది అందరి బాధ్యత. కేంద్ర ప్రభుత్వం సర్వ శిక్షణ అభ్యాన్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. అన్నిటి కంటే ఉత్తమమైన కార్యక్రమం . రాష్ట్రంలో ప్రాథమిక స్థాయిలో ప్రతి కిలోమీటరు పరిధిలో స్కూల్ ఓపెన్ చేయడం ఉన్నతమైనది. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు సక్రమంగా వినియోగించడం దాని ప్రాధాన్యతను చేపడుతుంది. కేంద్రం సర్వ శిక్షణ అభ్యాన్ 2007కు ప్లాన్ చేసిన దానికి కావలసిన నిధులను సమకూరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆ కార్య్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలి. అన్ని రాజకీయ పార్టీలు, అన్ని శాఖల వారు కలిసి కృషి చేస్తే ఈ కార్యక్రమం సక్సెస్‌ఫుల్‌గా ముందుకు పోతుంది. గ్రామీణ ప్రాంతాలలో

నిరుపేదలుగా నివసిస్తూ దౌర్భాగ్య పరిస్థితిలో ఉన్న పేద వర్గాలను ఆదుకునే రీతిలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. దేశం యొక్క ప్రయోజనాన్ని కాపాడుటకు, భారత దేశ మనుగడకు , భావి పౌరులు ముందుకు వెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించకూడదు. అవసరం అయితే కేంద్ర ప్రభుత్వం వద్ద నుండి నిధులు తెచ్చి విద్యను ముందుకు తీసుకువెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని అభినందిస్తున్నాను. పల్లెటూర్లలో జెడ్‌పి స్కూల్సు ఉన్నాయి. ఆంధ్ర ప్రాంతంలో మున్సిపాలిటీ క్రింద ఉన్నాయి. తెలంగాణా ప్రాంతంలో అర్బన్ ఏరియాలలో ఉన్న స్కూల్సు అధ్వాన్నంగా ఉన్నాయి. నా నియోజక వర్గం హన్మకొండలో తొమ్మిది హైస్కూల్సు ఉన్నాయి. ఆస్కూల్సుకు కావలసిన నిధులు ఎవరు ఇస్తారు? ఎవరూ ఏమి చేయలేని పరిస్థితి ఉంది. ప్రభుత్వ పాఠశాలలు అర్బన్ ఏరియాలలో కనుమరుగు అవుతున్నాయి. ప్రయివేటు యాజమాన్యాలు పైకి వస్తున్నాయి. నిజాం కాలం నాడు గుర్రపుశాలల్లో ఈ రోజు పాఠశాలలు నడుస్తున్నాయి.

ఉ. 11.40

తప్పకుండా తెలంగాణా ప్రాంతమే కాదు ఆంధ్ర ప్రాంతంలో మునిసిపాలిటీల ఆధ్వర్యంలో నడుస్తోంది. తెలంగాణాలో లేదు కనుక ఆ విషయం పరిశీలించాలి. జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో, గవర్నమెంట్ పాఠశాలలలో పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. 10వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్స్ ఆధారంగా గ్రామీణ ప్రాంతాలలో కానీ సిటీలలో కానీ జడ్.పిలలో అదనపు తరగతులు పెట్టుకున్నాము. కనీసం మరమ్మత్తులు చెయ్యడానికి రు. 5 వేలు కూడా ఉండవు. నల్లాలు లేవు. కనుక ఈ రకమైన వసతుల మీద దృష్టి పెట్టాలి.

హయ్యర్ ఎడ్యుకేషన్‌కి వచ్చే సరికి బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియెట్ చేసిన నిర్వాకం వల్ల ప్రైవేటు విద్యా సంస్థలు పుట్టుకు వస్తున్నాయి. వాస్తవమే. ప్రైవెటైజేషన్‌కు మొగ్గుతున్నారు. దానిలో మీమాంస లేదు. ప్రైవెటైజేషన్ జరగవలసిందే. రాష్ట్రంలో అన్ని రంగాలలో గవర్నమెంట్ కానీ ఎయిడెడ్ కానీ, అన్‌ఎయిడెడ్ కానీ 2,592 కళాశాలలు ఉన్నట్లు నమోదయింది. కాలేజ్ ఎడ్యుకేషన్‌లో 1080 డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. వాటికి కావలసిన మౌళిక సదుపాయాలు ఏర్పాటు విషయంలో శ్రద్ధ వహించవలసి న అవసరం ఉంది. ప్రాథమిక స్థాయిలో ఎడ్యుకేషన్‌ను ఎక్కువ స్ట్రెస్ చేస్తే, రిజల్ట్స్ పై స్థాయిలో బాగా కనిపిస్తాయి. పై స్థాయికి వచ్చే సరికి పేదలకు కొద్దో, గొప్పో స్కాలర్‌షిప్స్ రూపంగా, హాస్టల్స్ రూపంగా ప్రభుత్వ పరంగా ఉన్నా, ఇతరత్రా ప్రభుత్వపరంగా లభించే మౌళిక సదుపాయాల విషయంలో లోటు ఉంది. ముఖ్యంగా కాలేజ్ ఎడ్యుకేషన్‌లో – ఇంటర్మీడియెట్‌కు సంబంధించి అనేక కోర్సులు వచ్చాయి. రీస్ట్రక్చర్ కోర్సులు, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు వచ్చాయి. ఇవన్నీ ముందుకు తీసుకుపోవాలంటే మనం ప్రభుత్వ పరంగా ఎస్టాబ్లిష్‌మెంట్ చెయ్యాలి. తప్పకుండా ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ పెంచుకోవాలి.

టీచింగ్ స్టాఫ్ చాలా దుర్భర పరిస్థితిలో ఉన్నారు. ముఖ్యంగా ఎయిడెడ్ కాలేజీలలో జీతాలు రావడంలేదని ఈ శాసన సభలో కూడా చాలా సార్లు చర్చకు వచ్చింది. అనేక సంవత్సరాలుగా సరిగ్గా జీతా లు రావడం లేదు. ఎయిడెడ్ లెక్చరర్స్ విషయం పదే పదే శాసన సభలో చర్చించాము. ఎయిడెడ్ కాలేజీ వారు అనేక సమస్యలపై అనేక సంవత్సరాలుగా ఉద్యమాలు చేస్తున్నారు. అన్నిటి కంటే దురదృష్టం, ఉపాధ్యాయులను రోడ్ల మీదకు తేవడం మంచిది కాదు. సరస్వతి తల్లిని రోడ్డు మీదకు తీసుకురావడం మంచిది కాదు. నిర్మొహమాటంగా చెబుతున్నాను. వీరు రోడ్డు మీదకు వచ్చి ధర్నాలు, పికెటింగ్‌లు , రాస్తా రోకోలు చేస్తుంటే, వారిపై లాఠీఛార్జి చేయడం సభ్య సమాజానికి మంచిది కాదు. ప్రభుత్వానికి మంచిది కాదు. ఎవరికీ మంచిది కాదు. భవిష్యత్తులో బాలబాలికలను ముందుకు తీసుకు పోయే అధ్యాపకులు. నెల నెలా జీతాలు చెల్లించాలని అడుగుతున్నారు. బడ్జెట్ కంట్రోల్ ఎత్తి వెయ్యాలని అంటున్నారు. చాలా సార్లు చెప్పారు. శాలరీస్‌కు బడ్జెట్ కంట్రోల్ ఎత్తివేయడం లేదు. అనేక సార్లు చెప్పాము. డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి శాలరీస్ ఇంత వరకూ ఇవ్వలేదు. ఇది వాస్తవం కాదా? అనేక సార్లు విద్యా శాఖ మంత్రిగారు హామీలు ఇచ్చినా కానీ నెరవేరలేదు. ప్రభుత్వానికి ఏం ఇబ్బంది వచ్చింది? భావి తరాన్ని ముందుకు తీసుకుపోయే వారిని ఈ రకంగా హింస పెట్టడం మంచిది కాదు. ఎయిడ్ ఇస్తారా, లేదా? ఎయిడెడ్ కాలేజీలను ప్రభుత్వం ప్రోత్సహించదని అంటారు. ఏం పాలసీ ఇది? మళ్లీ

పర్మిషన్ ఇస్తూనే ఉంటారు.శాలరీస్ రెగ్యులర్‌గా ఇవ్వడం లేదు. కాలేజ్ ఎడ్యుకేషన్‌లో మీ పాలసీ ఏమిటి? ఎయిడెడ్ కాలేజీలను, ఎయిడెడ్ జూనియర్ కాలేజీలను పర్మిట్ చేస్తారా? లెక్చరర్స్ స్థితిగతులను చూస్తారా? వారికి శాలరీస్ రెగ్యులర్‌గా ఇచ్చే అవకాశం ఉందా? పరిశీలించాలి. ఇంటర్మీడియెట్ బోగస్ సంస్థగా గత కొన్ని సంవత్సరాలుగా ఉంది. ముఖ్యంగా బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియెట్ ఎగ్జామినేషన్ నుంచీ సర్టిఫికేట్స్ జారీ చేసే విషయంలో అనేక పొరపాట్లు జరుగుతున్నాయని – ముద్రించే ఎగ్జామినేషన్ రిజల్ట్స్ షీట్స్‌లో కానీ ప్రొవిజినల్ సర్టిఫికేట్స్‌లో కానీ చాలా పొరపాట్లు జరుగుతున్నాయని నేను స్వయంగా వారికి ఇచ్చాను. వారు చేసిన పొరపాట్లను డబ్బు తీసుకుని, సరిచేసి ఇవ్వడం దురదృష్టం. దీనికేం చెబుతారు? వారి పర్సంటేజ్ లక్ష్యం ఏమిటి? సమాధానం చెప్పాలని కోరుతున్నాను. బాధ్యులయిన అధికారులు వారి పని సక్రమంగా చెయ్యకుండా, ఈ రకంగా చేస్తే, వారిని ప్రక్కకు పెట్టాలి. వారిని శిక్షించవలసిన అవసరం ఏమిటి? ఇంత కంటే మహా పాపం మరొకటి ఉండదు. కావాలని సర్‌నేమ్ తప్పు రాయడం, ఏజ్ తప్పు రాయడం, పేర్లు తప్పు రాయడం, కులం తప్పు రాయడం వంటివి చేసి, తప్పుడు సర్టిఫికేట్స్ జారీ చెయ్యడం, బోర్డు చుట్టూ అయిదారు నెలల పాటు తిప్పుకోవడం, చివరకు పొరపాటు జరిగింది, సరిచేస్తామని పెయ్యో, రెండు పేలో డబ్బు అడిగి, సరిచేయడం వంటి కార్యక్రమాలు చేసే ఘనత ఇంటర్మీడియెట్ బోర్డుకే దక్కుతుంది. ఫోన్ ద్వారాను, కాగితాల ద్వారాను అధికారుల దృష్టికి ఎన్నో సార్లు తేవడం జరిగింది. కరెక్ట్ చేసిన సందర్భాలున్నాయి. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియెట్‌లో లాంగ్వేజ్ సబ్జెక్ట్స్‌కు పేపర్స్ సెలెక్ట్ చెయ్యడానికి ప్రభుత్వం ఒక విధానం ప్రవేశపెట్టింది. ఫ్యాకల్టీ, సైన్సెస్, కొన్ని ఇతర సబ్జెక్ట్స్ సిలబస్ విషయంలోతెలుగు అకాడమీకి ఇచ్చారు. ఇంగ్లీషు, తెలుగు, సాంస్క్రిట్, హిందీ వంటి లాంగ్వేజెస్‌కు సిలబస్ ప్రొవైడ్ చెయ్యడానికి ప్రైవేట్ పబ్లిషర్స్‌కు ఇచ్చారు. ఇది ఎంత వరకూ సమంజసం? గతంలో మన శాసన సభలో క్వశ్చన్ వచ్చింది దానికి ఆన్సర్ చాలా స్పష్టంగా ఉంది. 1) whether it is a fact that the language text books of Intermediate course are being changed for the year 2001-02. (2) Whether it is a fact that the text books group for 1st and 2nd year Intermediate course are going to be changed in 2003-04. దీనికి సమాధానం 1) yes, 2) yes అని అన్నారు. కానీ దానికి విరుద్ధంగా చాలా విచిత్రమైన పరిస్థితి ఏమంటే ఇటీవల ఇంటర్మీడియెట్ పుస్తకాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన మేరకు బోర్డ్ డెసిషన్ మేరకు నూతనంగా సిలబస్‌ను ఏర్పాటు చెయ్యడానికి హిందీ, సంస్కృతంలో జనవరి, 2, 2001 తేదీన ఇంటర్మీడియెట్ బోర్డు నోటిఫికేషన్ ఇచ్చింది. దానికి సంబంధించి రు. 20 కోట్లకు సంబంధించిన ముద్రణ పని ప్రైవేటు వారికి ఇచ్చారు. కేవలం 80 మంది పార్టిసిపేట్ చేస్తే, ముగ్గురు సిండికేట్ అయి, విజయవాడకు సంబంధించిన ఎమెస్కో పబ్లిషర్స్‌కు, విజయనగరంలోని మారుతీ పబ్లిషర్స్ వెంకటరత్నం, వెంకటేశ్వరా బుక్ డిపో అంకేశ్వర రావు తీసుకున్నారు. దానికి ప్రతిఫలంగా బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియెట్ అధికారులకు ముట్టిన డబ్బు ఎన్ని కోట్లో ప్రత్యక్షంగా తెలియాలి. దీనిలో ప్రత్యక్షంగా ప్రభుత్వాన్ని తప్పు పట్టవలసిన అవసరం ఉంది. నిలదీయవలసిన అవసరం ఉంది. రు. 20 కోట్లకు సంబంధించిన ప్రింటింగ్ పనిలో తప్పక గోల్‌మాల్ జరిగింది. ఫర్దర్‌గా ఆ రకంగా చెయ్యము అని మంత్రి గారు ఇదే సభలో హామీ ఇచ్చినా మళ్లీ ఈ రోజు కూడా , ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేస్తామని అన్నా, తిరిగి రాబోయే 2002-03 లో కూడా ముద్రణ పని అదే పబ్లిషర్స్‌కు ఇవ్వడానికి ధారాదత్తం చెయ్యడానికి తయారవుతున్నారంటే, దీని విషయంలో స్పష్టం చెయ్యాలి. కోట్లాది రూపాయల విలువ గల పాఠ్యపుస్తకాల విషయంలోబిడ్ చెయ్యడానికి ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటుందని చెబుతున్నారు. కానీ రు. 20 కోట్లకు సంబంధించిన పనిని ప్రైవేటు వారికి ఇచ్చే కార్యక్రమం పూర్తి చేసే విధానంలో ఉన్నారు. ఏ అధికారంతో అని ప్రశ్నిస్తున్నాను. దీని విషయంలో మంత్రిగారు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి. సంబంధిత మంత్రిగారు లేకపోయినా మండవ వెంకటేశ్వర రావుగారు తప్పకుండా సమాధానం చెప్పాలి. ఈ సభలో మంత్రిగారు చెప్పినా, రాష్ట్ర ప్రభుత్వం ఒక పాలసీకి కట్టుబడి ఉంటుందని చెప్పినా కూడా మళ్లీ అదే పొరపాటు జరుగుతోంది. కనుక 2002-03 సంవత్సరంలో ముద్రణ పని ప్రైవేట్ పబ్లిషర్స్‌కు ఇస్తున్న దానిని విరమించుకోవాలి. వెంటనే విరమించుకుని, ప్రభుత్వమే, టైం అయిపోయిందని కాకుండా, ఎకడమిక్ ఇయర్ ప్రారంభం అవుతోందని అనకుండా, రెక్టిఫై చెయ్యాలి. స్కాంను కంట్రోల్ చెయ్యాలి. లేకపోతే విద్యార్థులు ఉద్యమం చేస్తారు. ప్రజలు సహించరు.

డిగ్రీ కాలేజ్‌లలో హ్యూమన్ సైన్సెస్ కనుమరుగు అవుతున్నాయి. ఇది సమంజసం కాదు. ఎడ్యుకేషన్ పాలసీలో ఆర్ట్స్ కనుమరుగు అవుతోంది. దేని స్థానం దానికే ఉంటుంది. సైన్స్‌కు ఉండే స్థానం సైన్స్‌కు ఉంటుంది. ఆర్ట్స్‌కు ఉండే స్థానం ఆర్ట్స్‌కు

ఉంటుంది. ఆర్ట్స్ అవసరం లేదు, హిస్టరీ అవసరం లేదు, జాగ్రఫీ అవసరం లేదు అంటూ సబ్జెక్ట్స్‌ను తీసివేసే ప్రమాదం చోటు చేసుకుంటే, అవి విద్యారంగంలో మంచి సిగ్నల్స్ కావు. రాంగ్ సిగ్నల్స్ అవుతాయి. ఈ ప్రభావం రాష్ట్రం మొత్తం మీద పడుతుంది. సమాజం మీద పడుతుంది. మొత్తం హిస్టర్, జాగ్రఫీ లేకుండా చెయ్యడం మంచిది కాదు. హ్యుమానిటీస్ మొత్తం కనుమరుగయ్యే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా స్టెప్స్ తీసుకోవాలి. విస్మరించరాదు.
ఉ. 11.50

అదే ప్రకారం కాలేజ్ ఎడ్యుకేషన్‌లో కూడా అనేకమైన రీస్ట్రక్చర్స్ వచ్చాయి. ఎన్నో కోర్సులు వచ్చాయి. ఎమ్ఎస్‌సి ఐటి, ఎమ్ఎస్‌సి కాని అన్నిటికీ కూడా సముచితమైన మార్పులు వచ్చాయి. అనేకమంది విదేశాలలో చదువుతున్నారు. విదేశాలలో పై చదువుల కోసం, ఉద్యోగాల కోసం అనేకమంది పోతున్నారు. బలహీన వర్గాలకు సంబంధించి, బడుగు వర్గాలకు సంబంధించి విద్యార్థులు అనేకమంది ఉన్నారు. వారికి ప్రత్యేకంగా ఈ రకమైన ఎమ్ఎస్‌సి ఐటి లో కాని మరో దానిలో కాని తప్పని సరిగా ప్రోత్సాహం ఇవ్వాలి. వారికి ధైర్యం ఇవ్వాలి.

డిమాండ్ నెంబర్ –4: హౌసింగ్ – హౌసింగ్‌కు సంబంధించి మన అందరికీ తెలుసు. ప్రతి కాన్‌స్టిట్యుయన్సీలో పేద వర్గాల కోసం స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు 1983 లో పేద కుటుంబాలను ఆదుకోవాలని మంచి సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టారు. అదే రకంగా ముందుకు పోతున్నాము. కాబట్టి మంత్రి గారు పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. 1983 నుంచి 2002 వరకు ప్రతి సంవత్సరం బడ్జెటులో ఎన్‌హేన్స్‌మెంట్ పెరుగుతున్నది. కాని పేద వర్గానికి చేపట్టిన వారిని ఆదుకోవడానికి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నప్పటికీ వాస్తవంగా ప్రాక్టికల్‌గా ఫీల్డ్ లో చూసినట్లయితే ఎంతవరకు ముందుకు వెళుతున్నామో, ఎంతవరకు పని సాధించగలుగుతున్నామో అన్నది ఒకసారి పరిశీలించవలసిన అవసరం ఉంది. కేవలం పేపర్లలో కాని, ఫైల్సు రూపంలో కాని మనకు అధికారులు ఇచ్చే సంఖ్య మీద ఆధారపడడం మంచిది కాదు. ప్రజలు క్షమించరు. తప్పని సరిగా దానిని పాజిటివ్‌గా డిస్కస్ చేయవలసిన అవసరం ఉంది. బాధ్యతగా మనం అందరమూ ఆలోచించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం కూడా రు.7500 ల నుంచి 8,500 లు ఇచ్చి ఈ రోజు రు.17,500 లకు పెంచారు. కాని కాస్ట్ ఫ్యాక్టర్ చూడాలి. 1982 లో ఏ విధంగా ఉందీ, 1992 లో ఏ విధంగా ఉంది, 2002 లో ఏ విధంగా ఉంది, 1982 లో సిమెంటు బస్తా ఖరీదు ఎంత, ఇసుక ఖరీదు ఎంత, అవి 1992 లో ఏవిధంగా ఉన్నాయి అని అన్నీ పరిశీలించవలసిన అవసరం ఉంది. ఈనాడు కాస్ట్ ఫ్యాక్టర్స్‌ను దృష్టిలో పెట్టుకుని హౌస్ కాస్ట్ ఎన్‌హేన్స్ చేయకపోతే ఇల్లు మొత్తం పూర్తి కాదు. గోడలకు, పునాదులకే పరిమితం అవుతాయి. పునాదులకే పరిమితం చేస్తే పేద ప్రజలు మనలను క్షమించరు. కేవలం ఆర్‌సిసి స్ట్రక్చర్స్ రావాలని ప్రభుత్వం ఆశిస్తున్నది. తప్పని సరిగా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఆలోచన చేసి మహానుభావుడు ఎన్‌టి రామారావు గారు వారు చేపట్టిన కార్యక్రమాలు దిగ్విజయంగా ముందుకు తీసుకుపోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేసి కాస్ట్ ఫ్యాక్టర్‌ను దృష్టిలో పెట్టుకుని 1983 నుంచి 2002 నాటికి ఎంత కాస్ట్ పెరిగిందో అంతా పెంచాలి. మంత్రి గారు కూడా సివిల్ ఇంజినీర్. వారికి ఎక్కువగా దీని మీద అవగాహన ఉంటుంది. దానిని తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుని సంబంధించిన శాఖ అధికారులతో ఆలోచన చేయండి. రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లా వారిగా ఏ రకంగా ఫిజికల్ స్ట్రక్చర్స్ ఏర్పడుతున్నాయో దానిలో ఎంతవరకు సఫలీకృతం అవుతున్నారో దానిలోప్రభుత్వం ఎంతవరకు సఫలీకృతం అవుతున్నారో, ఎంతమంది లబ్దిదారులు ముందుకు వస్తున్నారో చూడండి. లబ్దిదారులకు మనం రాసి ఇస్తున్నాము. హౌసింగ్ బోర్డుకు లిస్టు పంపుతున్నాము. హౌసింగ్ బోర్డు నుంచి మళ్లీ ఎలాట్‌మెంట్ చేస్తున్నది. మళ్లీ మనకు వస్తున్నాయి. అసలు బ్యాక్‌లాగ్ ఎందుకు వస్తున్నాయి? ప్రభుత్వం ముందుకు వచ్చి సహాయం చేస్తున్నది అంటే ఇళ్లు వేలకు వేలు ఖర్చు పెట్టి కట్టుకోలేని పరిస్థితిలో ఉన్నారు. బ్యాక్‌లాగ్ వస్తున్నాయి. కాస్ట్ సరిపోవడం లేదు. కాబట్టి తప్పని సరిగా పరిశీలించవలసిన అవసరం ఉంది. అర్బన్ హౌసింగ్ అనేక సంవత్సరాలుగా కనుమరుగయింది. 1994–95 నుంచి అర్బన్ హౌసింగ్ కనిపించడం లేదు. అర్బన్ హౌసింగ్ చాలా పెద్ద సమస్య. పల్లెటూర్ల నుంచి పేద ప్రజలు పట్టణాలకు తరలి

వచ్చి ఆవాసం ఏర్పరచుకోవడానికి అనేకమంది గుడిసెలు వేసుకుంటున్నారు. వారిని ప్రభుత్వం కనికరించి పేదలకు పట్టాలు ఇస్తున్నది. వారు ఇళ్లు కట్టుకోవడానికి హౌసింగ్ ప్రోగ్రామ్ పెట్టింది. అది ఇప్పుడు లేకుండా పోయింది. కొన్ని చోట్ల ఈ ప్రోగ్రామ్ కనుమరుగయింది. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం రు.25000 లు శాంక్షన్ చేస్తున్నది. అది ఎంతమాత్రం సరిపోవడం లేదు. మంత్రి గారికి తెలుసు. కనుక దీని మీద వారికి పూర్తి అవగాహన ఉంది. తప్పని సరిగా కాస్ట్ ఫ్యాక్టర్ ను దృష్టిలో ఉంచుకుని ఎన్‌హేన్స్ చేయవలసిన అవసరం ఉంది.

ఈ సంవత్సరం పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రవేశపెట్టింది. మొట్టమొదటి సారిగా వాజ్‌పాయ్ గారు దానిని హైదరాబాదులో ప్రారంభిస్తూ వాల్మీకి అంబేడ్కర్ ఆవాస్ యోజన పథకం క్రింద పెద్ద ఎత్తున రాష్ట్రానికి నిధులు ఇచ్చి ప్రభుత్వం కోరిన వెంటనే 50 వేల ఇళ్లు కేటాయించడం జరిగింది. ఈ స్కీము క్రింద రాష్ట్రానికి చాలా పెద్ద ఎత్తున నిధులు దీనిలో రాబోతున్నాయి. వారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా నూటికి 50 శాతం కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నది. మిగతా 50 శాతం బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పిస్తున్నామని మంత్రి గారి సమాధానంలో చెప్పారు. పట్టణ ప్రాంతాలలో, మురికి వాడలలో నివసిస్తున్న పేద ప్రజానీకానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా సహాయం వచ్చే మంచి పథకం. ఇది తప్పని సరిగా అందించవలసిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం తప్పని సరిగా పకడ్బందీగా ఎక్కడెక్కడ స్లమ్స్ ఉన్నాయో వాటిని అన్నిటినీ అలొకేట్ చేసి ఆ ప్రాంతాలలో 1 ప్లస్ 2, 1 ప్లస్ 3 కట్టవలసినఅవసరం ఉంది. దానికి కావలసిన అప్‌గ్రేడెడ్ టెక్నాలజీని ఉపయోగించి సిటీలో ఉంటున్న వారికి హౌసింగు కొరతను తీర్చి తప్పనిసరిగా యుద్ధ ప్రాతిపదికన చేపట్టినట్లయితే చాలా సక్సెస్‌ఫుల్‌గా చేయవచ్చని మంత్రి గారికి తెలియజేస్తున్నాను. ఈ రకంగా వాల్మీకి అంబేడ్కర్ ఆవాస్ యోజన పథకాన్ని మొట్టమొదటి సారిగా కేంద్ర ప్రభుత్వం హైదరాబాదులో ఇనాగ్యురేట్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వాన్ని, చంద్రబాబునాయుడు గారిని ఈ సందర్భంగా అభినందిస్తున్నాను. ఈ పథకం విజయవంతం చేయడంలో రాష్ట్ర హౌసింగ్ మినిస్టర్ రామసుబ్బారెడ్డి గారు తప్పని సరిగా శ్రద్ధ వహించి రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలకు, పట్టణ ప్రాంతాలలో ఉన్న పేద ప్రజలకు వారున్న ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి హౌసింగ్ పథకాన్ని ముందుకు తీసుకుపోవడానికి ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. 50 వేల ఇళ్లు పూర్తి చేసి ఇస్తే రాబోయే రోజులలో కేంద్ర ప్రభుత్వం ద్వారా రెట్టింపు అంటే లక్ష ఇళ్లు బండారు దత్తాత్రేయ గారి సహాయంతో సాధించగలగడానికి అవకాశం ఉంటుంది. మరి ఆ హౌసింగ్ ప్రోగ్రామ్ పెద్ద ఎత్తున టేకప్ చేసి దీనిని సక్సెస్‌ఫుల్ చేస్తారని ఆశిస్తున్నాను.

రూరల్ డెవలప్‌మెంట్ – రూరల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించినంతవరకు మంత్రి గారు ముఖ్యంగా శ్రీనివాస రెడ్డి గారు పల్లె ప్రాంతం నుంచి వచ్చారు కాబట్టి వారికి పెద్దగా చెప్పవలసిన అవసరం ఉండదు. కాని దీనిలో మాత్రం ఒక విషయం చెప్పుకోవాలి కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రధాన మంత్రి గారు గ్రామీణ సడక్ యోజన కార్యక్రమం చేపట్టారు. ఈ పథకాన్ని ప్రయారిటీ బేసిస్‌లో సెంట్రల్ గవర్నమెంట్ కాని, మన డిపార్టుమెంట్ కాని, మీరు కాని 1, 2, 3, ఏవైతే క్యాటగిరీస్వైజ్ రోడ్స్ టేకప్ చేయబోతున్నారు. 1000, 500లు యాంబిషన్ ఫిక్సప్ చేశారు. దానిని టేకప్ చేసేప్పుడు దయచేసి దీనిలో ఏ విధమైన డీవియేషన్స్ లేకుండా చేయాలి. 55 ఇయర్స్ అయింది ఇండిపెండెన్స్ వచ్చి. అయినప్పటికీ కూడా గ్రామాలలో రోడ్లు లేవు. ఏ గ్రామానికి రోడ్ వేసినా ప్రయారిటీస్ ఫిక్సప్ చేయాలి. ఈ ప్రయారిటీస్ రాజకీయ వత్తిడులకు లోను కాకుండా మీరు ఆ యొక్క వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధుల విషయంలో శ్రద్ధ వహించి చేయాలి. వెంకయ్య నాయుడు గారు కేంద్ర ప్రభుత్వంలో మంత్రి గా ఉన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మాట్లాడి మన రాష్ట్రానికి ప్రత్యేకమైన ప్యాకేజీ ద్వారా దీనికి ఎక్కువ బాగా నిధులు తీసుకురావడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. తప్పనిసరిగా ఇది ఆలోచించాలని ప్రయారిటీస్‌ను మార్చవద్దని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. మీకు పూర్తి అనుభవం ఉంది.

మంచినీటి పథకాల గురించి మీకు బాగా తెలుసు. చాలా చోట్ల బావులు వేస్తే మోటార్లు లేవు. మోటారు ఉంటే పైపులు లేవు. పైపులు ఉంటే ఓహెచ్‌ఎస్‌ఆర్ లేదు. డిస్ట్రిబ్యూటరీస్ లేక అనేకమంది కొట్టుమిట్టాడుతున్నారు. కాబట్టి రాష్ట్రంలో కాని,

జిల్లాల్లో కాని, మండలాల్లో కాని విజిట్ చేసినప్పుడు తప్పనిసరిగా మీరు శాంక్షన్ చేసిన స్కీమ్స్ కాంప్రెహెన్సివ్ స్కీమ్ క్రింద శాంక్షన్ చేస్తే ప్రజలు హర్షిస్తారు. ఇన్‌కంప్లీట్ స్కీమ్స్ ఉంటే ప్రభుత్వానికి బ్యాడ్ నేమ్ వస్తుంది. కాబట్టి తప్పనిసరిగా డ్రింకింగ్ వాటర్ ఒక విలేజ్‌కు సంబంధించి , ఒక హేమ్‌లెట్‌కు సంబంధించి ఒక తాండాకు సంబంధించి ఇవ్వండి. మోటార్లు ఇవ్వండి. పైపులైన్స్ ఇవ్వండి. ఓహెచ్ఎస్ ఆర్ ఇవ్వండి. వారికి కావలసినవి ప్రొవైడ్ చేసినప్పుడు కాంప్రెహెన్సివ్‌గా ఇచ్చినట్లు అవుతుంది.

మ.12. 00

దాని ద్వారా విలేజ్ ప్రాబ్లం సాల్వ్ అవుతుంది. ఒక సంవత్సరం మోటర్ ఇస్తారు. తరువాతి సంవత్సరం బావి యిస్తారు. తరువాతి సంవత్సరం పైప్‌లైన్ యిస్తారు. ఇందువల్ల ఆయొక్క స్కీమ్ ప్రయోజనం లేకుండా పోతుంది. దయచేసి గమనించండి.

అర్బన్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి , అర్బనైజ్డ్ పాపులేషన్ దేశ వ్యాప్తంగా , రాష్ట్ర వ్యాప్తంగా పెరుగుతోంది. గ్రామీణ ప్రాంతాలనుండి పట్టణ ప్రాంతాలకు వేల, లక్షల కుటుంబాల వారు వలసపోతున్న విషయం మనందరికి తెలుసు. ఈ విధంగా సిటీస్‌కు తరలివచ్చిన వారిలో వేలాదిమంది స్థిరనివాసం ఏర్పాటుచేసుకున్నారు. ఈ రకంగా స్థిరనివాసం ఏర్పాటుచేసుకున్నప్పుడు, వారికి కావలసిన మినిమం ఫెసిలిటీస్‌ను మునిసిపాలిటీస్ కానీయండి, మునిసిపల్ కార్పొరేషన్స్ కానివ్వండి ఏర్పాటుచేయవలసి వున్నది. కానీ ఆ రకంగా ఏర్పాటుచేయనందున అక్కడ దుర్భర పరిస్థితి వున్నది. కరెంట్ బిల్ కూడా కట్టలేని దుర్భర పరిస్థితి వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్‌లో వున్నది. వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ తన నిధుల నుండి కరెంట్ బిల్ కూడా కట్టలేని దుర్భర పరిస్థితిలో , కరెంట్ కట్ చేస్తే 42 గంటలు కరెంట్ లేదు అధ్యక్షా. రాష్ట్రప్రభుత్వం ద్వారా రావలసిన గ్రాంట్స్ రావడం లేదు, వాటిని ఆపివేశారు. మునిసిపాలిటీలకు, స్థానికసంస్థలకు కొన్ని పవర్స్ డెలిగేట్ చేయాలని అనుకుంటున్నాము. కానీ వల పవర్స్ డెలిగేట్ చేయడంలేదు. నిధులు యివ్వకపోవడం, యిదేమి న్యాయం అధ్యక్షా? విధులతోబాటు, నిధులు కూడా యిస్తే స్థానిక స్వపరిపాలనా సంస్థలు ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించడంలో తమ పాత్రను నిర్వహించగలుగుతాయి. ''అధికారాలను మీకు యిస్తున్నాము, నిధులు మాత్రం మేమే అట్టిపెట్టుకుంటున్నాము'' అన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ప్రజలమీద భారం వేయండి. నూరు శాతం వరకు పన్నులు పెంచండి. ట్యాక్స్ పెంచండి. ఎసెస్‌మెంట్ పేరుతో ట్యాక్సేషన్ పెంచుతున్నారు. పన్నులు పెంచుతున్నారు. తప్పకుండా పెంచవలసిందే. పన్నులు సక్రమంగా వసూలుచేయవలసిందే. పన్నుల ద్వారా వసూలు చేసిన డబ్బును సద్వినియోగం చేయవలసిన బాధ్యత ప్రభుత్వానిది, స్థానిక సంస్థలది. ఇందులో క్యాటగిరీవైజ్ బడుగు బలహీనవర్గాలవారు, మధ్యతరగతి వారు, ఉన్నతవర్గాల వారు అని మూడు తరగతులుగా విభజించి, ఏప్రాంతానికి ఎంత పన్నువేస్తే బాగుంటుందనేది విచక్షణతో పన్ను వేయాలి. ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఆ రకంగా పన్నువేసే అవకాశం కల్పించాలి. పూరిగుడిసెకు, పెంకుటింటికి, రేకుల ఇంటికి, సింగిల్ స్టోరీడ్ బిల్డింగ్‌కు, మల్టీస్టోరీడ్ బిల్డింగ్‌కు ఒకే విధానం వుండకూడదు. దీన్ని బైఫర్‌కేట్ చేసి, ఎ, బి, సి, డి, అని కేటగిరీస్‌గా చేసి పన్నుల విధానాన్ని అవలంబిస్తున్నప్పటికీ, అందులో కొన్ని లోటుపాట్లు వున్నాయి. వాటిని సవరించవలసిన అవసరం వుంది. అందుకోసం తగు ఆదేశాలు యివ్వవలసిందిగా కోరుతున్నాను. మునిసిపాలిటీలలో రిక్రియేషన్ పేరుతో విపరీతంగా భారం వేస్తున్నారు. ప్రజలకు నోటీస్‌లు సర్వ్ చేయగా వారు డబ్బు క ట్టలేక బాధపడుతున్నారు. అందువల్ల ప్రభుత్వం విచక్షణతో అమలుచేయాలని కోరుతున్నాను. కమర్షియల్ ప్రాంతాలలో వున్న హౌసెస్‌కు కూడా మామూలు పన్నులు వేస్తున్నారు. 1989 నుండి 2002కి ఎంతో మార్పు వచ్చింది. కమర్షియల్‌గా వున్న ప్రాంతాలలో కమర్షియల్‌గా ట్యాక్సెస్ వేస్తే ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరగడంమాత్రమే కాకుండా భూమి వేల్యూ కూడా పెరుగుతుంది. ఆ రకంగా పెంచవలసిందిగా అనేక మునిసిపాలిటీలు, కార్పొరేషన్స్ ముందు పెడితే ఎందుకు పెంచడంలేదు? అందువల్ల ఆదాయం పెరుగుతుంది కదా. ఈసంవత్సరమే ఈ రకంగా కన్వర్షన్ యిచ్చినట్లయితే యిన్‌కం పెరుగుతుందనే విషయం ప్రభుత్వానికి స్పష్టంగా తెలుసు. స్థానిక సంస్థలకు కమర్షియల్ బేస్డ్ ట్యాక్సేషన్ పెరగడం వల్ల , అవి స్వయంసమృద్ధంగా , నిధుల కొరత లేకుండా పని చేయగలుగుతాయి. కన్వర్షన్‌కు సంబంధించిన ఫైల్స్ వెంటనే క్లియర్ చేయవలసిందిగా కోరుతున్నాను. మున్సిపల్ కార్పొరేషన్స్ యొక్క సెల్ఫ్

సఫిషియెన్సీ ద్వారా ఆ యొక్క ప్రాంతాల అభివృద్ధి ఆధారపడి వుంటుంది. మంచినీరు మునిసిపాలిటీలు యిచ్చేదానికి కమర్షియల్ రేట్‌లో ట్యాక్స్ వసూలుచేస్తున్నారు. విద్యుత్ శాఖ మంత్రిగారు కూడా హౌస్‌లో వుంటే బాగుండేది. గ్రామీణ ప్రాంతాలలో గ్రామ పంచాయతీ నీటిని నిర్వహిస్తుంది. నీటిపన్ను చెల్లించే విషయంలో కార్పొరేషన్స్ పరిస్థితి అగమ్యగోచరంగా వుంది. ఈ పరిస్థితి నుండి కార్పొరేషన్స్, మునిసిపాలిటీస్ బయటకు రావాలి. కోట్లాది రూపాయల బిల్లు చెల్లించలేని పరిస్థితి ఈ సంస్థలలో వుంది. కరెంట్ కట్ చేస్తే, నీరు పంప్ చేయలేము. నీరు రాకపోతే ప్రభుత్వానికి బాధ్యత లేదా? నీరు రాకపోతే మున్సిపల్ చైర్మెన్‌ను, కౌన్సిలర్స్‌ను అడగరు. తప్పు రాష్ట్ర ప్రభుత్వానిదే. నీటిని పంపింగ్ చేయడంలో మెయిన్‌టెనెన్స్ కాస్ట్ పెరుగుతోంది. ఒక్కొక్క టౌన్‌లో రు.60 నుండి రు. 100 వరకు ఒక్కొక్క టౌన్‌లో కలెక్ట్ చేస్తున్నారు. దీన్ని పెంచినా సరిపోని పరిస్థితి వచ్చింది. వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్‌లో రు. 4.37 కోట్లు కరెంట్ బిల్ కడుతున్నారు. దాని యిన్‌కం రు. 2.30 కోట్లు. మిగిలిన రు. 2 .7 కోట్లు ఎక్కడి నుండి తేవాలి? బడుగు బలహీనవర్గాలు, మిడిల్‌క్లాస్, పై తరగతి వారు, ఈ రకంగా ఎ, బి, సి, డి కేటగిరీలుగా విభజించి, ట్యాక్స్ కట్టే సదుపాయం కల్పిస్తే తప్పకుండా ప్రజలు హర్షిస్తారు. నీటిపంపింగ్ కొరకు వాడే కరెంట్ ఛార్జెస్ భారం మునిసిపాలిటీలపై దుర్భరంగా వుంటోంది. దాన్ని పునఃపరిశీలన చేసి అదుపు చేయవలసిందిగా కోరుతున్నాను. లేనట్లయితే రాబోయే రోజుల్లో ప్రమాదం పొంచి వుంది. రు. 100, రు. 200 అలా పెంచుతే ప్రజలు తట్టుకోలేని పరిస్థితి వస్తుంది. దీన్ని పునఃపరిశీలన చేసి మంత్రిగారు తగు చర్యలు తీసుకోవాలి.

ఈ డిమాండ్ మీద మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**మ.12.10**

MS. DELLA GODFREY (Nominated) : Sir, let me first of all thank you for giving me this opportunity.

Sir, first, I want to speak on the Demand for Education.

Sir, Education is the basis for development. Sir, education is also seen as a Life Long Process. Sir, once we educate a child, we can be sure that he will have some income, when he grow into an adult. Thus his life will be secure. Sir, every child must be given an opportunity to acquire education.

Sir, we are all very happy that the State of Andhra Pradesh had a clear vision of making the State total literate. Sir, the vision is already in the process and we are all working very hard to materialise it. Sir, through you, I wish to bring to the notice of the Government a few poiints with regard to education.

Sir, when we talk about education, we naturally talk about vocationalising education. Sir, education should have a purpose. It should be student friendly. It should not only develop the aptitude in students but also give them an opportunity to learn subjects of their choice. Children should feel comfortable in a place called school and the environment at school should be congenial and friendly to them. For this, we must adopt a different system. Sir, there is a difference in between teaching a student in urban area and in rural area. A child in the urban area naturally enjoys a lot more exposure to the society, through which he can learn by himself. He can go around the city, he would have considerable interaction with others and TVs are also there to enrich his knowledge. But similar is not the case with the children living in rural areas. They do not enjoy the same kind of social exposure and environment, as is being enjoyed by the children in urban area. Therefore, Sir, it is suggested that the syllabus as well as environment should be kept in mind while imparting education to children living in different areas. Not only mere academics but also various other things which are required to make a child an adult should also form part of school education.

Sir, when we talk about vocationalising education, there are certain areas which need to be discussed. First of all, I would like to speak about over-loading. It is very important that we should have specific number of children in each classroom. Because, nowdays, children are overloaded in class-rooms. In certain cases, there are more than 70 children in each class-room, with the result, there is no place left for the chidren, there is no proper infrastructure meant for them and in fact most of the institutions lack many of the facilities that are supposed to be extended to the children. Such a situation not only exists in Government Schools but also in Private Schools. Therefore, I am of the opinion and also stress the point to reinvestigate the functioning of private schools, wherein the class-room strength exceeds the limit prescribed. Sir, it is highly impossible for a teacher to control 70 students sitting in single class-room. Therefore, students number should not exceed 50, even though 40 is the ideal figure. Sir, I would strongly recommend to the Government to see that the specific number of children in a class-room should not exceed 50 and this should be made compulsory to each school. Due to over-loading , the children are not able to study and often get disturbed, thus necessitating the parents to send their children for private tuititions, so as to cope up with the standards. Private tuition is not necessary, if the school can provide students a friendly environment. But, this is not being so, the parents are bound to send their children to private tuitions. Therefore, I would strongly recommend to the Government to have a re-look with regard to over-loading in the schools.

Sir, there are some schools, which do not have proper drinking water facilities or even toilet facilities and this mostly happen in the case of girl schools. Sir, in Government Schools, particularly in the case of girl schools, it is unfortunate to see lack of drinking water and toilet facilities, thus putting the children, especially giril chidren, to lot of incoveniences. I therefore, request the Government through you, to look into this aspect and take necessary steps to rectify the situation.

Sir, another point which I want to mention is, we often talk about establishing a school within a prescribed area. Before establishing a new school, we have to take certain points into consideration. We have to see whether any school or schools are already existing in those areas, if so, how are they performing ? If there are aided schools already available in that area, we have to think about the necessity to establish a new school in that area. In that case, we have to think whether we can support the new school which was going to be established, or the school which is already existing ? These things must be looked into.

మ.12.20

Sir, the vacancies in aided schools are not being filled up for a long time. Thousands of such posts are lying vacant in Government Aided Schools. Sir, here I would like to recommend that while we are giving aid to these schools, there has to be some criteria for extending this grant-in-aid. The criteria should be the school which is receiving help from the Government should be a result oriented one. There are many such schools which are not producing the desired results or perhaps even lesser standards as we expect from them. We should review these schools and check as to whether they are result oriented and having the required infrastructure. Every year, the Government have to do such exercise and then only the grant should be released after obtaining satisfactory results. Sir, if the Government is accepting to give a total grant amount to each school that is taking care of children's interest in tribal and rural areas, it can do so, but subsequent grants should only be released after obtaining satisfactory results. Otherwise, the grants should be withdrawn.

Sir, I am also sorry to point out that in some cases, grants are not being released to educational institutions, especially Christian Missionery Institutions, despite the fact that they are showing good results. They are even meeting the salary requirements of their teachers from their own funds. Therefore, I would reiterate this matter and request the Government to kindly give this issue a top priority and see that the institutions would get the grants provided that they fulfil the requirements.

Sir, I would also request the Government to fill up the existing vacancies and conduct reviews before extending grant-in-aid to educational institutions.

Sir, I would like to mention a few words with regard to maintenance of schools. Sir, maintenance standards are very poor in Government Schools as well as in some of the private schools. They are not upto the standard. As far as private schools are concerned, they are mushrooming all over the State and are being run on commercial basis. Sir, running a school became a money making process. Many of these schools do not have proper infrastructure, they do not have library facilities, they do not have playground facilities and they do not even have qualified teachers. The Government have to initiate measures to check these schools periodically.

Sir, there is one more issue, which had brought to my notice many times, that is with regard to salaries being awarded to the teachers. Some of the school authorities would make their teachers to sign for certain amount of salary, but in fact the actual payment would be lesser than that, thus depriving the teachers of their rightful salaries. They were made to sign on a different voucher. Thus the teachers are being exploited in many of the private institutions. Such a practice is unscruplous and uncalled for and I would request the Hon'ble Minister to kindly look into this issue and take necessary steps to put an end to such practices.

Sir, apart from lack of proper facilities, many private institutions are not having proper trained teachers. In some of the cases, family members themselves are running these institutions and are taking away the grants given by the Government. Sir, there is every need to review such institutions, which are misutilising the grants given by the Government. Sir, there is another issue, which I would like to bring to the notice of the House. Many of the private institutions are demanding building funds, even though such a necessity do not exist there. Deepite the fact, there is no building coming up and there is no scope to construction of any such structure, the parents are being made to pay high amounts as building fees. The building fees is being collected from the parents at the time of admission. Sir, there is no standard stipulated from the Government side as to what should really consists admission fees. Each school collects whatever it wants. It may be rupees ten thousand or twenty thousand or whatever it may be, each school is collecting according to its own choice. I, therefore, request the Government through you, to kindly enact a law to avoid such exploitations. Sir, there should also be a thorough investigation on such schools which are resorting to commercial activity rather than promoting education.

Sir, another point which I want to mention is with regard to syllabus. The present day syllabus came into being some two decades ago and was not reviewed so far. All subjects are not of the same level and are increasing in number day by day. Sir, we should make syllabus student friendly and children should have a choice of their aptitude, study and with regard to the profession that they want to pursue. Sir, therefore, I would like to request the Government to make the syllabus student friendly and reduce the number of subjects. Sir, syllabus should also take the need of the day into consideration and should be job-oriented. It should make the students face the present day challenges. Children must be given an opportunity to learn more about computers at the early stage. Sir, the syllabus should be more friendly and should promote choice of subjects. It should also pomote the qualities such as entrepreneurship and employability in the students.

Then Sir, I want to say something about "Value Education ". Values must be given due importance and every teacher has to teach about values. Teachers should inculcate in a child the need for value education. Sir, it is high time that we should re-introduce moral sciences into education. Sir, if we are to reintroduce the teachings of religious leaders, let us take the best of what the religion has to teach but let us not stress the relgious part of it. Let us give importance to the value

of their teachings. Sir, moral science is the need of the hour. It is necessary that we have to build up the importance of value education in our educational system.

Sir, as far as teachers are concerned, we have to re-introduce training programmes for them. There should be programmes to teach the teacher. Sir, teachers have got to be re-oriented, they have got to know about new subjects and new teaching methods. Such programmes should be made compulsory for teachers. Sir, most of the teachers have joined the profession some 20 years ago and the subjects as well as the teaching pattern which they are following were relevant some 20 years back. In order to make their teaching suitable to present day conditions, it is essential that the teachers should undergo re-orientation training courses to keep themselves abreast with the present day conditions. The teachers should also sufficiently equip themselves not to be exploited by the institutions in which they are working.

Sir, another point which I want to mention is, with regard to Christian Educational Institutions. Many of these institutions were in fact functioning for the last 50 to 100 years. They are facing a number of difficulties in acquiring the Minority Status Certificate. The schools have to go through the Education Department to be able to get Minority Status Certificate and many a time, the local RJDs are posing certain problems to these Christian Educational Institutions. Sir, why cannot the Government give a minority status certificate to these institutions once for and all. Suppose, if an institution is 10 years old, ok, there is nothing wrong in asking them to get minority status certificate for every 5 years. But for the institutions who have completed more than 25 years of service, they should be given a permanent Minority Status Certificate, without undergoing any incovenience. Sir, through you, I would request the Hon'ble Minister to kindly look into this aspect. The District level officers may be given necessary instuctions to issue minority status certificates to the institutions which are producing the desried results, without causing them any hardships.

Sir, with these few words, I would conclude my speech. I once again thank you for giving me this opportunity.
మ.12.30

డా.ఎన్. సుధాకరరావు(చెన్నూరు) :- అధ్యక్షా, విద్య విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలను మనం సమర్థించవలసిందే. మన వివేకానందుడు వెస్టర్న్ కంట్రీస్‌కు వెళ్లినపుడు అన్నారు. The difference between India and other Western and European countries is, we are better of than those countires culturally, but educationally they are better than us. దానిని ఆచరణలో పెట్టడానికి గత ప్రభుత్వాలు ఏం చర్యలు తీసుకోకపోవడం, చదువుకుంటే వారు ఓటు వేయరనే భయంతో గత కాంగ్రెసు ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం జరిగింది.

(అంతరాయం)

తర్వాత, ముఖ్యంగా మనకు తెలుసు, 1994 వరకూ స్కూలు అడ్మిషన్సు స్ట్రెంగ్త్ తీసుకుంటే, జూనియర్ కాలేజీల స్ట్రెంగ్త్ తీసుకుంటే 2000 సంవత్సరం వరకూ, రికార్డ్సు చూస్తే తెలుస్తుంది ఎవరేం చేశారో.

ముఖ్యమంత్రి గారు విజన్ 2020లో విద్యకు ప్రాధాన్యత నిచ్చి, విద్యకు ఇంపార్టెన్సు ఇస్తేనే రాష్ట్ర పురోగతి ఉంటుందని, విద్యను ముందు పెట్టాలని చర్యలు తీసుకున్నారు. ఎందుకంటే, మనం ఈవేళ క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్, క్వాంటిటీల విషయంలో ముందడుగు వేస్తున్న విషయంలో డౌట్ లేదు. అక్షరాస్యత, అక్షర సంక్రాంతి తో మొదలు పెట్టి 29 లక్షల మహిళలను

అక్షరాస్యులుగా చేయడం తెలుగు దేశం ప్రభుత్వం యొక్క విజన్ . 25 లక్షలు సెకండ్ ఫేజ్‌లో ఇక్కడ చదువుకుంటున్నారు. 50 లక్షల మందికి చదువు నేర్పగలిగామంటే అది తెలుగుదేశ ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్లనే.

తర్వాత ప్రైమరీ ఎడ్యుకేషను విషయంలో 5 –15 సంవత్సరాలలో నిర్బంధంగా ఉచిత విద్య గరపాలనే శాసనం తీసుకురావడానికి చర్యలు తీసుకుంటోంది. దానిని త్వరగా తీసుకురావాలని ముఖ్య మంత్రి గారిని, విద్యామంత్రి గారిని కోరుతున్నాను.

మనం ఇదే కాదు, ప్రతి విషయంలో ఎప్పటికప్పుడు బయోటెక్నాలజీ కోర్సు విషయంలో గాని, ట్రావెల్ అండ్ టూరిజం కోర్సు విషయంలో గాని కొత్త వాటిని ప్రవేశపెట్టడం జరుగుతోంది. దానికి మనం తగినంత ఇన్‌ఫ్రాస్ట్రక్చరు కూడా క్రియేట్ చేస్తున్నాము. తెలుగు ప్రాధాన్యత గురించి వివేకానంద గారు మాట్లాడేరు. దానికి తగిన ప్రాధాన్యత నిస్తున్నాము. కాని తెలుగును మనం హయ్యరు కాలేజెస్‌లో సైంటిఫిక్‌గా చేయాలంటే కష్టం. అందుకనే స్కూల్సులో ప్రాధాన్యత నిస్తున్నాము. దానితో బాటు ఉర్దూకి కూడా ప్రాధాన్యత నిస్తున్నాము. మనకి తెలుసు, కొత్తగా ఈ మధ్య ప్రైమరీ స్కూల్సును 1,047 శాంక్షను చేసుకున్నాము. 883 ఇనాగరేట్ చేసుకున్నాం. నా నియోజకవర్గంలో శాంక్షను చేసినవి అన్నీ ఫంక్షను చేస్తున్నాయి. అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ , మైనారిటీ వెల్ఫేర్ స్కూల్సు విషయంలో ఎవరేం చేశారో అందరికీ తెలుసు. మైనారిటీ వెల్ఫేర్ కింద గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇస్తున్నాము. 2002లో డిఎస్‌సిలో 762 మందిని రిక్రూట్ చేయడం జరిగింది. మైనారిటీ వెల్ఫేర్ ఎడ్యుకేషనులో ప్రత్యేకంగా చేయడం జరుగుతోంది.

ఇకపోతే వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి మన ముఖ్యమంత్రి గారు చేస్తున్న కృషి గురించి సాగునీటిపై చర్చలో నేను చెప్పడం జరిగింది. ఈరోజు ఎడ్యుకేషను గురించి చెబుతున్నాను. 400 జూనియర్ కాలేజీలను ప్రారంభించడం జరిగింది. గత ఎకడమిక్ ఇయర్లో 124 జూనియర్ కాలేజీలను పెట్టడం జరిగింది. 89 కాలేజీలలో స్టూడెంటుకు వెయ్యి రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతోంది. దాని తర్వాత 187 అనెయిడెడ్ జూనియర్ కాలేజీలను స్టార్టు చేసిన ఘనత, ఒక్క సంవత్సరంలోనే 400 జూనియర్ కాలేజీలను స్టార్టు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది.

తర్వాత మనం ఒక్క సంవత్సరంలోనే ఎన్నో రెసిడెన్షియల్ స్కూల్సును శాంక్షను చేశాము. ఎస్‌సి సొసైటీ వంటి వాటి ద్వారా రెసిడెన్షియల్ స్కూల్సు ఇచ్చాము. వాటిలో కాంపిటీషను వల్ల ప్రైవేటు స్కూల్సుతో పోటీ పడి మంచి రిజల్టు వస్తున్నాయి కాబట్టి వాటిని ఇంకా పెంచవలసిన అవసరం ఉంది. ఎక్కడైతే రెసిడెన్షియల్ స్కూల్సు అవసరమో గుర్తించి, ఆ నియోజకవర్గంలో వాటి సంఖ్యను పెంచాలని కోరుతున్నాను. వేరే సొసైటీలలో పెట్టే కన్నా, ఒకే సంస్థ కింద రెసిడెన్షియల్ స్కూల్సును తీసుకు వస్తే, ఒకే ఎడ్యుకేషను సంస్థ కిందకు తీసుకువస్తే మంచిది.

అలాగే స్కూల్సు విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకుని 200 జనాభా ఉన్న చోట మరియు 1 కిలోమీటరు దూరంలో ఖచ్చితంగా స్కూలును కట్టాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీనిని నిజంగా అభినందించాలి.

ముఖ్యంగా ఆవాస ప్రాంతాలలో, హేమ్లెట్సులో స్కూల్సు లేకపోతే, ప్రైమరీ స్కూల్సు పెట్టడానికి ఎడ్యుకేషను డిపార్టుమెంటు ద్వారా చేసిన సేవల వల్ల అక్షరాస్యత పెరిగింది. ఈ రోజు మనం స్కూలు ఎడ్మిషన్సు చూస్తే 1999లో 57 శాతం ఉంటే, అది 70 శాతానికి పెరిగింది. దీనిని బట్టి ఆల్టర్నేట్ స్కూల్సుని అర్థం చేసుకోవచ్చు. గతంలో ఆల్టర్నేట్ స్కూల్సును ప్రైమరీ స్కూల్సుగా అప్‌గ్రేడ్ చేశారు. టీచర్సును రిక్రూట్ చేశారు. విద్యా వాలంటీర్సును పెట్టారు. స్టూడెంట్స్ యూనియన్సును ఎబాలిష్ చేశాము. ముఖ్యమంత్రి గారు తీసుకున్న ఆ చర్యతో స్కూల్సులో సమ్మెలు లేకుండా ఎంసెట్ వంటి పరీక్షలకు చదువుకునే

వాతావరణం ఏర్పడింది. విద్యా కమిటీలకు ఎలక్షన్సు పెట్టడం, సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్సు అనేది మంచి పరిణామం. గత ఎలక్షన్సును తీసుకుంటే గ్రామాలలో విద్యాకమిటీలు కలుషిత వాతావరణాన్ని కలగజేశాయి.

నేను ఈ సభ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరేది, మళ్లీ ఒకసారి ఆలోచించి, విద్యా కమిటీలను నామినేట్ చేయండి. మెరిట్ ప్రకారం తీసుకోండి. విద్యాకమిటీ లకు ఎలక్షన్సును జరిపే పరిస్థితిలో తల్లిదండ్రులు కొట్లాటలు పెట్టుకోవడం వంటి పరిణామాలు వచ్చాయి. గ్రామ పెద్దలు చేతులెత్తి బెదిరించే పరిస్థితి వచ్చింది. అందుచేత విద్యా కమిటీలను నామినేట్ చేయవలసిందిగా ముఖ్యమంత్రి గారిని, విద్యా మంత్రి గారిని కోరుతున్నాను. పేరా మీటర్సు తీసుకుంటూ, పారదర్శకతతో చేస్తున్నాము. కాబట్టి నామినేట్ చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

మ . 12 . 40

అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌ను జడ్‌పి హైస్కూల్స్‌గా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది . వీటి అక్షరాస్యత శాతం మనకు తెలుసు . 1991 లో 55 శాతం ఉంటే 2001 వరకు 70 శాతం వరకు పెరిగింది . ఈ ఘనత మనం కేరళ వంటి రాష్ట్రాలతో పోటీ పడే ఘనత సాధించాము, ఇతర రాష్ట్రాలతో పోటీ పడుతున్నాము . ఎప్పుడూ అక్షరాస్యత ఈ రేటులో పెరగలేదు . స్కూల్ ఎడ్మిషన్స్ చూస్తే 1994 లో 54 లక్షలు ఉంటే, 2000 లో 70 లక్షల స్కూల్ ఎడ్మిషన్లు జరిగాయి . బ్రిడ్జిస్కూల్ పెట్టడం జరిగింది, ఇందులో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ వారు కలిసి డ్రాపవుట్స్‌ను గుర్తించి ఆ మేరకు బ్రిడ్జి స్కూల్స్ ప్రారరభించడం మంచి పరిణామం . 100 తో ప్రారంభించిన ఈ స్కూల్స్ ఇప్పుడు 300 కు చేరడం జరిగింది . దీనిని ఇంకా స్ట్రెంగ్తెన్ చేయాల్సిన అవసరం ఉంది . వీటి కాలపరిమితి అయిపోయినా, డ్రాపవుట్స్ పూర్తిగా తగ్గిపోయే వరకు ఈ బ్రిడ్జి స్కూల్స్‌ను కంటిన్యూ చేయాలని ఈ మూడు శాఖల గౌరవ మంత్రులను ప్రత్యేకంగా కోరుతున్నాను . ప్రస్తుతం డ్రాపవుట్స్ కూడా గణనీయంగా తగ్గడం జరిగింది . వీటిని కేవలం మండలానికి ఒకటి మాదిరిగా కాకుండా డిమాండును బట్టి శాంక్షన్ చేసినా నష్టం లేదని తెలియజేస్తున్నాను . ముఖ్యంగా ఎస్‌సి, ఎస్‌టి, బడుగువర్గాలలో చదివించడం తక్కువగా ఉంది . దీనిని ఇన్‌క్రీజ్ చేయించాలని ప్రత్యేకంగా కోరుతున్నాను . అంగన్‌వాడిలను విద్యాసంస్థలుగా గుర్తించి ప్రీ నర్సరీ చేయడం జరుగుతోంది . ఈ ప్రభుత్వం చేస్తున్న ముఖ్యమైన పనుల్లో ఇది ఒకటి . స్కూల్స్ రిపేర్లకు సంబంధించి జన్మభూమి కార్యక్రమాల్లో కాంపౌండ్‌వాల్స్‌ను కట్టడం జరుగుతున్నది . ఇది ఒక రివల్యూషన్ . ప్రతి స్కూల్‌కు ఒక కాంపౌండ్ వాల్ ఉండడం, చదువుకునే విద్యార్థికి మంచిపేరు రావడం, స్ఫూర్తి రావడం, సెక్యూరిటీ ఉండడం, స్కూలు ఆవరణ ఉండడం చాలా మంచి కార్యక్రమం .

ఎస్ ఎఫ్ సి 100 కోట్ల వరకు పెట్టారు . వీటిని అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌కు, జడ్‌పిలకు పెట్టడం జరిగింది కానీ ప్రైమరీ స్కూల్స్‌కు పెట్టడం జరగలేదు . ప్రైమరీ స్కూల్స్ రిపేర్లకు మండలానికి రు 3 లక్షలు ఇచ్చారు . కాంపోండ్ వాల్స్‌కు రు 1 లక్ష ఇచ్చారు . దీనిని ఇంకా పెంచాల్సి ఉందని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను . టాయిలెట్స్ గురించి చాలామంది శాసనసభ్యులు ఈనాడు కోరడం జరిగింది . టాయిలెట్స్ గురించి ఈ ప్రభుత్వం చాలా చర్యలు తీసుకుంది . విద్యాకమిటీలు అశ్రద్ధ చేసినచోట తప్ప టాయిలెట్ బ్లాక్స్ అన్నిచోట్ల నిర్మించడం జరుగుతోంది . దీనిని ఇంకా డెవలప్ చేయాలని కోరుతున్నాను . డ్రింకింగ్ వాటర్ గురించి డిపెప్ ప్రైమరీ స్కూలు బిల్డింగులకు ఇస్తున్నాము . మంత్రిగారిని ఈ విషయంలో కోరేది సింగిల్‌రూం ఉన్నచోట మరొక రూం అదనంగా పూర్తిగా రాష్ట్రవ్యాప్తంగా ఇవ్వాలని కోరుతున్నాను . ఒక్క రూం ఉంది చెట్ల క్రింద చదువుకునే వారిని 2002 నాటికి విద్యను మరింత ముందుకు తీసుకుని పోతున్నాము కనుక చెట్ల క్రిద చదువు కూడదు కాబట్టి మన ముఖ్యమంత్రిగారు ఈ కార్యక్రమాన్ని ఇంకా ముందుకు తీసుకుని వెళ్లాలని కోరుతున్నాను .

డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించి డిపెప్ ద్వారా బోర్లు వేసి ఇస్తున్నారు . కొన్ని డ్రైవ్‌లో ఉన్నాయి . ప్రస్తుతం సెలవులు కనుక దీనికి ప్రాముఖ్యత రాకపోయినా, గ్రామానికి అవసరం ఉంటుంది . ఒ హెచ్ ఎస్ ఆర్ అక్కడ కడుతున్నాము కాబట్టి ప్రైమరీ స్కూల్ ఆవరణలో కడితే స్థలం సులభంగా వస్తుంది . మానిటరింగ్ ఈజీగా ఉంటుంది . ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విషయంలో ప్రైమరీ స్కూల్స్, జూనియర్ కాలేజీలు, ఎస్‌ఎస్‌సి స్కూల్ విద్యార్థులకు ల్యాబ్ మెథడ్స్ చాలా అవసరం . ప్రస్తుతం మనం కాంపిటీటివ్ ప్రపంచంలో వున్నాము . విద్యార్థులకు టెస్ట్‌ట్యూబ్ ఏది, వేరే పరికరాలు ఏమిటి తెలియాల్సిన అవసరం ఉంది . కొన్ని ఆవాస స్కూల్స్‌లో కూడా ల్యాబ్ మెథడ్స్ చాలా తక్కువగా ఉన్నాయి . దీనికి మొబైల్ ల్యాబ్స్ ఉన్నాయి . మండలానికి ఒక మొబైల్ ల్యాబ్ పెడితే వారానికి ఒకసారి విద్యార్థులకు అవకాశం లభించి, ల్యాబ్ మెథడ్స్ మీద అవగాహన ఏర్పడుతుంది కాబట్టి , దీనిని దృష్టిలో ఉంచుకుని మండలానికి ఒక మొబైల్ ల్యాబ్ ఏర్పాటుచేయాలని కోరుతున్నాను . ఎస్ ఎఫ్ సి విషయంలో మరొకసారి నిధులు పెంచి మా నియోజకవర్గానికి రు 2 కోట్ల 70 లక్షలు ఖర్చుతో ఈ బిల్డింగులు కట్టడం జరిగింది . మేము చాలా గర్వపడుతున్నాను . ఈ విధంగా బిల్డింగులు ఉండడం వలన విద్యార్థి మొదటి నుండి సెక్యూరిటీ, సాటిస్‌ఫ్యాక్షన్, ఒక బిల్డింగులో ప్రభుత్వం కల్పించిన దాంట్లో చదువుతున్నాననే భావన కలుగుతుంది కాబట్టి దీనిని ముందుకు తీసుకుపోవాలని కోరుతున్నాను . టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి మెడికల్ కాలేజీల విషయంలో గానీ, టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో చాలా ముందుకు పోతున్నాము . బాసరలో టెక్నికల్ ఎడ్యుకేషన్ అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రిగారు, టెక్నికల్ డిపార్ట్‌మెంటు వారు తీసుకున్న చొరవ, ఐ ఐ టి రామయ్యగారు వారు ముందుకు రావడం జరిగింది . ఇటువంటి టీచర్లు మనకు ఉండడం, తద్వారా మద్రాసు, ఐ ఐ టిలో మన విద్యార్థులు 50 శాతం ఉండడం జరుగుతున్నది . మన విద్యార్థులు కూడా చాలా ఆశగా బాసరలో ఐ ఐ టి స్థాపనకు ఎదురుచూస్తున్నారు కాబట్టి ముఖ్యమంత్రిగారు దీనిని సాధించితీరుతారనడంలో ఎటువంటి సందేహం లేదు . వారు ఏదయితే అనుకుంటారో అది సాధించి తీరుతారు . ఇకపోతే ఆర్ ఇ సిని కూడా ఐ ఐ టి స్టాండర్డ్‌కు తీసుకుని రావాలి . వరంగల్‌లో ఇది చాలా ప్రాముఖ్యత చెందింది . వెనుకబడిన ప్రాంతంలో ఉంది , పాలి టెక్నిక్ క్వాలిటీ పెంచాలి . మనకు 178 ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి . వీటిలో 94 వెనుకబడిన ప్రాంతాలలో తెలంగాణాలో ఉన్నాయి . వెనుకబడిన ప్రాంతాల గురించి మొసలికన్నీరు కార్చేవారు ఇది గమనించవలసి ఉంది . టెక్నికల్ ఎడ్యుకేషన్ విషయంలో 94 కాలేజీలు ఏర్పాటుచేసి విజయం సాధించాము . ఆర్ ఇ సి స్టాండర్డ్ విషయం చెప్పడం జరిగింది . నేను ఒక విషయం టెక్నికల్ ఎడ్యుకేషన్ మంత్రిగారిని కోరుతున్నాను . ఇంజనీరింగ్ కాలేజీలను ఆపవలసిన రోజు వచ్చింది . టీచింగ్ స్టాఫ్ ఇందులో కొంత పెరగవలసి ఉంది . పెరిగిన తరువాత మళ్లీ ఇంజనీరింగ్ కాలేజీలు ఇవ్వాలని కోరుతున్నాను . నా నియోజకవర్గంలో ఇంజనీరింగ్ కాలేజీ లేనప్పటికీ దీనికి ఒక సంవత్సరం బ్యాన్ పెట్టి టీ చింగ్ స్టాఫ్‌ను తీసుకున్న తరువాత – ఎందుకంటే ఉదయం ఒకచోట, సాయంత్రం మరొకచోట వారు టీచ్ చేయడం వలన క్వాలిటీ పడిపోతున్నది . ఈ కాంపిటీటివ్ వరల్డ్‌లో క్వాలిటీ చాలా ముఖ్యం . మెడికల్ కాలేజీలలో కూడా టీచింగ్ స్టాఫ్ సమస్య ఉంది . ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలలో టీచింగ్ స్టాఫ్‌ను ఇయర్‌మార్క్ చేసుకుని మానీటర్ చేస్తూ పెంచితే బాగుంటుంది అని నా సూచన . గరల్స్ స్కూల్స్‌కు సంబంధించి అప్పర్ ప్రైమరీ, జడ్‌పి స్కూల్స్‌ను వీలున్నచోట సబ్‌మెర్జ్ చేస్తే బాగుంటుంది . బాలికలలో చదువుకునే వారి సంఖ్య నానాటికి పెరుగుతున్నది . ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్నచోట పెంచితే బాగుంటుందని కోరుతున్నాను . ప్రైవేటు స్కూల్స్‌లో ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఎక్సెస్ కలక్ట్ చేస్తున్నారు . దీనిపై పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి .

మ.12.50

ఇప్పుడే మన నామినేటెడ్ మెంబర్‌గారు కూడా చెప్పడం జరిగింది. నేను ఒక్కటే కోరుతున్నాను. ఇప్పుడు మినిమల్ గవర్నమెంట్ ఇంటర్‌ఫియరెన్స్‌తో మానిటరింగ్ చేయాలి. నేను గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే, ప్రైవేటు

స్కూల్స్‌లో చదివితే తప్పులేదు కాని నేను కూడా మా ఊర్లో గవర్నమెంట్ స్కూల్స్‌లోనే బి.ఎ. వరకు చదివాను. మనం కాన్వెంట్ స్కూల్స్‌లోనే చదివించాలని లేదు. అయినా తల్లితండ్రులు ప్రైవేటు స్కూల్స్‌లోనే చదివించాలని అనుకున్నపుడు మనం ఏమీ నిర్బంధించలేము. అందుకని ప్రైవేట్ సంస్థలు ఎక్కువ ఫీజు వసూలు చేయకుండా మనం మానిటరింగ్ చేసేందుకు ఒక సంస్థను పెట్టాలి. ఆల్‌రెడీ మనం మానిటరింగ్ చేస్తున్నాము. దానిని ఇంకా పకడ్బందీగా చేయాలి. టీచర్లు వున్నారా లేదా, ఎక్కువ ఫీజు వసూలు చేస్తున్నారా అనేది మానిటరింగ్ చేయాలి.

ముఖ్యంగా ఈ డిమాండ్స్‌పై మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటూ ఒక్క విషయం చెప్పదలచుకున్నాను. ఈ ప్రభుత్వం విద్యకు ప్రత్యేకంగా నెంబర్ వన్ ప్రయారిటీ ఇస్తోంది. అందులో భాగంగా బడుగు వర్గాల వారికి ప్రయారిటీ ఇచ్చి స్కూల్ బిల్డింగ్స్ కంప్లీట్ చేయడంలో ప్రత్యేకమైన చర్యలను తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.గడ్డెన్న (ముథోల్)ః అధ్యక్షా, ఈ రోజు మనం చర్చిస్తున్న డిమాండ్స్ అన్నీ చాలా ముఖ్యమైనవి. కాని మీరు మాకు ఎంత టైమ్ ఇచ్చినా, అన్ని డిమాండ్స్ పైన మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేరు. ఇవ్వాలనుకున్నా ఇవ్వలేరు. సమాజానికి కాని, దేశానికి కాని, ప్రజానీకానికి కాని ముఖ్యమైనది విద్య. విద్య గురించి మాట్లాడాలని నేను నిలబడ్డాను. మీరు ఎంతో దయతో టైమ్ ఇచ్చారు. ఇక్కడ నలుగురు మంత్రులువున్నారు. ఒకాయన పెద్ద మనిషి, గౌరవనీయులు రామచంద్రరావు గారు, గౌరవ మండవ వెంకటేశ్వర రావు గారు, గౌరవ పంచాయతీరాజ్ శాఖా మంత్రి శ్రీనివాసరెడ్డి గారు, గౌరవ దామోదర రెడ్డి గారు. ఈ ముగ్గురూ యువకులు, పనిచేసే శ్రద్ధ, భక్తి వీరికి వుంది కాబట్టి నేను వీరితో ప్రత్యేకంగా రిక్వెస్ట్ చేసేది ఏమిటంటే, మన స్టేట్‌లో, మీ పీరియడ్‌లో ఎంతమందిని ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్., ఐ.ఆర్.ఎస్., ఐ.ఎఫ్.ఎస్., ఇంజనీర్లు, డాక్టర్లు, సివిల్ సర్వెంట్స్ గా తయారు చేయబోతున్నారు, ఎంతమందిని సక్సెస్ చేస్తున్నారు?

మీరు విద్యార్థులను ఆ విధంగా తయారు చేయాలంటే ముఖ్యమైనది ప్రైమరీ విద్య, కావలసినవి ప్రైమరీ స్కూల్స్. ప్రైమరీ స్కూల్స్‌లో మంచి విద్యను అందిస్తేనే పై కోర్సులలో పైకి రావడానికి అవకాశం వుంటుంది. ప్రైమరీ స్కూల్స్‌లో మనం బాగా చదువుకోకపోతే తరువాత ఎంత చదువుకోవాలన్నా, ఏది చదువుకోవాలన్నా చదువుకోలేము. కాబట్టి నేను చెప్పేది, ప్రైమరీ స్కూల్స్‌లో పిల్లలు చదివి పరీక్షలు వ్రాసేటపుడు వారు కాపీలు కొడుతున్నారని తిడతాము. కొందరు కాపీలు కొట్టే ప్రయత్నాలు చేస్తారు. కాని కాపీలు ఎప్పుడు కొడతారు? మనకు అన్ని సబ్జక్ట్‌లను చెప్పే లెక్చరర్లు, టీచర్లు వున్నారా? అన్ని సబ్జక్ట్స్‌లో లెక్చరర్లను పెట్టి కాపీలు కొట్టనీయకుండా చేస్తే బాగుంటుంది.

మీ ముగ్గురు మంత్రులూ చాలా మంచి గౌరవ మంత్రులు, పనిచేయాలనే ఆశ, ఆపేక్ష, భక్తి కూడా వుంది. పిల్లలు కాపీలు కొట్టకూడదు అని మనం అనుకున్నపుడు – వారికైతే కాపీలు కొట్టాలనే వుంటుంది – అందుకు మనం పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. ముందుగానే ఆయా సబ్జక్ట్‌లలో టీచర్లు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు వగైరా, వగైరాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

ఇక రెండో విషయం, ప్రైమరీ స్కూల్స్‌లో ఎండా కాలంలో ఎండ, శీతాకాలంలో చలి, వర్షాకాలంలో వర్షం వస్తూ వుంటుంది. ఆ బిల్డింగ్‌లకు కిటికీలు కాని, కాంపౌండ్ వాల్స్ కాని వుండవు. అలాగే టాయిలెట్స్ వుండవు. ఆడపిల్లలకైతే మరీ ఇబ్బందిగా వుంటోంది. మగ పిల్లలకు కూడా టాయిలెట్స్ అవసరమే, వారికి కూడా డిసిప్లయిన్ నేర్పాలి. నిలబడి మూత్ర విసర్జన చేసే అలవాటును మగపిల్లల్లో పోగొట్టాలంటే, వారికి కూడా టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి. వారు భోజనం చేసిన తరువాత ఆ డబ్బాలు కడుక్కోవాలంటే వారికి నీరు వుండడం లేదు. కాబట్టి ఇవన్నీ ఏర్పాటు చేయాలి. ఇవన్నీ ఏర్పాటు చేయాలంటే, మీ నలుగురు

మంత్రులలో కో–ఆర్డినేషన్ వుండాలి. ఏ విధంగా విద్యకు ప్రాముఖ్యతనివ్వాలనేది మీ నలుగురూ కలసి ప్లాన్ చేసుకుని చేస్తే బాగుంటుంది. ఇది నా సూచన.

పేద పిల్లలకు స్కాలర్‌షిప్‌లు ప్రొవైడ్ చేయాలి. ఈ రోజు డబ్బులు వున్నవారు ప్రైవేటు స్కూల్స్‌లో చదివిస్తున్నారు. డబ్బులు లేనివారి గతి ఏమిటి? ప్రైవేటు స్కూల్స్‌లో చదువు బాగుంటుందనే ఇంప్రెషన్ ప్రజలలో వుంది. దానిని తొలగించి, గవర్నమెంట్ స్కూల్స్‌లో బాగా చెబుతున్నారు అనే ఇంప్రెషన్‌ను మనం వారిలో కలిగించాలి. ముఖ్యంగా మా బాసరకు ఇంపార్టెన్స్ ఇవ్వాలి. గౌరవ ముఖ్యమంత్రి గారికి ఎన్నోసార్లు నేను ధన్యవాదాలు తెలిపాను. ఇంకా ఎన్నిసార్లు చెప్పినా అది తక్కువే అవుతుంది. అక్కడ ఐ.ఐ.టి. వంటి విద్యా సంస్థలను పెడితే బాగుంటుంది. ఆ విషయం మీద మొన్న రిజల్యూషన్ పెట్టారు. అన్ని పార్టీల నాయకులకు, శాసన సభ్యులకు యునానిమస్‌గా ఒక రిజల్యూషన్‌ను పాస్ చేసినందుకు నేను ధన్యవాదాలు తెలుపుతున్నాను.

అలాగే బాసరలో ఒక గురుకుల పాఠశాల పెడితే బాగుంటుంది. దానితోపాటు ఒక సంస్కృత పాఠశాల పెడితే బాగుంటుంది. బాసరలో పూజాలు చేయడం చాలా అవసరం కాబట్టి అక్కడ సంస్కృత పాఠశాల పెడితే బాగుంటుంది. అలాగే, ఎన్ని కళలు వున్నాయో, అన్న కళలను నేర్పించే విధంగా ఆ సరస్వతీ మాత సమీపంలో ఒక ట్రైనింగ్ స్కూల్ వంటిది పెట్టాలని కోరుతున్నాను. సరస్వతి అందరి కంటె ముఖ్యమైనది, లక్ష్మీదేవి కంటె ముఖ్యమైనది. సరస్వతీ మాత అనుగ్రహం వున్నట్లయితే మొత్తం ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా తిరుగుండదు. గౌరవ చైర్మన్ గారు ఒకటి, రెండు నిమిషాలు అనుమతిస్తే, ఒక చిన్న కథ చెబుతాను.

کچھ کئے جاؤ لے کر نام خدا
کچھ نہ کرنا بڑی خرابی ہے
کامیابی کچھ اور چیز نہیں
کام کرنا ہی کామیابی ہے

---

మ.1.00

آپ بھی ہٹ سکتے ہیں اور آپ کا ڈپٹی بھی ہٹا سکتا ہے -

పెద్దలు, విద్యార్థులకు చదువుకొనేప్పుడు, మాతృ దేవో భవ, పితృదేవో భవ, ఆచార్య దేవో భవ, అతిథి దేవో భవ అనేవారు. వివేకనంద స్వామి గారు ఏమి చెప్పారంటే, దరిద్రదేవో భవ అన్నారు. బీద వారికి పట్టెడు అన్నం పెట్టాలి. పావర్టీలైన్ క్రింద ఉన్న వారు ఎస్.సి. ఎస్.టి. బి.సి. ఇతర ఏ కులాలవారైనా, పావర్టిలో ఉన్నప్పుడు, వారిని దేవుళ్లుగా తీసుకొని వారికి సహాయం చేయాలి. వారికి సహాయం చేయనప్పుడు సమాజానికి, ప్రజానీకానికి ఏ విధంగా సేవ చేస్తారు. దేశాభివృద్ధిని ఎట్లా చేస్తారు. వారి ముందు తల దించుకొంటే ఎట్లా? గౌరవ ముఖ్యమంత్రి గారు మంత్రులను ఏరేరి, వారికి వివిధ శాఖలను ఇచ్చారు. కరణం రామ చంద్రరావుగారు పెద్దమనిషి.

శ్రీ సి. కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్):- ఆయన ఇప్పుడు ఆసుపత్రిలో ఉన్నారు.

آخر عمر تک اگر جینا ہے تو ہمیں کیا کیا پرہیز کرنا چاہیے

శ్రీ జి.గడ్డెన్న :- ఆయన ఆరోగ్యం బాగుపడాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను. హెల్త్ మినిస్టరు గారు ఉన్నారు. మాట్లాడుతుంటే ఆయనకు బి.పి. పెరుగుతోంది. ఆరోగ్యమే మహా భాగ్యం అంటారు. సమాజానికి మనం ఏది చేయాలన్నా ఆరోగ్యంగా ఉండాలి. బి.పి., షుగరు ఉంటే మనిషి ఉత్సాహంగా ఉండలేడు. మానసికంగా ఉత్సాహంగా లేకపోతే ఏమీ చేయలేము. చిన్న పిల్లలకు మీరు మంచి ట్రైనింగ్ ఇస్తే, వారి జీవిత కాలం మొత్తం మంచిగా ఉంటారు. (ఆఖిరి ఉమర్ తక్) పిల్లలకు సరైన పాఠం ఇవ్వడం లేదు. పిల్లలు చెడిపోతున్నారు. ఎంతో మంది పిల్లలు చదువుకొంటున్నప్పుడు వారి వారి తల్లిదండ్రులు పట్టించుకోవడం లేదు. మనం కూడా పట్టించుకోవడం లేదు. రాజకీయ నాయకులు వారి వారి పిల్లల్ని కూర్చోపెట్టి చదివించలేకపోతున్నారు. మనం వివిధ సమావేశాలకు హాజరై రాత్రికి ఇంటికి చేరుకొని భార్యా పిల్లలతో కూడా మాట్లాడే పరిస్థితులు లేవు. రాజకీయ నాయకులకు టైమ్ లేదు. పిల్లల్ని చదివిస్తే బాగుంటుంది.

( బెల్ .... బెల్....)

ఛైర్మన్ గారు బెల్ కొట్టారు. మున్సిపల్ శాఖపై మాట్లాడతాను.
15,20 వేల జనాభా ఉన్నారు. ఇప్పుడు 50 వేల జనాభా ఉంది. బయట నుండి వచ్చే వారు 30,40 వేల మంది ఉన్నారు. 70,80 వేల మంది నిరుద్యోగులుగా ఉన్నారు. సుద్దవాగు పెద్ద ఎత్తున పైప్ లైన్ వేయాలి. మొత్తం ఆబాదీ, ఇప్పుడు మాత్రం నా ఆబాదీ అయింది. ఏరియా పెరిగింది. పెరిగిన ఏరియాకి వాటర్ సప్లయి చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. మా ప్రాంతం నల్లరేగడి ప్రాంతం. మేము మహారాష్ట్ర ప్రక్కన ఉన్నాము. ధర్మాబాద్ మునిసిపాలిటీలో ప్రతి రోడ్డు సిమింట్ అయిపోయింది. మా బి.సి. ఎస్.సి. ఎస్.టి. వాడల్లో రోడ్లు సరిగా లేవు. సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ లైన్స్ వేయాలని కోరుతున్నాను.

( బెల్ .... బెల్....)

అదిగో మళ్లీ బెల్ కొడుతున్నారు. ఇంకా ఎక్కువగా మాట్లాడడం మంచిది కాదు. పంచాయితీరాజ్ శాఖ మంత్రిగారు ఉన్నారు. మా ప్రాంతంలో డ్రికింగ్ వాటర్ అవసరం చాలా వుంది. మంత్రిగారి దగ్గర ఒక కళ ఉంది. మేము ఎప్పుడైనా వెళ్లి ఏదైనా అడిగితే మమ్మల్ని శ్యాటిస్‌ఫై చేసి పంపుతారు. అన్న మాట తప్పరని అందరూ అంటుంటారు. నాకు కూడా విశ్వాసం ఉంది. మా దగ్గర రెండు వందల గ్రామాలు ఉన్నాయి. తండాలు ఉన్నాయి. బాసర ఉంది. గోదావరి నది మా ప్రాంతంలో ఉంది. అయినా త్రాగడానికి నీరు మాత్రం లేదు.
మ.1.10

మీరు చేస్తున్నారు. మీ పైన విశ్వాసం వుంది. కానీ వర్కింగ్ సీజన్ పోకముందు అయితే ఏదైనా బాగుంటుందని తెలియజేస్తున్నాను.

ఇక ఎడ్యుకేషన్ విషయంలో చూసినట్లయితే ఉర్దూ, మరాఠీ, తెలుగు భాషలు మూడూ మాట్లాడే వారున్నారు. గౌ. పి.వి.నరసింహా రావు గారు మా వద్ద మూడు మీడియమ్‌లకూ కాలేజీలను యిచ్చారు. మా వద్ద ఊర్లలో కూడా ముస్లిమ్

ఏరియాలు ఉన్నాయి. అక్కడ ఉర్దూ టీచర్స్ కావాలి. మరాఠీ వుంది కనుక మరాఠీ టీచర్స్ కావాలి. తెలుగు ఉంది కనుక తెలుగు టీచర్స్ కావాలి. డీటేల్డ్‌గా మాట్లాడాలంటే సమయం పడుతుంది కనుక, తక్కువ సమయం ఇచ్చారు కనుక తమ వద్దకు వచ్చి డీటేల్డ్‌గా చెబుతాను. మాకు టీచర్స్‌ను పెంచవలసిందిగా తెలియజేస్తున్నాను.

చివరగా ఒక విషయం చెబుతాను. మంచి పని చేస్తే మేము ఆ పని చేశాము అంటారు. చెడు చేశారంటే వారు , ఫలానా వారు చేశారంటారు. అందువల్ల నేను ఒక షాయిరీ చెబుతాను.

مجھے ہنسی آتی ہے حضرت انسان پر          فعل خود برا کرے لعنت کرے شیطان پر

నాకు నవ్వు వస్తుంది మనిషిపైన. ఎందుకు నవ్వు వస్తుంది అంటే , తప్పు స్వయంగా చేసుకుని ఆ దోషాన్ని దయ్యాలపైన వేస్తున్నాము. సైతాన్ పైన వేస్తాము. చాలా మంది బుద్ధి మంతులు వున్నారు. చెడు ఒక్కటే కాదు. మంచి వారూ ఉన్నారు. అటూ, ఇటూ కూడా మంచి వారూ, చెడు వారూ వుంటారు. ఉన్నారు. కానీ '' అకల్ మంద్‌కో ఇషారా కాఫీ '' అంటారు. మనలో కూడా చాలా మంది మంచి వారు వున్నారు. అటూ ఇటూ మంచి చెడు రెండూ వున్నాయి. మనం మంచి వాళ్లం , వాళ్లు చెడ్డవాళ్లు అని కాదు.

నాకు చాలా టైము ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. రామకృష్ణా రెడ్డి :- అధ్యక్షా, ఇది విద్యా శాఖా మంత్రి గారికి సంబంధించింది. ఆయన కొద్దిగా మాట్లాడమని ఆదేశం ఇచ్చారు. కనుక నేను కొన్ని విషయాలు తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ రోజు స్కూల్ ఎడ్యుకేషన్ విషయంలో చూసినట్లయితే అనేక గ్రామాలలో స్కూల్స్ ఉన్నాయి. కానీ టీచర్స్ వుండటం లేదు. సరిపడా టీచర్స్ లేక స్కూల్స్ నడవడం చాలా కష్టంగా వుంది. మా కరీంనగర్ విషయంలో 1500 స్కూల్ టీచర్స్ పోస్ట్‌లు ఖాళీగా ఉన్నాయి. అందువల్ల అక్కడ స్కూల్స్ నడచే అవకాశం లేదు. అనేక రకాలుగా ప్రయత్నాలు చేసి అందరికీ విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ముందుకు పోతున్నది. అయితే ఎన్నో కొన్ని అడ్డంకులతో అక్కడ టీచర్స్‌ను నియమించే విధంగా కార్యక్రమాన్ని ఫుల్‌ఫిల్ చేయలేక పోతున్నారు. మా వద్ద 1500 టీచర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అందువల్ల అనేక స్కూల్స్ మూతపడుతున్నాయి. మరొక ముఖ్య కారణం కౌన్సిలింగ్ కార్యక్రమం ద్వారా టీచర్స్ పోస్ట్‌లను ఫిలప్ చేయడం . దీని మూలంగా గ్రామీణ ప్రాంతాలలో మారుమూల ప్రాంతాలలో పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేకుండా పోతున్నారు. ఆ ప్రాంతాలకు పోస్ట్ చేయబడిన ఉపాధ్యాయులెవరూ అక్కడకి పోకుండా, పట్టణ సరిహద్దులలోనో, పరిసర ప్రాంతాలలోనో తాము కోరుకున్న చోటుకు పోతున్నారు. అందుచేత మారు మూల ప్రాంతాలలో పాఠశాలలు ఈ రోజు నడవడం లేదు. వాస్తవానికి బడుగు, బలహీన వర్గాల, హరిజన, గిరిజన వర్గాల వారు ఎక్కువగా ఉండే చోట్ల పిల్లలు పాఠశాలలకు వెళ్లే వారున్నప్పటికీ బోధించే ఉపాధ్యాయులు లేక అనేక పాఠశాలలు మూతపడ్డాయి. కనుక ఈ కౌన్సిలింగ్ విషయమై మంత్రి గారు ఒకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

ఇక స్కూల్ భవనాల విషయానికి వచ్చినట్లయితే తరగతులను అప్ గ్రేడ్ చేయడం జరుగుతున్నది. కానీ స్కూల్ బిల్డింగ్స్‌ను మాత్రం అనుకున్నంత మేర, అవసరమైనంతగా పెంచడం లేదు. పాత భవనాలు, స్వాతంత్ర్యం రాక ముందు నిర్మించబడిన భవనాలలో హైస్కూల్స్ ఉండటం జరుగుతోంది. అక్కడి భవనాలు పాతబడి, కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయి. పిల్లలు కూర్చునే పరిస్థితి లేదు. ఈ రోజు మనం ప్రైవేట్ గా పెద్ద ఎత్తున విద్యా విధానం పోవడాన్ని మనం చూస్తున్నాము.

వాటితో పోటీకి నిలబడేలా మన ప్రభుత్వ పాఠశాలలలో సరైన వసతులు ఉండటం లేదు. కనుక మంత్రి గారు తగు శ్రద్ధ తీసుకుని ఎక్కడైతే పాత బిల్డింగ్స్‌లో హైస్కూల్స్ ఉన్నాయో వాటికి స్పెషల్ గ్రాంట్స్ తీసుకుని , ఆయా ప్రాంతాల నుంచి రిపోర్ట్స్ తెప్పించుకుని స్కూల్ భవనాలను నిర్మించవలసిందిగా , తగు చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

ఇక టెక్నికల్ ఎడ్యుకేషన్ విషయంలో చూసినట్లయితే ఐటిఐలు ఉన్నాయి. అవన్నీ కూడా మూతపడ్డాయి. వాటి స్థానంలో ప్రత్యామ్నాయంగా ఆలోచన చేసి ఏదైనా ఒకేషనల్ కోర్సులలోకి, ఆధునికీకరణ చేయడానికి అవసరమయ్యే , విద్యార్థులకు అవసరమయ్యే కోర్సులు ప్రవేశపెట్టడానికి మంత్రి గారు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. అలాంటి ఆలోచన వుందా? ఏ విధమైన చర్యలు తీసుకుంటారని అడుగుతున్నాను.

నా నియోజక వర్గం పెద్దపల్లిలో ఐటిఐ ఉంది. ఒకప్పుడు నేను చదువుకునే రోజులలో ఆ ఐటిఐలో సీటు దొరకాలంటే పైరవీలు చేయవలసి వచ్చేది. ఈ రోజు అక్కడ చదివే వారు లేరు. అందువల్ల దీని కోసం ఒక జిల్లా బోర్డ్‌ను ఏర్పాటు చేశారు. అలా జిల్లా బోర్డ్ కాకుండా స్వతంత్రంగా ఆ కాలేజీల వారికే అడ్మిషన్స్ ఇచ్చే అవకాశం ఇచ్చినట్లయితే ఈ సమస్యలు ఏర్పడవు . సమస్యలు పరిష్కారం అవుతాయి. అలాగే ఐటిఐలలో ఒకేషనల్ కోర్సులు పెట్టేందుకు ప్రయత్నిస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

ఇక ఇంజనీరింగ్ కాలేజీల విషయానికి వచ్చినట్లయితే గతంలో మనకు ఇంజనీరింగ్ కాలేజీలు లేక మన పిల్లలు ఇతర ప్రాంతాలకు పోయి చదువుకోవలసిన పరిస్థితి వచ్చేది. అలా కాకుండా వుండేదుకు మన వద్దనే , మన రాష్ట్రంలోనే పిల్లలు చదువుకోవాలనీ, అలాంటి అవకాశం మనం కల్పించాలనీ ఇంజనీరింగ్ కాలేజీలకు శాంక్షన్ ఇవ్వడం జరిగింది. అయితే శాంక్షను చేయబడిన ప్రాంతాలలో కాలేజీలను పెట్టకుండా సిటీలకు దగ్గరగా ఉన్న ప్రాంతాలలో పెట్టడం జరిగింది . మారు మూల ప్రాంతాలలో కూడా విద్యార్థులకు విద్య అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో కాలేజీలకు శాంక్షన్ ఇచ్చినప్పటికీ వాటిని అక్కడ పెట్టకుండా పట్టణాలకు తరలించిన సంఘటనలు ఉన్నాయి. ఈ విషయాలేమైనా మంత్రి గారి దృష్టికి వచ్చాయా?

మా జిల్లానే ఒక ఉదాహరణగా చెబుతాను. మా జిల్లాలోని మంథనిలో ఒక ఇంజనీరింగ్ కాలేజీని ఇవ్వడం జరిగింది. అయితే దానిని అక్కడ కాకుండా మంచిర్యాలలో నిర్మాణం చేసి అక్కడి దానిని నడిపిస్తున్నారు. కనుక వెంటనే ఆ కాలేజీని మంథనికి మార్చడానికి మంత్రి గారు తగు చర్యలు తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.

ఇక రెవెన్యూ విషయంలో చూసినట్లయితే. ఇప్పుడు దీని గురించి ఎవరూ మాట్లాడలేదు. మన రాష్ట్రంలో రెవెన్యూ విషయం ఒక పెద్ద సమస్యగా ఉంది. గ్రామీణ ప్రాంతాలలో పోలీసు స్టేషన్స్‌లో చాలా ఎక్కువ కేసులు ఇవే రిజిష్టర్ అవుతాయి. దాదాపు 60 శాతం రెవెన్యూ తగాదాల కేసులుంటాయి. పట్టాదారు పాస్ బుక్స్, సర్వే నెంబర్స్, రీసర్వే వంటివి , సర్వే సెటిల్మెంట్ చేయకుండా వున్న తగాదాలే వుంటాయి. అవే రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్థం చేస్తున్నాయి.

మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు దాటినప్పటికీ పట్టాదారు పాస్ బుక్స్ ఇవ్వకుండా, రెవెన్యూ సర్వే చేయకుండా, బౌండరీలు ఫిక్స్ చేయకుండా ఇంకా ఎంత కాలం ఈ వ్యవస్థ కొనసాగుతుంది? 1978 సంవత్సరంలో చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రి గా ఉన్నపుడు పట్టదారు పాస్ బుక్స్ అన్నీ ఇవ్వాలన్న ప్రయత్నం చేస్తూ వుంటే, అప్పటి నుంచి, ఇప్పటికి కూడా, అంటే 2002 సంవత్సరం వచ్చినప్పటికీ ఈ పాస్ బుక్స్ ఇవ్వబడలేదు. మన ప్రభుత్వం వారు తమ లెక్కలలో 90 శాతం పాస్ బుక్స్ ఇవ్వడం జరిగిందని చెబుతున్నారు. ఎంతమందికి ఇచ్చారు? ఏ పద్ధతిలో ఇచ్చారు? ఒకసారి దానిని మనం చూసినట్లయితే ఒక రైతుకు 2 ఎకరాల భూమి ఉన్నట్లయితే వారు ఇచ్చిన పాస్ బుక్‌లో 5 లేక 2 ఎకరాల భూమి

మాత్రమే ఉన్నట్లుగా చూపుతున్నారు. మిగతా భూమిని గురించి అడిగితే దానిని గురించి అనేక కారణాలు చూపుతున్నారు. పట్టాదారు పాస్ బుక్స్‌లో దానిని చేరనీయకుండా చేస్తున్నారు. కనుక ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఒకసారి బౌండరీ సర్వే ఫిక్సేషన్ కోసం సర్వే చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. రెవెన్యూ విషయంలో మనం అన్ని విధాలుగా సంస్కరణలు తెచ్చిన తర్వాత కూడా , ముందుకు పోతున్న సమయంలో కూడా ఇంకా ఈ ఓల్డ్ రెవెన్యూ సిస్టం అవసరం . ఈ రాష్ట్రానికి ఉందా అని అడుగుతున్నాను.

బ్యాంకులో మనం డబ్బు దాచుకున్నట్లయితే మన ఎకౌంటులో ఉంటాయి. మనం దానిని వాడుకుంటే దాచుకున్న దానిలో నుంచి డబ్బు తగ్గుతుంది. తీసుకోకపోతే అలాగే ఉంటుంది. అదే విధంగా పట్టాదారు పాస్ బుక్ రైతుకు యిస్తే రైతు పేరు మీద ఉన్న భూమి అంతా అందులో ఉన్నట్లయితే అతను దానిని అమ్ముకుంటే దానిని రిజిస్ట్రేషన్ చేసినట్లయితే వెంటనే అతని పాస్ బుక్ నుంచి ఇంకో పాస్ బుక్‌లోకి జమ అయ్యే పద్ధతి ఉంటుంది.

రెవెన్యూ వ్యవస్థను మనం సరిచేయవలసిన అవసరం వుందని మంత్రి గారికి మీ ద్వారా తెలియజేస్తున్నాను. రెవెన్యూ విధానం ఈ విధంగా ఉన్నంత కాలం, గట్టు తగాదాలూ, గ్రామాలలో ఉద్రిక్త పరిస్థితులు తప్పవు. తెలంగాణా జిల్లాలో ఉన్న పరిస్థితులలో అధిక శాతం రెవెన్యూ తగాదాలే వున్నాయి. కాబట్టి ఈ వ్యవస్థలో అనేకమైన మార్పులు తీసుకు రావలసిన అవసరం ఉంది.

నా నియోజక వర్గంలో ముప్పిరి తోట అనే గ్రామం ఉంది. మొత్తం పాస్ బుక్స్‌ను తీసి కట్టకట్టి అక్కడి ఆఫీసరు అటక మీద వేశాడు. రైతుల నుండి రూ. 1500 లేక రూ.2000 తీసుకుని అతను పాస్ బుక్స్ యివ్వడం, ఇవ్వక పోతే ఆ విధంగా చేసే పరిస్థితులు కొనసాగుతున్నాయి. గతంలో కూడా నేను ఈ విషయాన్ని మంత్రి గారి దృష్టికి తెచ్చాను.
మ.1.20

తీసుకొచ్చినా కాని ఎలాంటి చర్యలు లేవు మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. ప్రపంచ బ్యాంక్ నుంచి నిధులు తీసుకొనివచ్చి విపరీతంగా ప్రభుత్వ ఆసుపత్రులు కట్టించాము. మా కరీంనగర్‌లోనే 8 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పెద్ద హాస్పటలు కట్టాము. మా పెద్దపల్లిలో 2 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పెద్ద హాస్పటలు కట్టించినాము. హాస్పటల్సులో డాక్టర్సు, సిబ్బంది ఉంటారు కాని పేషెంట్సు ఉండరు. ప్రజలకు రోగాలు రావడం లేదని అనడం లేదు. ప్రభుత్వం నుంచి మెడికల్ గురించి ఆర్థిక సహాయం అందించాలని మాకు దరఖాస్తులు వస్తే మేము ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళితే మాకు ఇబ్బంది వస్తోంది. గ్రామీణ ప్రాంతాలలో నివశించే పేద ప్రజలకు హెల్తు బీమా సౌకర్యం కలిగించే అవకాశాలు ప్రభుత్వం పరిశీలించాలి. ఈ రాష్ట్రంలో 7 1/2కోట్ల జనాభా వుంటే ఒక మనిషికి 10 రూపాయలు ఇస్తే వంద కోట్ల రూపాయలు అయ్యే అవకాశాలు ఉన్నాయి. వంద కోట్ల రూపాయలతో , గుండె నొప్పులు, కిడ్నీ ట్రబుల్స్, క్యాన్సర్ రోగాలు వస్తే ఆర్థిక సహాయం అందేలోగా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని మీ ద్వారా కోరుతున్నాను. ప్రాణాలు కోల్పోయే పరిస్థి తులు ఈ రాష్ట్రంలో కొనసాగుతూవుంటే ఇంతకంటే బాధాకరమైన విషయం ఇంకొకటి లేదు.

మా పెద్దపల్లి మేజర్ గ్రామ పంచాయితీ, 30 వేల మంది ఓటర్సు ఉన్నారు, అనేక ప్రాంతాలలో మూడు రోజులకు ఒక రోజు నీళ్లు ఇచ్చే పరిస్థితి లేదు. అలాంటి పెద్ద గ్రామ పంచాయితీలు ఉంటున్నాయి. అనేక అవస్థలతో గ్రామ పంచాయితీలు నడుస్తున్నాయి. ప్రత్యేకంగా మా పెద్దపల్లి గ్రామ పంచాయితీకి నీటి ఇబ్బందిని తీర్చడానికి ప్రయత్నం చేయాలని చెప్పి మీ ద్వారా పంచాయితీరాజ్ మంత్రిగారిని కోరుతున్నాను. పంచాయతీ రాజ్ డిపార్టుమెంటులో రోడ్ల నిర్మాణం జరుగుతున్నది. మధ్యలోనే

ఉన్నటువంటి బ్రిడ్జెస్‌ను ఆపివేస్తున్నారు. కోట్లాది రూపాయల ఖర్చు పెట్టి బిటి రోడ్సు వేసి మధ్యలో ఉన్నటువంటి బ్రిడ్జిస్‌ను ఆపితే లాభంలేకపోతుంది. మాకు ధూళికట్ట, ముప్పడితోట, పెద్దపల్లి పోయే రోడ్డును బిటి రోడ్డు చేశారు. ఆ రోడ్డు మధ్యలోఉన్నటువంటి హుస్సేన్‌మియా వాగు దగ్గర ముప్పటితోట దగ్గర బ్రిడ్జి నిర్మాణం జరగక ఆ బ్రిడ్జి నిరుపయోగంగా వుంది. వెంటనే లోకపేట మధ్యలో ఉన్న హుస్సేన్‌మియా వాగు మీద బ్రిడ్జి నిర్మాణం చేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం చేపట్టడానికి పిఎం ఎస్‌ఆర్‌పై కాకుండా ఇంకా ఏదన్నా స్పెషల్‌గా పంచాయితీరాజ్ మంత్రిగారి ద్వారా నిధులను సేకరించి గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి రోడ్ల అభివృద్ధి కొరకు కొన్ని కార్య క్రమాలు చేపట్టవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని నేను కోరుతున్నాను. హిందీ అకాడమీ గురించి కూడా ఆలోచించవలసిన అవసరం వుంది. హిందీ అకాడమీకి ఎలాంటి నిధులు ఇవ్వడం లేదు, కమిటీ వేయడం లేదు. హిందీ జాతీయ భాష, ఆ భాషను ఇంత నిర్లక్ష్యం చేయడం సరైంది కాదు. తెలుగు అధికార భాష, ఈ సభలో మాట్లాడే మంత్రులు అందరూ తెలుగులో మాట్లడడానికి ప్రయత్నం చేయాలని, తెలుగు భాషయొక్క గౌరవాన్ని కాపాడడం కోసం ప్రయత్నం చేయాలనిచెప్పి కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి(రాపూరు):అధ్యక్షా, ఈ నాడు ఈ డిమాండ్సు పైన ముఖ్యంగా ప్రయిమరీ ఎడ్యుకేషన్, హయ్యర్ ఎడ్యుకేషన్ వాటిని గురించి చాలామంది సోదర సభ్యులు మాట్లాడడం జరిగింది. ప్రత్యేకించి స్పోర్ట్సు యూత్ సర్వీసెస్‌కి సంబంధించి ఒకటి, రెండు విషయాలు ఇక్కడ నేను ప్రస్తావిస్తాను సమయం తీసుకోకుండా మాట్లాడుతాను అని మీ ద్వారా గౌరవ సభకు తెలియచేస్తున్నాను. ముఖ్యంగా మన రాష్ట్రంలో ఈ సంవత్సరం జాతీయ క్రీడలను నిర్వహించబోతున్నాము. జాతీయ క్రీడలను నిర్వహించే సందర్భంలో ప్రత్యేకంగా కార్యక్రమాలను, ప్రోత్సాహకాలను క్రీడాకారులకు, క్రీడాకారుణులకు అందించాల్సిన అవసరం వుందని చెప్పి ఈ సందర్భంగా మీకు తెలియచేస్తున్నాను. స్పోర్ట్సు యాక్టివిటీ చూస్తే గతంలోచాలా సార్లు యువతకి క్రమశిక్షణ, పట్టుదల ,కార్యదక్షత ఇవి అన్నీ రావాలని వాటిని తప్పనిసరిగా క్రీడల ద్వారానే వాటిని సాధించగలమనే విషయం ఎన్నోసార్లు చర్చించుకున్నామని మీ ముందు ఉంచుతున్నాను. 2002-03 సంవత్సరంలో క్రీడలకు 49 కోట్ల రూపాయల ప్రణాళికా రుణం ద్వారా ఇవ్వడం జరిగింది. క్రీడలకు కావలసినటువంటి 7 స్టేడియంలను నిర్మించడానికి ప్రయత్నం చేస్తున్నాము. జాతీయ క్రీడల నిర్వహణకు ఈయొక్క మొత్తాలను అన్నిటిని కూడా ఖర్చు చేయడం జరుగుతోంది. ఈ నాడు కొత్త స్టే డియంలు నిర్మాణంలో ఉన్నాయి. జాతీయ క్రీడలను నిర్వహించబోతున్నారు. గత సంవత్సరం ప్రణాళికేతర పద్దును కాని ఈ సంవత్సరం పద్దను కాని చూస్తే పెద్దగా మార్పులేదు. 2001-02 సంవత్సరానికి 533.65 లక్షల రూపాయలు కేటాయిస్తే ఈ సంవత్సరానికి557.26 లక్షల రూపాయలు కేటాయింపులు ఇవ్వడం జరిగింది. ఈ క్రీడా మైదానాలను నిర్మించే వాటికి నిర్వహించేదానికి బడ్జెటు కేటాయింపులు చేయకపోతే వందల కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించే ఈ స్టేడియంలు అన్నీ ఉపయోగపడకపోయేటటువంటి పరిస్థితి వుంది. ఈ నాడు క్రీడల పట్ల యువతను చైతన్యవంతం చేస్తున్నాము.యువతకు ప్రాధాన్యత ఇవ్వాలి, వాళ్లయొక్క ఎడ్యుకేషన్ సిస్టమ్‌లో కూడా ప్రయారిటీ రావాలి. అదే విధంగా టెక్నికల్ జాబు ఓరియంటేషన్ సిస్టమ్‌లో కూడా వాళ్లకి ప్రాధాన్యత ఉండాలని ఆలోచనతో మొదటి నుంచి కూడా ప్రభుత్వాలు ఎడ్యుకేషన్ సిస్టమ్‌లో కూడా కొంత శాతం స్పోర్ట్సు కోటా క్రింద ఏర్పాటు చేయడం జరుగుతున్నది.
మ.1.30

అయితే ఈ మధ్య కాలంలో వచ్చిన ఇంజనీరింగ్, మెడికల్, అగ్రికల్చర్ , వెటర్నరీ కళాశాలల అడ్మిషన్స్ సమయంలో క్రీడాకారులకు ఒక ప్రాధాన్యతా క్రమాన్ని ఏర్పాటుచేయాలని, క్రీడలపట్ల ఆసక్తి కలిగినవారికి అవకాశం కల్పించాలనే లక్ష్యంతో, క్రీడాకారులకు మంచి భవిష్యత్తు అందించాలనే ఆలోచనతో ప్రభుత్వం ఆయా కాలేజీల అడ్మిషన్లలో వీరికి కొన్ని సీట్లు కేటాయించటం జరిగింది. 1993లో జి.ఓ.ఎమ్.ఎస్.నెం.195 .

ఛైర్మన్: రాబోయే వర్కింగ్ డే నాడు మీ ప్రసంగం కంటిన్యూ చేయండి.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: 5 నిమిషాల్లో క్లోజ్ చేస్తాను సర్. కేవలం స్పోర్ట్స్ సబ్జక్ట్ మీదనే కొన్ని సూచనలు చేస్తాను, వేరే సబ్జక్ట్‌కు దేనికీ పోవటంలేదు. మీరు మంగళవారం మాట్లాడమంటే ఆ రోజే మాట్లాడతాను. మీరు ఆదేశించిన ప్రకారం next working day నాడు కంటిన్యూ చేయమంటే అలాగే కంటిన్యూ చేస్తాను.

CHAIRMAN: O.K., The House is adjourned to meet again at 8.30 a.m. on Tuesday, the 26th day of March, 2002.

(Then the House adjourned at 1.32 p.m. to meet again at 8.30 a.m. on Tuesday, the 26th day of March, 2002.)